www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 40 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి శ్రావణ శుద్ధ అష్టమి
12-18 ఆగస్ట్ 2024
వెల : ₹20/-




## అక్షరరూపం దాల్చిన
# విభజన విషాదం

అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



శ్రీశైలం ప్రాజెక్టు

# 'జలకళ'

ఈసారి రుతుపవనాల పుణ్యమా అని భారీగా కురుస్తున్న వర్షాలతో తెలుగు రాష్ట్రాలలో జలకళ ఉట్టిపడుతోంది. అటు శ్రీశైలం ప్రాజెక్టు ఇటు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కూడా ఆనకట్టల గేట్లు ఎత్తివేయడంతో నీటి ప్రవాహం పరవళ్లు తొక్కుతోంది. తెలంగాణ కూడా నాగార్జున సాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తివేసి 30వేల క్యూసెక్కుల నీరు కృష్ణానదిని చేరుకునేందుకు మార్గాన్ని సుగమం చేసింది.



నాగార్జున సాగర్



భారతీయ సాహితీ ద్రష్ట

భండారు సదాశివరావు స్మారక

# కథల పోటీ

జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం
ప్రఖ్యాత సాహితీవేత్త భండారు సదాశివరావు స్మారక
'కథల పోటీ - 2024' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..



ప్రథమ బహుమతి : రూ. 12000/-
ద్వితీయ బహుమతి : రూ. 7000/-
తృతీయ బహుమతి : రూ. 5000/-

## నిబంధనలు :



1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పన ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 2 కథలకు మించి పంపరాదు.
4. కథ స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో డిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి.
6. పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
7. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.
8. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.

**కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 31 ఆగస్ట్, 2024**

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

మన పొరుగు దేశం బాంగ్లాదేశ్ పరిణామాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. పదిహేనేళ్లు తిరుగులేని నేతగా బాంగ్లా రాజకీయాలను శాసించిన షేక్ హసీనా యుగం సమాప్తమైనట్టే ఉంది. ఉద్యోగాలలో రిజర్వేషన్ సమస్య పేరుతో జూన్ 5న మొదలైన అల్లర్లు, ఆగస్ట్ 5తో ఆమె రాజీనామాకు కారణమై, దేశం వీడి వెళ్లవలసిన అవాంఛనీయ పరిస్థితులు వచ్చాయి. ఈ సంవత్సరం జనవరిలోనే ఏర్పడిన పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్టు దేశాధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ ప్రకటించారు. 1971 నాటి సోనార్ బాంగ్లా స్వాతంత్ర్య సమరానికి నాయకుడు, మాజీ అధ్యక్షుడు షేక్ ముజిబూర్ రెహమాన్ ఇప్పుడు దేశం అసహ్యించుకునే చరిత్ర పురుషుడు కావడం ఒక వైచిత్రి.


ఈ ఉదంతంలో హసీనా పాత్రను కాదనలేం. ఆమె ఒక నియంతలా వ్యవహరించారన్న ఆరోపణ ఉంది. బాంగ్లాదేశ్ అత్యున్నత న్యాయస్థానం వైఖరీ కారణమైందనే అనాలి. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30 శాతం రిజర్వేషన్‌ను సమర్థిస్తూ ఆ కోర్టు జూన్ 5న తీర్పు ఇచ్చింది. జూలై 21న ఆ రిజర్వేషన్‌నే 5 శాతానికి తగ్గించింది. అయినా అల్లర్లు సద్దుమణగలేదు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ మళ్లీ ఆందోళనలు చేపట్టి, తారస్థాయికి తీసుకువెళ్లారు. మొత్తానికి ఆగస్ట్ 5న హసీనా అవమానకరమైన తీరులో ప్రధాని పదవికి రాజీనామా ఇచ్చి దేశం వదిలారు. బాంగ్లాదేశ్ అనే ఆ చిన్న దేశం మూడోసారి సైనిక పాలనలోకి వెళ్లిపోయింది. సైన్యాధ్యక్షుడు జనరల్ వాకెర్ యుజ్ జమాన్ తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్టు ప్రకటించాడు.

ఒక పౌర సంక్షోభానికి సైనిక పాలన ముగింపు కావడం ప్రజాస్వామ్యవాదులకు రుచించనిదే. కానీ ఈ పరిణామానికి ముందు వివక్షా వ్యతిరేక విద్యార్థి ఉద్యమ సంస్థ ఇచ్చిన పిలుపును ప్రజలు గమనంలోకి తీసుకుని ఉంటే బాగుండేది. నోబెల్ బహుమతి గ్రహీత డాక్టర్ మహమ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచాలని ఆ విద్యార్థి ఉద్యమం సంస్థ సభ్యులు పిలుపునిచ్చారు. ఇది ఆహ్వానించదగినది. డాక్టర్ యూనస్ కూడా నాలుగు మంచి మాటలే చెప్పారు. షేక్

(తరువాయి పేజీలో)

**శాలివాహన 1946 శ్రీ క్రోధి శ్రావణ శుద్ధ అష్టమి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

అక్షరరూపం దాల్చిన

**విభజన విషాదం**

ప్రత్యేక వ్యాసం

**వరాలతల్లీ...! వందనం**



26లో

కథ

**రింగాలజీ**

– సూరిశెట్టి వసంతకుమార్



40లో

# జాగృతి

## సంపాదకీయం

# సైనిక శాసనం కింద బాంగ్లా

హసీనా దేశం వీడి వెళ్లినందుకు చేసుకుంటున్న సంబరాలు ముగియగానే అంతా ఇళ్లకు వెళ్లిపోవాలని, ప్రస్తుతం దేశంలో శాంతిభద్రతలు నెలకొనడం అత్యవసరమని ఒక చానెల్‌తో మాట్లాడుతూ చెప్పారాయన. నిజానికి హసీనా నిష్క్రమించినా అల్లర్లు ఆగక పోవడం విచిత్రమే. హసీనా నాయకత్వంలోని ఆవామీ లీగ్ సభ్యులకూ, నిరసన కారులకూ మధ్య ఘర్షణలు కూడా ఆగలేదు. అల్లర్లు ఆగకుంటే వాటి ప్రభావం మైన్మార్ మీద, భారత్‌లో సెవెన్ సిస్టర్స్ మీద ఉంటుందని డాక్టర్ యూనస్ హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలో లోతైన అర్థాలే ఉన్నాయని అనిపిస్తుంది. దేశంలో పది లక్షల మంది రొహింగ్యాలు ఉన్న నేపథ్యంలో ఈ గొడవ అగ్ని పర్వతంలా బద్దలయ్యే ప్రమాదమూ ఉందని ఆయన హెచ్చరించడం మరింత వాస్తవికంగా ఉంది. ఏమైనా ఇప్పుడు బాంగ్లాదేశ్ సైన్యం పాలన కింద ఉందన్నది నిజం.

ఈ పరిణామాలు కలవరపెట్టేవే. మొదట బాంగ్లా బంధు షేక్ ముజిబూర్ రెహమాన్ వ్యతిరేక శక్తులు, అంటే పాక్ అనుకూల వర్గాలు పెచ్చరిల్లాయన్నది స్పష్టమవుతోంది. హసీనా అధికారిక నివాసం మీద దాడి చేసినప్పుడు ముజిబూర్ విగ్రహం మీద కూడా ఆందోళనకారులు దాడికి దిగారు. సైనిక పాలన దరిమిలా మన రెండు దేశాల సంబంధాలు ఎలా ఉంటాయో ఇప్పుడే చెప్పలేం. ఈ అల్లర్లలో కీలకంగా ఉన్న నిషిద్ధ జమాతే ఇస్లామీ పార్టీ సైనిక ప్రభుత్వంలో భాగస్వామి కావచ్చునన్న ఊహాగానాలు విస్మరించకూడనవి. ఇదే సంస్థ బాంగ్లా ఉద్యమంలో పాకిస్తాన్ సేనలు జరిపిన ఊచకోతకు సహకరించిందన్న ఆరోపణలు ఉన్నాయి. రిజర్వేషన్ వ్యతిరేకోద్యమంలో సంభవించిన 300 మరణాల గురించీ, జరిగిన నష్టం గురించీ విచారణ జరిపిస్తామని సైనిక నేత ప్రకటించడంతోటే హసీనా ఇక ఇంగ్లండ్ నుంచి బాంగ్లాకు రాకపోవచ్చునన్న అంచనాలు వినిపిస్తున్నాయి. 1971 నాటి స్వాతంత్ర్యోద్యమంలో తూర్పు బెంగాల్ నుంచి లక్షలలో శరణార్థులు వచ్చి భారత్‌లో తలదాచుకున్నారు. వారి పోషణ భారత బడ్జెట్ మీదనే ప్రభావం చూపింది. ఇప్పుడు అదే పరిస్థితి పునరావృతమైనా ఆశ్చర్యంలేదు. కానీ ఇదే జరిగితే దీని ప్రమాద స్థాయి ఎక్కువే ఉంటుంది. స్వరూపం కూడా భిన్నంగానే ఉంటుంది. ఇదే అదనుగా పాక్ అనుకూల శక్తులు, రొహింగ్యాలు మరింతగా భారత్‌లో చొరబడడానికి ప్రయత్నిస్తారు. బాంగ్లాలో ఇంకా మిగిలి ఉన్న భారతీయ విద్యార్థులను రావించడం కూడా సమస్యే. ఇదే అదనుగా హిందూ దేవాలయాల మీద మతోన్మాదశక్తులు దాడులకు దిగడం దారుణం. ఇటీవల కాలంలో అక్కడ హిందువుల మీద, హిందువులు ప్రార్థనా స్థలాల మీద దాడులు పెరిగిన సంగతి నిజం. ఇలాంటి పరిస్థితులలో కూడా ధాకేశ్వరి ఆలయ రక్షణకు కొందరు హిందూ యువతీయువకులు ముందుకు రావడం స్వాగతించదగినది. ఇప్పటికే మూడు ఆలయాలను ఉన్మాదులు ధ్వంసం చేశారు. హిందూ దేవాలయాలకు రక్షణ కల్పిస్తున్నట్టు మిలటరీ పాలకులు చెప్పడం ఆహ్వానించదగినదే. రిజర్వేషన్ సమస్యే దేశం పరిస్థితిని, ఇంత వేగంగా, ఇంతదాకా తీసుకు రాగలదా? ఇందులో అగ్రరాజ్యాల ప్రమేయం ఉందని ఇప్పటికే అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రిజర్వేషన్ సమస్యకు మించి, ఆ చిన్న దేశం అంచనాకు అందని ఎత్తు ఏదో ఇందులో ఉందన్నదే అందరి అనుమానం. స్వాతంత్ర్యం కోసం పోరాడిన కుటుంబాలకు రిజర్వేషన్ కల్పిస్తామన్నందుకు ఇంత రగడా? ఈ ప్రశ్నలకు నోబెల్ గ్రహీత డాక్టర్ యూనస్ వ్యాఖ్యలలో జవాబులు వెతుక్కోవచ్చునేమో! ★

12 ఆగస్ట్ 2024, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



42లో

ప్రత్యేక వ్యాసం

**పంచ పరివర్తనలకు ప్రణామం**




రాహుల్ గాంధీ కుట్టిన స్లిప్పర్ రేటు రూ.10 లక్షలు-
'ఎన్ని ఆఫర్లు వచ్చినా ఇచ్చే ప్రసక్తే లేదు!'


| | | |
|---|---|---|
| రిజర్వేషన్ల ఉపవర్గీకరణ: సమాజ హితం కోరే తీర్పు | – | 18 |
| కృష్ణ జన్మభూమి కేసులో అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు | – | 21 |
| కేరళ విధ్వంసం నేర్పుతున్న పాఠం (జాతీయం) | – | 22 |
| ఆపత్కాలంలో ఆపన్నహస్తం 'సేవాభారతి' (సేవ) | – | 24 |
| సమస్యల నిలయాలు విశ్వవిద్యాలయాలు (తెలంగాణ) | – | 30 |
| కేంద్రం చేయూత–పురోగమన దిశలో రాష్ట్రం (ఆంధ్రప్రదేశ్) | – | 32 |
| అవీ ఇవీ | – | 36 |
| బాలజాగృతి | – | 44 |
| ఒలింపిక్స్ పతకాల వేటలో భారత్‌కు ఇదేమి శాపం! (క్రీడ) | – | 46 |
| గద్దర్ అవార్డులు–మరోసారి రగడ (సినిమా) | – | 50 |

## ఆగస్ట్ 14 దేశ విభజన విషాద సంస్మరణ దినం

భారత విభజన (1947)ను అధ్యయనం చేయడం అంటే రక్తపుటేరు లోతును కొలవడమే. భారత విభజన ఒక విషాద ఘట్టం మాత్రమే కాదు. ఒకే మూలాలు ఉన్న సమూహాన్ని వలసవాదం ఎలా ధ్వంసం చేయగలదో ప్రపంచ చరిత్రకు ఒక పాఠం కూడా. అది రెండు మూడేళ్ల ఘర్షణ కాదు. ఒక దేశ భవిష్యత్తును సుదీర్ఘకాలం వెంటాడగల దుష్పరిణామమని నాడే సంకేతించింది. ఈ భూగోళం మీద విభజన పేరుతో జరిగిన అత్యంత ఘోర ఉదంతంగా కూడా దీనిని చూసేవారు ఉన్నారు. ఈ ఘట్టాన్ని చరిత్రగా నమోదు చేసిన పుస్తకాలు వందలలో వెలువడినాయి. విభజన విషాదమే ఇతివృత్తంగా మరిన్ని సృజనాత్మక రచనలూ వచ్చాయి. అయినా విభజన గాథకు పూర్తి రూపం ఇవ్వడం ఇంతవరకు సాధ్యం కాలేదు. విభజన విషాదపు లోతులను అక్షరబద్ధం చేయడంలో చరిత్ర ఒకింత

# అక్షరరూపం దాల్చిన విభజన



విభజన మీద రచనలు వెల్లువెత్తాయి. కొందరు హత్యాకాండ నేపథ్యంగా స్వీకరించారు. కొందరు హత్యాకాండలోని ఘోరాన్ని వర్ణించారు. మరికొందరు ఆ మహా విషాదం తరువాతి పరిణామాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఏడున్నర దశాబ్దాలు గడుస్తున్నా స్వతంత్ర భారతాన్ని వెంటాడుతున్న చారిత్రక పరిణామం. సరిహద్దు సమూహాలు భరిస్తున్న మానని గాయం. చరిత్రకారులు, సృజనాత్మక రచయితలు, విశ్లేషకులు ఆ ఘట్టం లోతులను తడుముతూనే ఉన్నారు. జ్ఞాపకాలను పలకరిస్తూనే ఉన్నారు. ఎండిన రక్తపు మరకల కింద రోదనలను వినే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు? అది స్వాతంత్ర్యోద్యమం ఊహించని పతాక సన్నివేశం.

**చరిత్ర గ్రంథాలు**

ప్రత్యక్షసాక్షులు, సమకాలీనులు, చరిత్రకారులు ఈ అంశం మీద రాసిన పుస్తకాలు అసంఖ్యాకంగా ఉన్నాయి. భారత ప్రథమ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 'ఇండియా డివైడెడ్' పుస్తకం అలాంటిదే. అబుల్ కలాం ఆజాద్ 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచనలలోని 'పాకిస్తాన్ ఆర్ ది పార్టిషన్ ఆఫ్ ఇండియా', ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు హెచ్‌వీ శేషాద్రి ట్రాజిక్ స్టోరీ ఆఫ్ పార్టిషన్, జస్వంత్ సింగ్ 'జిన్నా, ఇండియా, పార్టిషన్, ఇండిపెండెన్స్, నిసిద్ హజారియానంద్, మిడ్‌నైట్ ఫ్యూరీస్, అంచల్ మల్హోత్రా, రెమనెంట్స్ ఆఫ్ ఎ సెపరేషన్, నరేంద్ర సింగ్ సరిలా, ది షాడో ఆఫ్ ది గ్రేట్ గేమ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ పార్టిషన్ వంటి పుస్తకాలు అసంఖ్యాకంగా వచ్చాయి. నెత్తురూ, కన్నీరుతో నిండిన ఘటన సృజనాత్మక రచయితలను తాక కుండా ఉండదు. ఈ వ్యాసం మాత్రం సృజన్మాతక రచనలనే ప్రధానంగా చర్చిస్తుంది.


దేశ విభజన ఇరవై లక్షలమంది ప్రాణాలను బలిగొన్నదని తారీఖులతో, ఆధారాలతో, కారణాలతో కలిపి చెబుతుంది చరిత్ర. ఇది సృజనాత్మక రచయితలను కదిలించే తీరు వేరు. ఆ ఇరవై లక్షలలో– తప్పిపోయిన బాలిక, సామూహిక లైంగిక అత్యాచారానికి గురైన ఒక యువతి, తల్లి ఎదుటే హింసకు గురైన తనయ, తండ్రి ఎదుటే మతోన్మాదుల చేతుల్లో ప్రాణాలు వదిలిన ఒక కొడుకు– ఉండవచ్చు. ఎవరి విషాదం వారిదే. సమూహం చరిత్రలో వ్యక్తి అస్తిత్వం కూడా విలువైనదని సృజనాత్మక రచయితలు భావిస్తారు. చరిత్ర చరిత్రకారుడి మేధతో వెలువడు తుంది. సృజనాత్మక రచన రచయిత హృదయం అందిస్తుంది. ఒక ఉదాహరణ చూద్దాం. తమను తాము కాపాడుకోవడానికి లెక్కలేనంత మంది స్త్రీలు బావులలో దూకారు. పంజాబ్‌లోని ఒక గురుద్వారా వెనుక బావి నుంచి దాదాపు 180 మహిళల శవాలను ఆ సమయంలో వెలికి తీసిన వాస్తవాన్ని అఖండ భారత్ ఆఖరి సీడబ్ల్యుసీలో జేబీ కృపలానీ

విఫలమైందన్న విమర్శ లేకపోలేదు. కానీ చరిత్రకు ఛాయ వంటి సాహిత్యం ఆ పని చాలావరకు చేసిందన్న అభిప్రాయం ఉంది. అందుకే ఈ పని రక్తపుటేరు లోతును కొలవడం వంటిది. స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం వెంట విభజన, ఆ వెనుకే పెను విషాదం వచ్చాయి. స్వాతంత్ర్య విజయోత్సవాలు కొందరికి, విషాదం మిగిల్చిన కన్నీళ్లు ఇంకొందరికి అన్నట్టు జాతి వ్యవహరించడం మహా ద్రోహం. ఆ ధోరణి మారాలి. స్వాతంత్ర్యం తెచ్చిన వారిగా కొందరిని పూజిస్తున్నాం. తప్పులేదు. కానీ ఆ క్రమంలోనే ప్రాణాలు వదిలిన వారిని, నాటి ప్రజల కన్నీళ్లని స్మరించుకోవడం, శిరసు వంచి వందనం చేయడం కూడా మన మీద ఉన్న కర్తవ్యం.



డా. గోపరాజు నారాయణరావు

# విషాదం



ప్రస్తావించారు. ఈ లెక్కలు చరిత్ర చెప్పగలుగుతుంది. కానీ అలా బిడ్డలతో సహా దూకిన ఒక తల్లి గుండెకోతను, మానసిక స్థితిని, దుఃఖాన్ని సాహిత్యమే ఆవిష్కరించగలుగుతుంది. చరిత్ర రచన వాస్తవాలకు, ఆధారాలకు, అంకెలకు పరిమితమవుతుంది. వ్యక్తుల, ప్రధానంగా మహిళల ఉద్వేగాలనీ, బాధల గాఢతనీ, నాటి హింసలోని క్రౌర్యాన్నీ సాహిత్యమే అక్షరీకరిస్తుంది. ఊర్వశి బుటాలియా రచన 'ది అదర్ సైడ్ ఆఫ్ సైలెన్స్'లో విభజన వేళ మహిళలు ఎదుర్కొన్న దుస్థితిని వివరించారు. ఆనాడు మహిళల మీద జరిగిన లైంగిక అత్యాచారాల గురించి వెలికి ఆమె తీశారు. 75,000 మంది మీద అత్యాచారం జరిగిందని చెప్పినా, నిజానికి ఆ సంఖ్య లక్షవరకు ఉంటుందని ఊర్వశి వాదన. వీరంతా అత్యాచారాలకు, మత మార్పిడులకు, అపహరణలకు గురైన వారు. కానీ విభజన నాడు కనిపించిన ఈ తీవ్ర పరిణామం గురించి తక్కువ మాట్లాడతారన్నది ఆమె ఆరోపణ. నిజమే.

విభజన ఇతివృత్తంగా కూడా అసంఖ్యాకంగా రచనలు వచ్చాయి. కథ, నవల, కవిత, నాటకం– ప్రతి ప్రకియ విభజన విషాదాన్ని స్వీకరించింది. తమస్ (భీష్మ సహానీ), పింజార్ (అమృతా ప్రీతమ్), ట్రైన్ టు పాకిస్తాన్ (కుష్వంత్ సింగ్), ఐస్ క్యాండీమ్యాన్/క్రాకింగ్ ఇండియా (బప్సీ సిధ్వా), ఏ బెండ్ ఇన్ ది గ్యాంజెస్ (మనోహర్ మల్గోంకర్), మిడ్‌నైట్ చిల్డ్రన్ (సల్మాన్ రష్దీ), ఇంక్విలాబ్ (కేఏ అబ్బాస్), ఝూటా సచ్ (యశ్‌పాల్)– హిందీ, ఇంగ్లిష్, ఉర్దూలలో విభజన నాటి కన్నీళ్లే అక్షరాలుగా కనిపించే సృజనాత్మక రచనలు. కథలు వందలలో ఉన్నాయి. రావి నది అవతల (గుల్జార్), టోబా టేక్‌సింగ్ (సాదత్‌హసన్ మంటో), వంటి ఎన్నో గొప్ప కథలు వచ్చాయి. సుభ్ ఏ ఆజాదీ (కవిత, ఫైజ్ అహ్మద్ ఫైజ్) వంటి కవిత్వం కూడా వెలువడింది. కిషన్‌చందర్, రాజిందర్ సింగ్ బేడీ, కేఎస్ దుగ్గల్,

నానక్ సింగ్, ఇస్మత్ చుగ్తాయ్ కూడా ఈ విభాగం లోని వారే. ఇటు భారతీయ రచయితలు, కొందరు పాకిస్తానీ రచయితలు, బంగ్లాదేశ్ రచయితలు కూడా ఈ పని చేశారు. 1969లో డబ్ల్యు హెచ్ ఆడెన్ అనే అమెరికా కవి వెలువరించిన 'సిటీ విథౌట్ వాల్స్' సంకలనంలోని 'పార్టిషన్' కవితకు ప్రత్యేక స్థానం కల్పించాలి. భారత్–పాకిస్తాన్‌ల మధ్య విభజన రేఖను గీసే మహత్తర బాధ్యతను నిర్వర్తించ దానికి బ్రిటిష్ ఇండియా తీసుకువచ్చిన సిరిల్ రాడ్‌క్లిఫ్‌తో జరిగిన ద్రోహం ఎలాంటిదో ఈ కవిత ఆవిష్కరించింది. ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్ (ల్యారీ కోలిన్స్, డొమినిక్ లాపీరే) కూడా కవితాత్మకంగా, కొంత కల్పనతో సాగే చరిత్ర పుస్తకం.

ఇది సూర్యోదయాన్ని నిరోధించిన మచ్చ అంటాడు ప్రఖ్యాత కవి ఫైజ్ అహ్మద్ ఫైజ్. అందుకే భారతీయ సాహిత్యంలో పార్టిషన్ లిటరేచర్ పేరుతో ఈ ఇతివృత్తంతో రచనలు స్రవంతిగా ఉబికింది. తెలుగు సహా దాదాపు అన్ని భారతీయ భాషలలోను– హిందీ, ఉర్దు, పంజాబీ, బెంగాలీ, ఇక ఇంగ్లిష్ సరేసరి– ఈ సాహిత్యం వెలువడింది అంటారు ప్రబీర్ కుమార్ సర్కార్ (రాంచీ విశ్వవిద్యాలయం). సహజంగానే హిందీ, ఇంగ్లిష్ భాషలలో వచ్చిన సాహిత్యానికి ఎక్కువ ప్రాచుర్యం వచ్చింది. విభజన ప్రభావం అతి తీవ్రంగా అనుభవించిన పంజాబ్, బెంగాల్ ప్రాంత రచయితలు మరింత గాఢతతో రచనలు అందించగలిగారు. ఇతివృత్తాలలో కొన్ని పోలికలు ఉన్నా, వాటి వెనుక దీనత్వం లోతులు వేరు. విభజన ముందు వరకు సోదరులుగా ఉన్న హిందువులు, సిక్కులు, ముస్లింలు విభజన ప్రకటన వెలువడగానే బద్ధశత్రువులైపోయారు. ఆ వర్గం స్త్రీలను ఈ వర్గం, ఈ వర్గం స్త్రీలను ఆ వర్గం పరమ నీచంగా చూశారు. చరిత్ర స్వీకరించిన ఈ వైయుక్తిక గాథలను సాహిత్యం పరిశీలించింది.

**కొన్ని నవలలు**

విభజన కాలం మీద వెలువడిన నవలల్లో 'తమస్'కు అగ్రస్థానం ఉంది. భీష్మ సహానీ రాసిన ఈ నవల పంజాబ్‌లోని చిన్న పట్టణం నేపథ్యంలో సాగుతుంది. తమస్ అంటే చీకటి. అదొక చీకటి యుగమని ప్రతీకాత్మకంగా రచయిత చెప్పారు. ఊరిలోని పశు వైద్యుడికి ప్రయోగాల కోసం ఒక పంది కావాలని నాథూ అనే పేద చమార్‌కు (తోళ్ల పనిచేస్తాడు) మురాద్ అలీ అనే పలుకుబడి కలిగిన వ్యాపారి పురమాయించడం దగ్గర ఈ నవల ఆరంభమవుతుంది. ఒక గుడిసెలో నాథూ దానిని వేటాడతాడు. మొత్తానికి ఐదు రూపాయలు తీసుకున్నందుకు అతి కష్టం మీద దానిని చంపి కాలు అనే పారిశుధ్య కార్మికుడికి అప్పగిస్తాడు. నిజానికి ఆ పంది పశు వైద్యుడి కోసం కాదు. పట్టణంలో తగ్గు ముఖం పట్టిన మత కలహాలను



మళ్లీ రాజేయడానికి. ముస్లింలు పందిని ద్వేషిస్తారు. అలాంటిది చచ్చిన పందిని తీసుకువెళ్లి మసీదు మెట్ల మీద వేయిస్తాడు మురాద్ అలీ. దానిని కాంగ్రెస్ కమిటీ చూస్తుంది. మళ్లీ పట్టణం భగ్గుమంటుంది. ఇది హిందువుల పనేనని నమ్మిన ముస్లింలు ఇందుకు ప్రతీకారంగా గోవధ చేస్తారు. నిజంగానే శాంతిని కోరేవారు, తాడోపేడో తేల్చుకోవాలనుకువాళ్లు హిందూ ముస్లింలు, సిక్కులలో ఉన్న విషయాన్ని రచయిత చెబుతారు. అదే సమయంలో విభజన రాజకీయా లను మరింత పెంచాలని చూస్తే పోలీస్ డిప్యూటీ కమిషనర్ రిచర్డ్ పాత్ర కూడా ఈ నవలలో కనిపిస్తుంది. ఇతడు సరైన సమయంలో స్పందించకపోవడం వల్ల హత్యలు, మానభంగాలు, దోపిడీలు అన్నీ జరిగిపోతాయి. ఆ అల్లర్లలోనే నాథూ, అతని భార్య కూడా చనిపోతారు. చివరికి శాంతియాత్రకు సిద్ధమవుతారు. అందుకోసం తెచ్చిన వాహనంలో డ్రైవర్ పక్కన కూర్చున్న ఒకడు శాంతి నినాదాలు ఇస్తూ ఉంటాడు. అతడు మురాద్ అలీ. ఇదొక అద్భుతమైన మలుపు. విభజన ప్రకటన సమయానికి భారత రాజకీయాలు ఎలాంటి మలుపు తీసు కున్నాయో సహానీ గొప్పగా గమనించారని అనిపిస్తుంది. అల్లర్లు ఆరంభించినది ముస్లింలేనన్న వాస్తవాన్ని సహానీ అంగీకరించారనే చెప్పాలి.

విభజన నాటి విషాదాన్ని తొలిసారిగా నవలీకరించిన రచయిత కుష్వంత్ సింగ్ అంటారు సాహిత్య విమర్శకులు. 1956లో వెలువడిన ఆ నవల 'ట్రెయిన్ టు పాకిస్తాన్'. సట్లెజ్ నదీతీరంలోని మోనోమజ్రా అనే గ్రామం నేపథ్యంతో ఈ ఇతివృత్తం అల్లారు రచయిత. అక్కడ కొన్ని శతాబ్దాలుగా హిందువులు, సిక్కులు, ముస్లింలు కలిసిమెలసే జీవించారు. వేకువ నుంచి అర్ధరాత్రి వరకు రైళ్ల కూతలు వినపడే ఆ గ్రామంలో అందరూ రైలు ప్రయాణికులకు సేవలు అందించి బతికేవారే. ఆ రోజు వచ్చిన రైలు మాత్రం పెను దిగ్భ్రాంతిని తీసుకుని వచ్చింది. నిండా హిందువుల శవాలతో వచ్చిందా రైలు. ఇందుకు ప్రతీకారం తీర్చుకోవాలని కొందరు ఒక గురుద్వారాలో జరిపిన సమావేశంలో తీర్మానిస్తారు. ఆ క్రమంలోనే పాకిస్తాన్ నుంచి ముస్లిం శరణార్థుల రైలును ఆపేందుకు ఊరి దగ్గరి వంతెనకు అడ్డంకులు పెడతారు. ముస్లిం శరణార్థులను చంపి, రైలుకు నిప్పు పెట్టాలని కూడా అనుకుంటారు. ఆ కాలంలోనే కారాగారంలో ఉన్న జుగ్గా అనే ఒక స్థానిక గూండాను హుకుమ్ సింగ్ విడుదల చేయిస్తాడు. నూరాన్ అనే మహిళతో ప్రేమలో ఉంటాడు. వారికి ఒక బిడ్డ కూడా. అయితే నూరాన్ పాకిస్తాన్‌లోని శరణార్థి శిబిరానికి వెళ్లడానికి నిరాకరిస్తూ ఉంటుంది. ఎందుకంటే తన బిడ్డకు ఉన్న సిక్కు వారసత్వం. నూరాన్ కూడా ఆ రైలులో ఉంది. అప్పుడే ఊరికి వచ్చిన జుగ్గా ఆమెను రక్షిస్తాడు. వేర్వేరు మతాలకు చెందిన ఇద్దరు ప్రేమికులతో కుష్వంత్ సింగ్ నాటి ఘటనలను చిత్రించారు. సామాజిక, మత పరిస్థితులు ఎలా ఉన్నా ప్రేమ బతకాలని ఆశించారు.

బప్సి సిధ్వా నవల 'ఐస్ క్యాండీ మ్యాన్' కూడా భారత్ నుంచి ముస్లింల శవాలతో, వక్షోజాలు నరికిన శరీరాలతో పాకిస్తాన్‌కు రైలు రావడంతో మలుపు తిరుగుతుంది. విభజన ఘోరాలకు సాక్షి, పార్సీ బాలిక లెన్నీ చుట్టూ, లాహోర్ కేంద్రంగా ఇతివృత్తం సాగుతుంది. ఆ బాలిక ఇంట్లో పనిమనిషి శాంత. ఈమె ప్రేమ కోసం కొందరు పాకులాడుతూ ఉంటారు. అందులో మషూర్, దిల్‌నవాజ్ (ఇతడే క్యాండీ మ్యాన్) కూడా ఉన్నారు. రైలు వచ్చే ముందు వరకు ప్రశాంతంగా, మత సామరస్యంతో ఉన్న లాహోర్ తరువాత వేడెక్కుతుంది. భారత్ నుంచి ఆ రైలులోని శవాలలో దిల్‌నవాజ్ సోదరి కూడా

ఉంటుంది. ఇందుకు ప్రతీకారంగా ఇతడు చేసిన పని తనతో పాటు శాంతి కోసం పోటీ పడుతున్న మషూర్‌ని చంపడం. మొత్తం హిందువుల మీద అతడు కక్ష పెంచుకుంటాడు. మతోన్మాదులతో కలసి దాడులలో పాల్గొంటాడు. ఆఖరికి తాను ఒకప్పుడు ఎంతో గాఢంగా ప్రేమించిన శాంతను అపహరిస్తాడు. ఆమె హిందువు అయిన కారణంగా వ్యభిచారంలో దింపుతాడు. అయితే లెన్నీ బంధువులు ఆమెను కాపాడి అమృత్‌సర్‌లోని హిందూ శరణార్థి శిబిరానికి పంపిస్తారు. ఈ ప్రపంచం మొత్తం దగ్ధమైపోతున్న భావన, ఆ వేడి తన ముఖానికి కొడుతున్న హింసాత్మక అనుభవం లెన్నీని కలుగుతాయి. ముస్లిం మహిళల వక్షోజాలు నరికినందుకు ఎవరినో ఒకరిని చంపాలి అనుకుంటాడు దిల్‌నవాజ్. ఐస్ క్యాండీలు అమ్మే పాత్ర గుండె హఠాత్తుగా నిప్పులు కొలిమిలా మారిపోవడం నాటి మనుషుల మానసిక ప్రవృత్తిని సంకేతాత్మకంగా చెబుతుంది. విభజనలో మహిళలు పడిన బాధలు వర్ణనాతీతం. ఎందరో హిందూ స్త్రీల వక్షోజాలు కూడా కోసేశారు. రైళ్లలో ఖండించిన పాలిండ్లు పడి ఉండేవంటే అర్థం చేసుకోవచ్చు. అవతలి పక్షం మీద కక్ష తీర్చుకోవడం అంటే మతోన్మాదులు అర్థం చేసుకున్నది, స్త్రీలను అవమానించడమే. 'ట్రెయిన్ టు పాకిస్తాన్' నవలలో ఈ మనస్తత్వాన్ని ప్రతిబింబించే ఒక దృశ్యం ఉంది. సుందరికి నాలుగు రోజుల క్రితమే వివాహం అయింది. భర్తతో కలసి బస్సులో కొత్త జంట గుజ్రన్‌వాలా (పాకిస్తాన్) వస్తూ ఉంటే, ముస్లింలు దాడి చేశారు. అతడి ఒంటి మీది బట్టలు తీసేశారు. ఆమెపై లైంగిక అత్యాచారం చేశారు. ఈ ఉదాహరణలు బట్టి చూస్తే కథకులు, నవలాకారులు సత్యనిష్ఠతో నాటి పరిస్థితిని చిత్రించారనే అనిపిస్తుంది.

కురుతులన్ హైదర్ రాసిన ఆగ్ కా దర్యా (అగ్నిధార) ఇదొక విశేషమైన రచన. నందుల కాలం నుంచి విభజన అనంతర పాకిస్తాన్ నిస్పృహ వరకు పరిచయం చేస్తుంది. ఫైర్‌ఫ్లైస్ ఇన్ ది మిస్ట్ కూడా హైదర్ నవల. ఝుంపా లహరి రాసిన ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్ చాలా ఖ్యాతి గాంచింది. పార్టిషన్స్ (అమిత్ మజుందార్), ది పార్టెడ్ ఎర్త్ (అంజలి ఇంజెటి), 'ది రేప్' (రాజ్‌గుల్), 'యాషెస్ అండ్ పెటల్స్' (హెచ్‌ఎస్ గిల్), ఏ ఫైన్ ఫ్యామిలీ (గురుచరణ్‌దాస్), 'ది డార్క్ డ్యాన్సర్' (బి. రాజన్) నాటి హింస, క్రౌర్యం, అమానవీయత ఇతివృత్తాలుగా వచ్చిన నవలలు. భారత తాత్కాలిక ప్రభుత్వంలో ప్రధాని నెహ్రూ, పాకిస్తాన్ గవర్నర్ జనరల్ జిన్నా ఇద్దరూ కూడా రాబోయే పరిణామాల పట్ల ఏమాత్రం సంసిద్ధంగా లేరని 'మిడ్‌నైట్ ఫ్యూరీస్' నవలా రచయిత నిసిద్ హజారి సుస్పష్టంగానే చెప్పారు. మహాత్మా గాంధీ: ది కాంగ్రెస్ అండ్ పార్టిషన్ ఆఫ్ ఇండియా (డీసీ ఝా), క్లియర్ లైట్ డే (అనితా దేశాయ్), ది హార్ట్ డివైడెడ్ (ముంతాజ్ షా నవాజ్) ఇతర నవలలు.

**కథా సాహిత్యం**


విభజన మీద వందలలో కథలు వచ్చాయి. మంటో, భీష్మ సహానీ, ఇస్మత్ చుగ్తాయ్, కిషన్‌చందర్ వంటివారు అలాంటి కథలు రాశారు. రచయిత్రి అటియా హొసన్ రచన 'ఆఫ్టర్ ది స్టార్మ్' విభజన హింస కారణంగా బాల్యాన్ని కోల్పోయిన బాలిక బీబీ గురించి చెబుతుంది. ఘర్షణల నుంచి శరణార్థి శిబిరానికి చేరుకోవడం, అక్కడ నుంచి దత్తకు వెళ్లిపోవడానికీ మధ్య గడిచిన జీవితానికీ మధ్య ఏర్పడిన శూన్యాన్ని ఆమె ఎప్పటికీ పూరించుకోలేక పోతుంది. ఆమె ఆత్మను కోల్పోయిన ఒక అనాథగా మాత్రమే రచన అంతటా కనిపిస్తూ ఉంటుంది. కృష్ణ సోబ్తి రాసిన కథలో 'మా అమ్మ ఏది?' అంటూ నిరంతరం ప్రశ్నించే బాలిక పాత్రను చిత్రించారు. కథ పేరు కూడా అదే. ముంతాజ్ ముఫ్తి, నసీమ్ హిజాజీ, కృష్ణబల్దేవ్ వైయిద్, రాహి మాసుమ్ రెజా, అబ్దుల్లా హుసేన్, ఇంతిజార్ హుసేన్, మనోహర్ మాల్గోంకర్, రజియా బట్, విక్రమ్‌చంద్ర, సునీల్ గంగోపాధ్యాయ, రోహింటన్ మిస్త్రీ, చమన్ నహాల్, అమితవ్ ఘోష్, ఖాండిజా మస్తూర్ వంటి ఎందరో రచయితలు ఆ నాటి బీభత్సాన్ని ఇతివృత్తంగా తీసుకున్నారు. లేదా తమ ఇతివృత్తంలో భాగం చేసుకున్నారు. వచ్చిన సాహిత్యమంతా పరిచయం చేయడం సాధ్యం కాదు. కాబట్టి స్థాలీపులాక న్యాయంగానే ఇచ్చామని గమనించాలి. ★

## క్రాసింగ్ ఓవర్



'క్రాసింగ్ ఓవర్'– ఇదొక పుస్తకానికి పెట్టిన పేరు. సాధారణ అర్థం– ఒక వీధిని వీడి పక్క వీధిలోకి వెళ్లడం, సరిహద్దు, లేదా వంతెన దాటడం. అలాగే క్రోమోజోములు జెనెటిక్ పదార్థాలుగా మారి కొత్తగా భూమ్మీదకు పంపిన వాళ్లలో కనిపించే వైవిధ్యం అన్నది (జెనెటిక్స్ పరిభాషలో) దీనికే మరొక అర్థం. ఆధ్యాత్మిక కోణం నుంచీ ఒక అర్థం ఉంది. ఇహలోకం నుంచి పరలోకాలకు ఆత్మ చేసే ప్రయాణం. ఆ పుస్తకంలోని విషయాన్ని బట్టి ఆ అర్థాలు అద్భుతంగా పొసుగుతాయి. 1947 నాటి భారత విభజన ప్రపంచ చరిత్రలో కొత్త పాఠాన్ని చేర్చింది. మానవ చరిత్రలోనే అనివార్యంగా అధ్యయనం చేయవలసిన అంశంగా మారింది.


'క్రాసింగ్ ఓవర్' ఒక కథా సంకలనం. హవాయ్ విశ్వవిద్యాయలం వారు (2007) ప్రచురించారు. ఫ్రాంక్ స్టూవర్ట్ సంపాదకుడు. సుక్రీతాపాల్ కుమార్ సహ సంపాదకుడు. భారత్, పాక్, బాంగ్లాదేశ్‌ల విభజన గాథలు ఇతివృత్తాలుగా వెలువడిన కథలే ఇందులో అన్నీ. ఊర్వశీ బుటాలియా, జోగిందర్ పాల్ వ్యాసాలును కూడా చేర్చారు. ఇందులో చాలావరకు భారతీయ భాషలలోకి అనూదితమైన కథలే. అంటే ఇది అంతర్జాతీయ పాఠకుల కోసం ఉద్దేశించిన సంకలనం. ఇదొక అద్భుత ప్రయత్నం. భీష్మ సహానీ 'రైలు అమృత్‌సర్ చేరింది' మొదటి కథ. ఆయన రచనే 'పాలి' కూడా ఇందులో ఉంది. ఇంకా, సాదత్ హసన్ మంటో (టోబా టేక్‌సింగ్, తీత్వల్ కుక్క, మోజెల్), రాజిందర్‌సింగ్ బేడీ (లజ్వంతి), రషీద్ హైదర్ (అజ్ఞాతం), మోహన్ రాకేశ్ (ఫిర్యాదు, శిథిలాల అధిపతి), గుల్జార్ (రావి నదికి ఆవల), ప్రఫుల్లరాయ్ (తండ్రి, ఎక్కడ సరిహద్దు లేదో అక్కడ), సమరేశ్‌బాబు (వీడ్కోలు), జోగిందర్ పాల్ (స్లీప్‌వాకర్స్ నుంచి), ఇంతిజార్ హుసేన్ (బస్తీ నుంచి), అబుల్ బషర్ (పునర్జన్మ), కమలేశ్వర్ (పాకిస్తాన్‌లు ఎన్ని?) రాసిన కథలు ఇందులో ఉన్నాయి.





కథలు నాటి గాథలను, అందులోని విషాదాన్నీ, హింసనీ, దు:ఖాన్నీ కళ్లకు కడతాయి. వ్యాసాలు నాటి చరిత్రలను, పరిస్థితులను, వాటికి ఉన్న కోణాలను కొత్త దృక్పథంతో ఆవిష్కరించాయి. 1947 భారత విభజన ఒక ప్రపంచ విషాదం. ఆ విషాదానికి బలైన వారిని స్మరించుకోవడం, వారి కన్నీటికి సానుభూతి ప్రకటించడం ప్రతి తరం బాధ్యత. ★


# 'స్వప్నాలు సరిహద్దులెరుగవు'


భీష్మ సహానీ



కుష్వంత్ సింగ్


ఫైజ్ అహ్మద్ ఫైజ్


సల్మాన్ రష్దీ


గుల్జార్

**'అది ఇప్పటికీ నా జన్మభూమే.**
**కానీ నా దేశం ఎప్పటికీ కాదు**
**అక్కడికి వెళ్లాలంటే రెండు ప్రభుత్వాలవీ**
**అనేక కార్యాలయాల చుట్టూ నేను ప్రదక్షిణలు చేయాలి**
**నా కలలకు రుజువులు చూపించడానికి**
**ఈ ముఖానికో ముద్ర వేయించుకోవాలి'**

అన్నారు ప్రముఖ కవి గుల్జార్. విభజనతో వదులుకున్నది ఉమ్మడి వారసత్వమే. మతంతో ప్రమేయం లేకుండా ఎందరో నమ్మిన సత్యమిదే. వారిలో గుల్జార్ ఒకరు. ఆ చింతన ఫలితమే ఈ కవిత. దేశ విభజన చేసిన గాయం పెట్టే సలుపును, బాధను, భయాన్ని జ్ఞాపకాల నుంచి తొలగించుకోవడం కోసం ఆ నేపథ్యంతో రచనలు చేసినవాడు గుల్జార్. సంపూరణ్ సింగ్ కాల్రా కలం పేరే గుల్జార్. ఆయన కవి, కథకుడు, చలనచిత్ర గేయ రచయిత, దర్శకుడు. విభజన విషాదం, చరిత్ర పంజాబీలదో, బెంగాలీలదో అనుకోవడం వల్ల సానుభూతినీ, సంఘీభావాన్నీ ప్రకటించే బాధ్యతను మిగిలిన దేశం విస్మరించింది.

భారత్-పాక్ విభజన కుటిల రాజకీయాల ఫలితం. ఒక కృతక దేశ నిర్మాణం కూడా. ఆనాటి చాలామంది సాహిత్యవేత్తలు ఆ కృతక సరిహద్దుల ఏర్పాటును సహించలేకపోయారు.

'కళ్లకు వీసాలతో పనిలేదు/ స్వప్నాలు సరిహద్దులెరుగవు
నేను మూసిన కళ్లతో నిత్యం/ సరిహద్దులు దాటతాను
మెహిదీ హసన్‌ను కలుసుకోవడానికి!'

ఆ కవితలో గుల్జార్ ప్రస్తావించిన మెహిదీ హసన్ రాజస్థాన్ వాసి. గొప్ప గజల్ గాయకుడు. ఆయన 1947లో పాకిస్తాన్ వలస వెళ్లిపోయారు. పాకిస్తాన్ నుంచి గుల్జార్ భారత్‌కు వలస వచ్చారు. ఇదొక వైచిత్రి. తరువాత తాను భారత్‌కు వెళతానంటే పాకిస్తాన్ వీసా నిరాకరించిందని హసన్ వాపోయారు. పైగా ఒకనాడు కరాచీ నగరాన్నీ, బొంబాయి నగరాన్నీ అక్కాచెల్లెళ్ల వంటివని పిలిచేవారు. ఎందుకంటే రెండూ సాగరతీరాలే. ఎన్నో పోలికలు వాటి మధ్య. విభజనలో నాయకులు మరచిపోయిన ఉమ్మడి వారసత్వం గురించి ఎందరో వ్యథ చెందేవారు. ఒక కవితలో గుల్జార్ ఆ వ్యథనే ఎంతో గొప్పగా చిత్రించారు. 'మీ నగరంలో పడి ఉన్న శవాల మీద గద్దలు ఎగురుతున్నాయి, ఇక్కడ మా నగరంలోని కూడళ్లలోనూ (అంటే ముంబై) అదే దృశ్యం' అన్నారాయన.

భారత్-పాకిస్తాన్ విభజన కేవల భౌగోళిక విభజన కాదు. ఒక నాగరికత నిలువుకోత. 'రావి నదికి ఆవల' ('రావి పార్') కథలో గుల్జార్ ఇదే చెప్పారు.

దర్శన్‌సింగ్, అతడి భార్య శాహిని, వారి నవజాత కవలల కథ ఇది.


అనితా దేశాయ్


ఊర్వశీ బుటాలియ


కురుతులన్ హైదర్

స్వాతంత్ర్యం వచ్చిందని తెలుసు కానీ, అది వీరి లాయల్‌పూర్‌కు ఎప్పుడు వస్తుందో తెలియదంటారు రచయిత. దర్శన్‌సింగ్ తండ్రి చనిపోయాడు. గ్రామంలో మత కల్లోలాలు పెచ్చరిల్లడంతోనే హిందువులు, సిక్కులు అంతా గురుద్వారాలో తలదాచుకున్నారు. అక్కడే శాహిని కవలలకు జన్మనిచ్చింది. ఒక బిడ్డ బలహీనంగా ఉంది. బతికే ఆశ కూడా లేదు. 'కాందిశీకుల కోసం ప్రత్యేక రైలు' భారత్‌కు వెళుతుంటే అందులో ఎక్కాలని దర్శన్‌సింగ్ నిశ్చయించుకున్నాడు.

ఐదురోజుల క్రితం ఇక్కడ నుంచే వెళ్లిన రైలులో ఆవగింజకు కూడా చోటు లేదట. ఇప్పుడూ అంతే. బాలింత శాహిని చూసి కొందరు దయాళువులు చోటిచ్చారు, రైలు కప్పు మీద. కవలలలో ఒక శిశువు అడపాదడపా ఏడ్చినా రెండో శిశువులో చలనం ఉండదు. రైలెక్కిన కొన్ని క్షణాలకే దర్శన్‌కి అర్థమైంది, ఆ శిశువు చనిపోయింది. చుట్టూ ఉన్నవారు ఆ విగతజీవిని లాక్కుని అక్కడే పడేయాలని అనుకున్నా, తల్లిప్రాణం ఒప్పుకోదు. అన్న లేకుండా ఆ రెండోవాడు పాలు తాగడంటుంది. ఎట్టకేలకు రైలు ఖైరాబాద్ చేరింది. ఆపై గంటలోనే హిందుస్తాన్‌లో సురక్షితంగా ప్రవేశిస్తాం అనుకుంటూ ప్రాణాల మీద ఆశ పెంచుకుంటారు. రైలు ఒక వంతెన మీదకు చేరుకుంది. నిశిరాత్రి ఎవరో అరిచారు 'రావి నది' అని. ఎవరో సలహా ఇచ్చారు దర్శన్‌సింగ్‌కి. మృతశిశువును నదిలో వదిలేస్తే పుణ్యలోకాలు దక్కుతాయి కదా అని. దర్శన్ భార్య చేతిలో నుంచి పొత్తిళ్లలోని ఆ శిశువును తన చేతులలోకి తీసుకుని నదిలోకి విసిరేశాడు. ఆ నీళ్లలో ఓ పసి ఆక్రందన. రైలు కప్పు మీద శాహిని మృత శిశువును గుండెలకు హత్తుకుని రోదిస్తున్నది. రైలు వంతెన దాటుతున్నందుకు జనం కొడుతున్న కేరింతలలో నదిలో పసి ఆక్రందన, ఇక్కడ తల్లి ఆక్రందన కూడా వినిపించలేదు.

దేశ విభజన విషాదం జాడ కాలం మీద సుదీర్ఘమైనది. గుల్జార్ రచనలలోనూ ఆ నీడ, జాడ గమనిస్తాం. అవన్నీ 'ఫుట్‌ప్రింట్స్ ఆన్ జీరో లైన్: రైటింగ్ ఆన్ ది పార్టిషన్' పేరుతో సంకలనంగా వెలువరించారు. విభజన గాథ మిగిల్చిన ఆ విషాదానికి ప్రత్యక్ష సాక్షులు లేదా బాధితులు ఆ జ్ఞాపకాలని తుడిచివేయాలని అనుకున్నా సాధ్యం కాలేదు. ఈ గుంజాటనకి అక్షరరూపమే 'విభజన' కథ. సంపూరణ్‌సింగ్ అంటే మరెవరో కాదు, విభజన సమయంలో విడిపోయిన తమ కుమారుడేనని హర్భజన్‌సింగ్ అనే ఆయన, ఆయన భార్య గట్టి నమ్మకం. గుల్జార్‌కు ఆ మేరకు ఉత్తరాలు రాశారు. ఆ దంపతులను గుల్జార్ కలుసుకున్నారు. నీవు విభజన కాలంలో తప్పిపోయిన మా అబ్బాయి ఇక్బాల్‌సింగ్‌వేననీ, పేరు మార్చుకున్నావనీ వాదిస్తారు వారు. ఆఖరికి, నీవు ఎక్కడున్నా ఫరవాలేదు, మతం మారినా పట్టించుకోను. కానీ నీవు నా కొడుకువే అన్న సంగతి మరచిపోవద్దు అని వేడుకుంటుందా తల్లి. చాలా రోజులకి హర్భజన్ మరణించినట్టు సమాచారం వస్తుంది. మనసులో ఏదో మూల రోదన. ఇలా ముగించారీ కథ (అను: సి. మృణాళిని).

విభజన నాటి రక్తపాతాన్నీ, భయాన్నీ నిర్దేశించినది ఒక్కటే! 'హిందువులు మరింత హిందువులుగానూ, ముస్లింలు మరింత ముస్లింలగానూ



ప్రవర్తించడం' ('పొగ' కథలో వాక్యం). బొంబాయి నేపథ్యంగా సాగిన 'భయం' (కావూఫ్) కథలో యాసిన్ అనే ముస్లిం యువకుడు లోకల్ ట్రైన్‌లో పొందిన అనుభవం, చేసిన దుర్మార్గం ఇతివృత్తం. అతడికి ప్రతి హిందువు ఇద్దరూ ముగ్గురిగా కనిపిస్తారు. ఒక స్టేషన్‌లో ఓ యువకుడు ఎక్కాడు. ఇతడి ముఖానికి మఫ్లర్ ఉంది. 'అతడు హిందువే' అని తీర్మానించుకున్నాడు యాసిన్. అతడితో తనకు ప్రాణహాని ఉందని తక్షణమే నిర్ధారించుకున్నాడు. కారణం– ఆ అపరిచితుడు జేబులో పెట్టిన చేయి తీయడం లేదు. అంటే ఆయుధంతో సిద్ధమవుతున్నాడు. కాబట్టి తనని చంపడానికి ముందే తాను అతడిని చంపాలని నిర్ణయించుకున్నాడు యాసిన్. రైలు భయాందర్ వంతెన మీదకు వచ్చింది. అతడు బోగీ గుమ్మం దగ్గర ఆదమరచి ఉండగా యాసిన్ వెళ్లి బలంగా బయటకు నెట్టేశాడు. మరుక్షణం ఒక ఆక్రందన– 'అల్లా' అంటూ. దీనికి అనూహ్యమైన ముగింపు ఇచ్చారు గుల్జార్. 'అది అలా జరగాల్సి ఉంది మరి! ఏం చేస్తాం!' అంటాడు యాసిన్ భార్యతో.

గుల్జార్ నవల 'రెండు'. ఇందులో ఇతివృత్తం దేశ విభజన నాటి విషాదమే. ★



# కత్తిరించిన కలలతో కథలు




'ఇక్కడ హిందూ-ముస్లిం హత్యలు మొదలైతే నేనేం చేస్తానో నాకే తెలియదు!' అంటాడు జుగ్లు అనే హిందువు. 'ఏం చేస్తావు?' అని అడుగుతాడు ముంతాజ్. ఆ ఇద్దరు స్నేహితులు. 'ఏమో, నిన్నే చంపేయవచ్చు' అన్నాడు జుగ్లు. ఇతడి మాటలతో బెదిరిన ముంతాజ్ పాకిస్తాన్ వలసపోయాడు. జుగ్లు ఇలాంటి మాట అనడానికి కారణం ఒకటే. లాహోర్‌లో అతడి పినతండ్రిని ముస్లింలు చంపారు. అందుకు ఇక్కడ ఎవరో ఒక ముస్లింను చంపుతానేమో నని అన్నాడు. ఇది 'ఎ టేల్ ఆఫ్ 1947' కథలోని సంభాషణ. రచయిత-సాదత్ హసన్ మంటో. విభజన విషాదాన్ని ఉర్దూ రచయిత మంటో అక్షరాలలో చూడడం గొప్ప అనుభవం. ఆ విషాదం లోని నిగూఢత్వాన్ని మంటో అంత బలంగా వ్యక్తీకరించినవారు చాలా తక్కువ అని విమర్శకులు అంటారు. గాఢమైన స్నేహం రాత్రికి రాత్రి ఆగర్భ శత్రుత్వంగా మారింది. 'ది హోలోకాస్ట్ ఆఫ్ పార్టిషన్: ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ సాదత్ హసన్ మంటోస్ మోటెల్డ్ డాన్' అన్న పరిశోధన గ్రంథంలో పీవీ లక్ష్మీప్రసాద్ విభజన గురించి మంటో రాసిన యాభయ్ స్కెచ్‌లు, కొన్ని చిన్నకథలు అందించారు. దీనిని ఉర్దూ సాహిత్యంలో ఒక క్లాసిక్‌గా గౌరవిస్తారు. 'తోబా టేక్‌సింగ్', 'కోల్డర్ దాన్ ఐస్', 'ది డాగ్ ఆఫ్ తిర్వాల్' వంటి కథలు ఇందులో ఉన్నాయి. 1947లో వచ్చినది స్వాతంత్ర్యమా అని ప్రశ్నించాడాయన. ఎందుకు? స్వతంత్రం ఇంత హింసను వెంట తీసుకు వస్తుందా? ఇంత క్రౌర్యానికి కారణమవుతుందా? ఈ వాతావరణంలో ఎవరు నిజంగా స్వతంత్రుడు? అని కూడా నిలదీస్తారాయన. ఈ ప్రశ్నలన్నీ 'ది రిటర్న్' అన్న కథలో వినిపిస్తాయి. స్త్రీల మీద జరిగిన సామూహిక లైంగిక అత్యాచారాలను చాలామంది వలె ఆయన కూడా ఇతివృత్తంగా స్వీకరించారు. కానీ వాటిలో ఆయన మానవత్వం మీద జరిగిన అత్యాచా రానికి స్త్రీమూర్తులను ప్రతీకలుగా తీసుకున్నారు. ఈ ధోరణితో రాసిన కథ 'ది అసైన్‌మెంట్'. 'కింగ్‌డమ్స్ ఎండ్ అండ్ అదర్ స్టోరీస్' (1987) కూడా



సాదత్ హసన్ మంటో

మంటోను బాగా గుర్తుంచుకునేలా చేసే మరొక కథా సంకలనం. ఇందులోనూ ఎక్కువ కథలు బ్రిటిష్ ఇండియా చివరిదశ, విభజన, మతోన్మాదం గురించి ఉంటాయి.

సుదీర్ఘచరిత్ర, బలమైన సంస్కృతి కలిగిన సమాజంలో వలసవాదపు విషపుగోళ్లు లోతుగా దిగిన ఫలితం ఎలా ఉంటుందో చూడాలంటే భారతీయ సమాజం పరిణామంలో కనిపిస్తుంది. ఏకాత్మత కలిగిన జీవన విధానాన్ని ధ్వంసం చేసిన ఘనత వలసవాదానికి చెందుతుంది. మత విశ్వాసాలు వేరు, తరతరాలుగా జీవించిన గడ్డ మీద ఉండవలసి మమకారం వేరు, అవి రెండూ సంఘర్షించుకునేవి కారాదు అన్న చారిత్రక సత్యాన్ని గుర్తించలేనంతగా సమాజాన్ని దిగజార్చింది బ్రిటిష్ ఇండియా. భారత్-పాక్ విభజన కృతకమైన చర్య అని నమ్మిన వారిలో ఒకడు మంటో. తన ప్రగాఢ విశ్వాసాన్ని వ్యంగ్య వైభవంతో కథగా మలిచాడా యన. అదే 'టోబా టేక్‌సింగ్'. 1955లో వెలువడిన ఈ కథ (ఉర్దూ)లో దేశ విభజననీ, దానితో ఏర్పడిన మానసిక స్థితినీ, ఉద్వేగాలనూ చిత్రించారు మంటో. విభజన భారత ఉపఖండాన్ని రెండు దేశాలుగానే కాదు, చాలా మంది మనసులను ఎన్నో ముక్కలుగా చీల్చింది.

'దేశ విభజన జరిగిన రెండేళ్ల తర్వాత పాకిస్తాన్, భారతదేశ పాలకులు మామూలు ఖైదీలను మార్చుకున్నట్టే పిచ్చివాళ్లను కూడా అదలు బదలు చేసుకోవచ్చని అనుకున్నారు. అంటే భారతదేశపు పిచ్చాసుపత్రులలో ఉన్న ముసల్మాను పిచ్చాళ్లను పాకిస్తాన్‌కు పంపించి పాకిస్తాను పిచ్చాసుపత్రుల్లో ఉన్న హిందువు, సిక్కు పిచ్చాళ్లను భారతదేశం తరలించడమన్నమాట' ఇలా మొదలయింది ఈ కథ. విభజన తరువాత మతాలవారీగా పౌరులను రెండు దేశాలు పంచుకోవడం, ఆ పరిస్థితులు రావడం పట్ల తనకు ఉన్న నిరసననే మంటో ఇందులో వ్యక్తీకరిం చాడు. లాహోర్‌లోని పిచ్చాసుపత్రి వాతావరణాన్ని చిత్రించే క్రమంలో మంటో చాలా తీవ్రమైన రాజకీయాంశాల మీద చెణుకులు విసురుతాడు. ఇది ఒక మతిస్థిమితం లేని వ్యక్తి అడిగిన ప్రశ్న. 'మౌల్వీగారు! పాకిస్తాన్ అంటే ఏమిటి?' అవతల నుంచి సమాధానం- 'హిందు స్తాన్‌లో అది ఒక గొంతుకలను కోసే కత్తులను తయారుచేసే స్థలం.' ఇంకొక మతిస్థిమితం లేని సిక్కు అడిగాడు, 'సర్దార్‌జీ! మనల్నెందుకు హిందూస్తాన్‌కు పంపిస్తున్నారు, మనకి వాళ్ల భాష రాదు కదా?' అందుకు అవతలి సిక్కు, 'నేను వాళ్ల భాష మాట్లాడగలను. పనికిమాలిన తిరుగుబోతు హిందుస్తానీల భాష' అంటాడు. వాళ్లకి జిన్నా పేరు తెలుసు, అతడికి ఖాయిద్ ఏ ఆజమ్ అన్న బిరుదు ఉందనీ తెలుసు. కొందరికి సిక్కు నాయకుడు తారాసింగ్ పేరు తెలుసు. కానీ మిగిలిన స్వాతంత్ర్యో ద్యమ విశేషాలు ఏమీ తెలియవు. పాకిస్తాన్ ఎక్కడ ఉందంటే వాళ్లు చెప్పలేరు. హిందుస్తాన్‌లో పాకిస్తాన్ ఎందుకు ఉంటుంది అంటారు. అక్కడే పదిహేనేళ్లుగా ఒక సిక్కు ఉన్నాడు. ఇన్నేళ్లూ అతను మేను కూడా వాల్చలేదని చెబుతారు. కాళ్లు వాచి ఉంటాయి. ఎప్పుడైనా గోడకు అనుకుని చిన్న కునుకు తీస్తాడు. దాన్ని పంజాబీలో టేక్ అంటారు. విభజన మీద అభిప్రాయం అడిగితే, 'అగడం బగడంలోంచి అనాలోచిత పెసరపప్పు లాంతర.. పాకిస్తాన్ గవర్న మెంట్' అనేవాడు. ఆఖరికి పాక్ గవర్నమెంట్‌కు తోబా టేక్‌సింగ్ గవర్నమెంట్ అన్న మాటలు పర్యాయపదాలై పోయాయి అక్కడ. ఇతని అసలు పేరు బిషన్‌సింగ్. పేరే కాదు, అతడి వివరాలూ ఎవరికీ తెలియవు. అలాంటి సమయంలో అతని ముస్లిం మిత్రుడు వచ్చి నీ కూతురు భారత్ వెళ్లిపోయిందనీ, అక్కడే క్షేమంగా ఉందనీ చెబుతాడు. చివరికి పిచ్చివాళ్లను బదలా యించుకునే ఆ రోజు వచ్చింది. అందరినీ వాఘా సరిహద్దుకు తెచ్చారు. తాను ఎట్టి పరిస్థితులలోను ఇటు పాకిస్తాన్, అటు భారత్‌కు కూడా వెళ్లనని మారాం చేస్తాడు టేక్‌సింగ్. పోలీసులు తోబా టేక్‌సింగ్‌ను పట్టుకుని సరిహద్దులకు ఈడ్చుకుని వస్తుండగా, అటు పాకిస్తాన్‌కు, భారత్‌కు చెందని ఖాళీ ప్రదేశంలో అటు కొంత, ఇటు కొంత దేహం వచ్చేలా కింద పడిపోతాడు టేక్‌సింగ్. ఇంతకీ టేక్‌సింగ్ అంటే అదే-ఎవరికీ చెందని స్థలం. సిక్కులు, హిందువులు కూడా పాకిస్తాన్‌లోని తమ స్వస్థలాలను వదులుకుని వచ్చినందుకు తీవ్రంగా కలత చెందారు. అమృతసర్ పాకిస్తాన్‌కు చెందకుండా భారత్‌లో అంతర్భాగమైనందుకు తీవ్రంగా దుఃఖించిన ఒక హిందూ న్యాయవాది కూడా ఉన్నాడు. అయితే తను సృష్టించిన పాత్రకు దక్కిన అదృష్టం మంటోకి దక్కలేదు. బొంబాయి సినీరంగం నుంచి పాకిస్తాన్ వెళ్లిన మంటో భగ్నహృదయంతో అక్కడే కన్నుమూశాడు. ★



# విభజన జ్వాలల్లో 'ఆమె' దేహం

దేశ విభజన ఘటనల విశ్లేషణలో మహిళావాద గళం అమృతా ప్రీతమ్. ఆ దృష్టితోనే రాసిన నవల పింజర్. దేశ విభజన మానవతకు చేసిన అపార ద్రోహం గురించి చెప్పే ప్రముఖ కవిత– 'అజ్జ్ అఖాన్ వారిస్ షా ను' (ఈరోజు నేను వారిస్ షాను అడుగుతున్నాను). సజీవంగా ఉన్నవారు ఎవరికైనా ఆనాటి అత్యాచారాలను అక్షరబద్ధం కూడా చేయలేరు అంటారామె. కాబట్టే 250 ఏళ్ల క్రితం అజరామర విషాదాంత ప్రేమకావ్యం 'హీర్–రాంఝ్' రాసిన సూఫీ కవి సయ్యద్ వారిస్ షాను సమాధి లేచి వచ్చి ఆ కావ్యానికి కొత్త పుటను చేర్చవలసిందని ఆమె అభ్యర్థించారు. హీర్ అనే పంజాబీ ఆడపడుచు కన్నీటి గాథను వివరించిన కవివి కాబట్టి, ఇవాళ విలపిస్తున్న మిలియన్‌ల పంజాబీ కూతుళ్లు నీవిచ్చే సాంత్వన కోసం చూస్తున్నారు అంటారు ప్రీతమ్. విభజన విషాదం తీవ్రతను ఆవిష్కరించేందుకు ఆమె పాఠకులను నిశ్చేష్టులను చేసే ఉపమానాలు వాడారు. చీనాబ్ నది నెత్తుటి మయమై, నాటి హింసలో చనిపోయినవారి శవాలతో నిండి ఉందంటారామె. ప్రధానంగా స్త్రీకి పట్టిన దుర్గత పట్ల ఆమె విలపించారు. పంజాబ్ శ్మశానాలలో రక్తం ఊరుతున్నదని అన్నారామె. 'ది రెవెన్యూ స్టాంప్' పేరుతో ప్రీతమ్ తన జ్ఞాపకాలను అక్షరబద్ధం చేశారు. లాహోర్‌లోని ఇంట్లో తన ఇద్దరు పిల్లలతో ఒక దీర్ఘరాత్రి గడిపి, కట్టుబట్టలతో, ఒంటి మీద ఒక శాలువతో ఎలా భారత్‌కు వచ్చినది ఆమె నమోదు చేశారు. మొదట డెహ్రాడూన్‌లో ఉన్న వారి కుటుంబం తరువాత ఢిల్లీ వచ్చింది. అలా రైలులో వచ్చినప్పుడు ఎముకలు కొరికే ఆ చలి నిండా శోకం వినిపించిదని, తను తెచ్చిన ఒక్క శాలువనే రెండు ముక్కలు చేసి పిల్లలకు కప్పానని ఆమె చెప్పారు. ఇలాంటి విషాదమే ప్రతి శరణార్థి ఎదుర్కొన్నది.



అమృతా ప్రీతమ్

అమృతా ప్రీతమ్ విశిష్ట రచన పింజర్ (అస్థిపంజరం). ఆమె 30వ ఏట, 1950లో రాశారు. భారతీయ సాహిత్యంలో వెలువడిన అపురూప రచనగా దీనికి గౌరవం ఉంది. 2009లో కుష్వంత్ సింగ్ ఆంగ్లంలోకి అనువదించారు. 1947 విభజన సమయానికి భారతీయ సమాజం రూపురేఖలను ఆమె నవలలో వివరించారు. నిజానికి స్వీయానుభవాలనే రచయిత్రి పొందు పరిచారని అనాలి.



పింజర్ పంజాబీ భాషాపదం. అర్థం అస్థిపంజరం. రక్తమాంసాలు, జీవం పోయిన పరిస్థితిని సంకేతిస్తూ రచయిత్రి స్త్రీలు అస్థిపంజరాల వలె మిగిలారని చెప్పదలిచారు. పూరో అనే హిందూ బాలిక చుట్టూ ఇతివృత్తం నడుస్తుంది. అమృత్‌సర్‌లో నివాసం ఉంటున్న ఆ కుటుంబంలో పూరో, గర్భవతి అయిన ఆమె తల్లి, తండ్రి, సోదరుడు త్రిలోక్, చెల్లెలు రజ్జో ఉంటారు. పూరోకు సంబంధాలు చూడడానికి చట్టోవాని అనే గ్రామం వెళుతుంది ఆ కుటుంబం. రత్తోవాల్‌లో ఉండే రాంచంద్‌తో పూరో వివాహం నిశ్చయమవుతుంది. అదే సమయంలో సంప్రదాయం ప్రకారం పూరో సోదరునికి రాంచంద్ చెల్లెలిని ఇచ్చి వివాహం చేయడానికి కూడా నిర్ణయించుకుంటారు. రాంచంద్‌తో తన వివాహం గురించి కలలు కంటున్న పూరోను అదే ప్రాంతానికి చెందిన రషీద్ అపహరించాడు. పూరోను రషీద్ రహస్యంగా ప్రేమిస్తున్నప్పటికీ, అపహరించడానికి ఒక కారణం చెబుతారు. కొన్ని తరాలకు పూర్వం పూరో కుటుంబం నుంచి రషీద్ పూర్వికులు అప్పు తీసుకున్నారు. అది కట్టకపోవడంతో వారి ఆస్తులను తీసుకోవడమే కాకుండా, ఒక స్త్రీని పూరో పూర్వికుడు అపహరించాడు. అందుకు విభజన ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రతీకారం తీసుకున్నాడు రషీద్. ఈ పని చేయడానికి రషీద్ కుటుంబ పెద్దలు ఖురాన్ మీద ప్రమాణం చేయించారు. అయితే పూరో రషీద్ ఇంటి నుంచి తప్పించుకుని తన ఇంటికి వస్తుంది. పూరో తల్లిదండ్రులు ఆమెను నిరాకరించడమే కాకుండా, మళ్లీ రషీద్ ఇంటికే వెళ్లమని, లేదంటే తమ మీద ముస్లింలు దాడి చేసి చంపుతారని కూడా చెబుతారు. దీనితో పూరో వెనక్కి వెళ్లిపోతుంది. పూరో పేరును హమీదా అని మార్చి, ఇద్దరిని సక్కర్ అనే ఊరు పంపేస్తారు. ఆమె గర్భవతి అయినా అది నిలవదు. కారణం జరిగిన పరిణామాలు ఆమె మానసిక స్థితి మీద తెచ్చిన ఒత్తిడి. తరువాత మతి స్థిమితం లేని ఒక స్త్రీ లైంగిక అత్యాచారంతో కన్న బిడ్డను హమీదా పెంచుతుంది. ఈ రెండు స్త్రీ పాత్రలను బట్టి ఒకటి అర్థమవుతుంది. అవతలి మతం వారి నైతిక స్థైర్యం దెబ్బ తీయడానికైనా, తమ పశువాంఛను తీర్చుకోవాలన్నా కూడా స్త్రీ దేహమే కావాలి. అందుకే ఆమె దేహం అస్థిపంజరంలా మారిందంటారు రచయిత్రి.

దేశ విభజన ప్రకటన వెలువడింది. అటు రత్తోవాల్‌లోను, ఇటు సక్కర్‌లోను కూడా ముస్లింలు హిందువుల ఇళ్లను ధ్వంసం చేశారు. రజ్జో తన సోదరుడితో కలసి అమృత్‌సర్ వెళుతుంది. లాజో, రాంచంద్ ఘర్షణలలో చిక్కుకున్నారు. భారత్‌కు వెళుతుంటే లాజోను ముస్లింలు అపహరించారు. రాంచంద్ పూరోను కలుసుకుని తన సోదరి లాజో ఆచూకీ తెలియచేయమని కోరతాడు. రత్తోవాల్‌లో సేల్స్‌గర్ల్ వేషంలో తిరిగిన పూరోకు లాజో అచూకి దొరికింది. రషీద్ సహకారంతోనే ఆమెను పూరోయే రక్షిస్తుంది. రాంచంద్‌ను వివాహం చేసుకోవలసిందని అతడి తండ్రి పూరోను కోరినా నిరాకరించి రషీద్‌తోనే కాపురం చేయడానికి మొగ్గు చూపుతుంది. ★



# విభజన

*అప్పగించిన బాధ్యత కోసం వచ్చినప్పుడయినా*
*అతడు పక్షపాతబుద్ధి లేనివాడే!*
*మతావేశంతో పెచ్చురిల్లిన రెండు వర్గాల ప్రజల మధ్య, సరిపడని దైవాలూ,*
*వేర్వేరు ఆహారపు అలవాట్లూ ఉన్న వారికి విభజించి ఇవ్వడానికి*
*ఏనాడూ ఈ నేలను చూడని అతడిని రప్పించారు*
*పునరాలోచనలకీ, హేతుబద్ధ చర్చలకీ సమయం లేదనీ, ఇప్పటికే ఆలస్యమైందనీ*
*లండన్‌లోనే అతడికి పాఠం చెప్పి పంపారు.*
*ఇప్పుడు ఉన్న పరిష్కారం విభజన ఒక్కటే*
*తాను రాసిన లేఖ మేరకే నీ పని చూడాలని వైస్రాయ్ అనుకుంటాడు*
*అతడితో సాంగత్యం గురించి నువ్వు తక్కువగా ఆశించడమే మంచిది*
*అందుకే నీకు వేరొక బస కోసం ఏర్పాటు చేశాం*
*సంప్రతించడానికి నీకు నలుగురిని–*
*ఇద్దరు ముస్లింలు, ఇద్దరు హిందువులు– న్యాయమూర్తులుగా ఇవ్వగలం*
*తుది నిర్ణయం మాత్రం నీదే అయి ఉండాలి*
*హంతకులను పూదోటలకు దూరంగా ఉంచేందుకు*
*రేయింబవళ్లు పోలీసు పహారా ఉండే భవంతిలో నోరెత్తవద్దు*
*లక్షలాది ప్రజల నుదిటిరాతను నిర్ధారించే ఆ బాధ్యతను*
*పూర్తిచేయడానికి అతడి మీద పని భారం మోపారు*
*కానీ...అతడికి ఇచ్చిన దేశపటాలు కాలం చెల్లినవి*
*జనాభా లెక్కలు నిర్ద్వంద్వంగా తప్పుడువే*
*వాటిని తనిఖీ చేసుకునే సమయం కూడా వారికి లేకపోయే!*
*ఘర్షణలు జరుగుతున్న ప్రదేశాలు చూడడానికీ సమయం లేదాయే!*
*భగభగలాడే వేడి వాతావరణం*
*దీనికి తోడు విరేచనాల బాధ అతడిని నిలవనీయడం లేదు*
*అయినా అతడు ఏడు వారాలలో చేసేశాడు, సరిహద్దులు తేలిపోయాయి*
*మంచికో చెడుకో ఒక ఖండం చీలిపోయింది*
*తరువాతి రోజే అతడు ఇంగ్లండ్ ఓడెక్కాడు*
*ఒక కేసు విషయంలో మంచి న్యాయవాది పాటించినట్టు*
*అన్నీ తక్షణం మరచిపోయే చోటు అదే అతడికి*
*అతడు మళ్లీ రానేరాడు.*
*కానీ అతడు క్లబ్‌లో తన భయమేమిటో చెప్పాడు*
*తనను ఎవరైనా చంపేస్తారని!*


డబ్ల్యు హెచ్ ఎడెన్

**భా**రత స్వాతంత్ర్యోద్యమం గురించి మనం రాసుకున్న చరిత్ర పుస్తకాలలో దుర్భిణి వేసి చూస్తే తప్ప కనిపించని పేరు సర్ సిరిల్ రాడ్‌క్లిఫ్. భారత్–పాకిస్తాన్ విభజన పథకానికి ఓ తొమ్మిది మంది తలాడిస్తే, హింసతో రగిలిపోతున్న ఇరు దేశాల మధ్య విభజన రేఖను గీసే పనిని తానొక్కడే ఐదువారాలలో ఆదరాబాదరా చేసేసి ఇంగ్లండ్ ఉడాయించిన ఘనుడు. అది విభజన రేఖ కాదు. రెండు దేశాల మధ్య ఏడున్నర దశాబ్దాల తరువాత కూడా తడి ఆరని రక్తరేఖగానే మిగిలి పోయింది. ఇతడి చేయించిన ఆ మహాద్రోహాన్ని, దాని నేపథ్యాన్ని కవిత రూపంలో ఆవిష్కరించాడు, అమెరికా కవి డబ్ల్యు హెచ్ ఎడెన్.

బ్రిటిష్ బారిస్టర్ సిరిల్ రాడ్‌క్లిఫ్ జూలై 8,1947న భారతదేశానికి వచ్చాడు. అతడు భారత్‌ను చూడడం అదే మొదటిసారి. పని– భారత్, పాకిస్తాన్‌ల మధ్య విభజన రేఖ గీయడం. ఆ క్లిష్టమైన పని పూర్తి చేయడానికి అతడికి మిగిలిన సమయం కేవలం ఐదువారాలు. పంజాబ్, బెంగాల్ ప్రాంతాల విభజన కోసం రెండు సంఘాలను నియమించారు. అవి అతడి కిందనే పనిచేశాయి. ఈ సంఘాలలో ఇద్దరేసి ముస్లింలు, ఇద్దరేసి ముస్లిమేతరులు ఉన్నారు. ఇంతకీ సిరిల్ తన విభజన నివేదికను ఆగస్ట్ 17, 1947న అందించాడు. ఈ తాత్సారమే లక్షల మందిని బలిగొన్నది. ఇంకొన్ని లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. అంతిమంగా అతడు చేసిన దానికి అతడికే సిగ్గనిపించి ఉండాలి. అతడి కాగితాలను అతడే తగలబెట్టాడు. విభజన రేఖ పనికి ప్రభుత్వం ఇవ్వదలచిన రూ.40,000 నిరాకరించాడు. మళ్లీ భారత్‌లో అడుగు పెట్టలేదు.

సరిహద్దు రేఖను గీసే పనిలో ఉండగా అతడి మీద అన్ని వర్గాల నుంచి గట్టి ఒత్తిడే ఉంది. మరొక పక్క దారుణమైన మత ఘర్షణలు, ఉద్రిక్తత. ఇచ్చిన

# ఇదీ ఆ 'రేఖ' రహస్యం



దేశ పటాలు కాలదోషం పట్టినవి. అందించిన జనాభా లెక్కలు కూడా పాతవే. దీనికి తోడు ఆఖరి వైస్రాయ్ మౌంట్‌బాటన్ వేధింపులు. ఒకటే ప్రశ్న! సిరిల్ అంత నిర్దయగా ఎందుకు వ్యవహరించాడు? అది పక్షపాతమా? భారత్ గురించి అతడికి ఎలాంటి పరిజ్ఞానం లేదా? కాకుంటే ఈ దేశం, ఇక్కడి పరిస్థితులు గురించి అతడికి చెప్పలేదా? ఈ ప్రశ్నలతోనే ఎడెన్ ఈ కవిత రాశాడు. 1966లో రాసిన ఈ కవితను, 1969లో ఆయన వెలువరించిన సంకలనంలో చేర్చారు.

'పార్టిషన్' కవిత తొలి పంక్తి రాడ్‌క్లిఫ్ భారత్‌కు వచ్చేనాటికి పక్షపాత రహితంగానే ఉన్నాడు అని. అదెలా అంటే, భారత్ గురించి అతడి బుర్రలో కనీస కల్పన కూడా లేదు. అతడికి భారత్ సంస్కృతీ



సిరిల్ రాడ్‌క్లిఫ్

సంప్రదాయాలు, అప్పటికి స్వైర విహారం చేస్తున్న మత ఉద్రిక్తతలు కాస్త కూడా తెలియవు. జీవితంలో ఏనాడూ భారత్‌ను చూసి ఎరుగని రాడ్‌క్లిఫ్‌ను దేశ విభజనకు పిలిచారు. ఆహార విహారాలు, దైవారాధన వేర్వేరుగా ఉన్న, మతోద్రిక్తతతో ఉన్న రెండు వర్గాల మధ్య విభజన ఇది అనుకున్నాడాయన. పరస్పరం చర్చించుకోవడానికి సమయం లేదు, హేతుబద్ధమైన చర్చలకీ తావు లేదని అతడిని ఇంగ్లండ్ నుంచి పంపిస్తూ చెప్పిన మాటలు. అంటే విభజన గురించి అప్పటికే నిర్ణయం తీసేసుకున్నారు. నీవు పూర్తి చేయవలసినది అందుకు సంబంధించిన లాంఛనాలు మాత్రమేనని కూడా చెప్పారు. రెండు వర్గాలు కూడా సయోధ్యకు రాలేవు. పరిష్కారం విభజన మీద ఆధారపడి ఉంది. ఆ ప్రకారమే ఈ ఇంగ్లండ్ మేధావి కూడా విభజనను ఆపడానికి ఎలాంటి అవకాశాలు లేవనే స్థిర నిశ్చయానికి వచ్చాడు. రాడ్‌క్లిఫ్‌కు మౌంట్ బాటన్ రాసిన ఉత్తరం గురించి ఇందులో కవి ప్రస్తావించాడు. దొరికిన సాక్ష్యాధారాలను బట్టి విభజన వంటి చరిత్రాత్మక బాధ్యతను అప్పగించి నప్పటికి రాడ్‌క్లిఫ్‌ను కలుసుకోవడానికి మౌంట్ బాటన్ ఇష్టపడలేదు. రాడ్‌క్లిఫ్‌కు సహకరించడానికి రెండు సంఘాలను ఏర్పాటు చేశారు. అందులో ఇద్దరి వంతున హిందువులు, ముస్లింలు సభ్యులు. అయితే తుది నిర్ణయం మాత్రం రాడ్‌క్లిఫ్ చేతిలోనే ఉంటుంది.

కవిత చివరలో చెప్పిన అంశాలు ఇవి: రాడ్‌క్లిఫ్‌ను పెద్ద భవంతిలో ఏకాంతంగా ఉంచారు. బయట పోలీస్ పహారా. అటు వర్గం లేదా ఇటు వర్గం నుంచి ఛాందస మతవాదులు రాడ్‌క్లిఫ్‌ను చంపుతారని పోలీసులు భయం. విభజన రేఖను గీసిన తీరును కూడా ఎడెన్ విమర్శించాడు. భారత్ వేడి వాతావరణంతో అతడు విరేచనాల బారిన పడి పాయఖానాలోనే ఎక్కువ గడిపాడు. రాడ్‌క్లిఫ్‌కు ఇచ్చిన దేశపటాలు కాలం చెల్లినవి. జనాభా లెక్కలూ తప్పుల తడకలే. వీటిని తనిఖీ చేసుకునే సమయం కూడా అతడికి లేకపోయిందన్నదే ఎడెన్ నిరసన. కాబట్టి రాడ్‌క్లిఫ్ తప్పుడు మ్యాప్‌లు, జనాభా లెక్కలతో మిలియన్‌ల ప్రజల తలరాతను నిర్దేశించాడు. చివరి పంక్తులలో రాడ్‌క్లిఫ్‌ను ఇంకాస్త గట్టిగా విమర్శించాడు ఎడెన్. రాడ్‌క్లిఫ్ వెంటనే స్వదేశం వెళ్లిపోయి, వృత్తి నైపుణ్యం మెండుగా ఉన్న న్యాయవాదిలాగే ఈ కేసును కూడా మరచిపోయాడు. తన రోజువారీ జీవితంలో పడిపోయాడు. ఇక తానెప్పుడూ భారత్‌లో అడుగు పెట్టనని క్లబ్ మిత్రులతో చెప్పాడు. క్లబ్‌లోనే చెప్పినదానిని బట్టి తనను ఎవరైనా కాల్చే ప్రమాదం ఉందని చెప్పాడు. చాలా సరళమైన భాషలో భారత్, పాక్ విభజనలోని అసంబద్ధతని ఎడెన్ కవిత రూపంలో ఆవిష్కరించాడు. ఇవన్నీ గమనించిన తరువాత రావలసిన ప్రశ్న–విభజన నేపథ్యాన్ని మనం సరిగానే అధ్యయనం చేశామా? ★

## 'డ్రాయింగ్ ది లైన్'



హోవార్డ్ బెంటన్


సిరిల్ రాడ్‌క్లిఫ్ కేంద్ర బిందువుగా ఉండే విభజన రేఖ ఘట్టం ఆధారంగా 'డ్రాయింగ్ ది లైన్' పేరుతో బ్రిటిష్ రచయిత హొవార్డ్ బెంటన్ నాటకం రాశారు. హొవార్డ్ డేవిస్ దర్శకత్వం వహించారు. లండన్‌లోని హ్యాంప్‌స్టెడ్ థియేటర్‌లో రెండుసార్లు (డిసెంబర్ 3,2013; జనవరి 11,2014) ప్రదర్శించారు. మొదట ఈ నాటకాన్ని ప్రదర్శించినప్పుడు అన్ని టిక్కెట్లు అమ్ముడు పోయాయి. తరువాత 80 దేశాల వాళ్లు 'ది గార్డియన్' వెబ్ సిరీస్ ద్వారా చూశారు. రాడ్‌క్లిఫ్, పంజాబ్ సరిహద్దు కమిషన్ నేపథ్యంతో ఈ నాటకం రచించారు. ఆ రేఖకే రాడ్‌క్లిఫ్ పేరు పెట్టారు. రాడ్‌క్లిఫ్ నిరాశతోనే స్వదేశానికి తిరిగి వెళ్లాడని నాటకం చెబుతుంది. భారత్ అంటే ఏమిటో తెలియక, గణాంకాలు తెలియక ఏ పనీ చేయలేక నిరాశవహుడయ్యాడు అంటుందీ రచన. నాటకం గురించి రచయిత బెంటన్ కొన్ని విషయాలు చెప్పాడు. అంటే రాడ్‌క్లిఫ్ గురించే. భారత్‌లో ఇచ్చిన బంగ్లాలో అతడు మనశ్శాంతి లేకుండా గడిపిన సంగతి, విభజన పనిలో సహాయం అందించే పేరుతో సేకరించిన కాగితాలను ఇంగ్లండ్‌కు తీసుకువెళ్లి కాల్చేయడం, డబ్బు నిరాకరించడం గురించి చెప్పాడు రచయిత. రాడ్‌క్లిఫ్ పాత్రలో టామ్ బియర్డ్ నటించాడు. ఇంకా పాల్ బజ్లే (జిన్నా), తన్వీర్ ఘని (గాంధీ), సిలాస్ కార్సన్ (నెహ్రూ), ఆండ్రూ హావిల్ (మౌంట్‌బాటన్), లూసీ బ్లాక్ (ఎడ్వినా మౌంట్‌బాటన్), జాన్ మెకే (అట్లీ) ప్రధాన పాత్రలలో నటించారు. ఈ ఇతివృత్తంలో నాటకీయతకు ఎక్కువ అవకాశం ఇచ్చే ఘట్టాలు ఉన్నాయంటారు విమర్శకులు. వైస్రాయ్ మౌంట్‌బాటన్‌కు విభజన రేఖ గీయడానికి వచ్చిన రాడ్‌క్లిఫ్‌తో మాటామంతీ ఇష్టం ఉండదు. రాడ్‌క్లిఫ్ ఎవరినైతే పలకరించాలని అనుకున్నాడో, ఆ గాంధీజీకి విభజన అంటే ఇష్టం లేదు. ఇతివృత్తం భారత చరిత్రలోనిదే అయినా, అంతర్జాతీయ వీక్షకుల కోసం దర్శకుడు ఒక అంశాన్ని జోడించానని చెప్పుకున్నాడు. అదే– ఎడ్వినా మౌంట్‌బాటన్, నెహ్రూల ముద్దూముచ్చట. ★

# 'పెషావర్ ఎక్స్‌ప్రెస్' చూపిన నెత్తుటి బాట

కిషన్‌చందర్ రాసిన 'పెషావర్ ఎక్స్‌ప్రెస్' కథకు పెద్ద ప్రాచుర్యం లభించలేదు. నిజానికి సాహిత్యంలో ఇదొక ప్రయోగం. శరణార్థులను చేర్చిన రైలింజనే ఆ నాటి దీనగాథలను వ్యాఖ్యానించడం ఇందులో ప్రత్యేకత. కథలోని ఈ శైలే ఆ ప్రత్యేకతను తెచ్చి పెట్టింది. మనిషి చేసిన విధ్వంసం, మత కల్లోలాల నేపథ్యంలో మనిషిలో పోటెత్తిన మతావేశం, పాశవికత పాతకులను నివ్వెరపరుస్తాయి. పాకిస్తాన్‌లోని పెషావర్ నుంచి వందలాది మంది శరణార్థులతో భారత్‌కు బయలుదేరిన ఎక్స్‌ప్రెస్ రైలు అది. ప్రతి బోగీ బలూచ్ గార్డుల పహారాలో ఉంచారు. ఇన్నాళ్లూ తమ మాతృభూమిగా భావించిన నేలకు అంతిమ వీడ్కోలు చెప్పవలసి రావడం ప్రయాణికులందరికీ దుర్లభమైపోయిందని చెబుతుంది రైలింజన్. ఆపై పెషావర్ నుంచి తక్షశిల మీదుగా బొంబాయి చేరిన క్రమంలో వరసగా వజీరాబాద్, లాహోర్, అమృత్‌సర్, జల్లుందు, అంబాలా వంటి పట్టణాలలో శరణార్థులు పడిన నరకయాతన, జరిగిన సామూహిక హత్యలు, లైంగిక అత్యాచారాలు, అపహరణోదంతాలు గురించి రైలింజన్ చెబుతుంది. అంటే ఆ సమయంలో హింసతో అట్టుడికినట్టు ఉడికిన భారత భూగాన్ని ఒక క్రమంలో కిషన్‌చందర్ మనకు వివరించారు. అవన్నీ మనసును కలచివేస్తాయి. రైలును ఎక్కడ బడితే అక్కడ ఆపి ఉన్మాదులు దోచుకునేవారు. అపహరణలకు, హత్యలకు పాల్పడేవారు. చిత్రంగా రక్షణ కోసం ఉన్న బలూచ్ గార్డులే హిందువులను ఆ మూకలకు అప్పగించేవారు. ఆ మూకలు వారిని ఒకరి తరువాత ఒకరిని చంపి పోయేవి. దారంతా శరణార్థులు దారుణమైన, దుర్మార్గమైన, మానవత్వం తలదించేకునేటట్టు చేసే సన్నివేశాలను చూడవలసి వస్తుంది. అందులో– ఒక రైల్వేస్టేషన్‌లో స్త్రీలను వివస్త్రలను చేసి ఊరేగించే సన్నివేశం ఒకటి. చిన్న పిల్లలు, యువతులు, వృద్ధురాండ్ర వరకు అన్ని వయసుల వారిని వివస్త్రలను చేసి ప్రయాణికులు వేచి ఉండే గదిలో నగ్నంగానే కూర్చోబెడతారు. ఒక చిన్న బాలుడు తన తల్లిని ఆ స్థితిలో చూసి అడుగుతాడు, 'అమ్మా, ఏమిటి ఇలా కూర్చున్నావు' అని. ఒక సామూహిక రాక్షస మనస్తత్వంతో పురుషులు ఎంత నీచానికి దిగజారిపోయారో చూపుతారు రచయిత. ఇందులో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములే. ఒక బోగీలో కాలేజీ విద్యార్థిని సోషలిజం, థియరీ అండ్ ప్రాక్టీస్ అన్న పుస్తకం చదువుతూ కూర్చున్న సంగతిని కూడా రైలింజన్ విడిచిపెట్టదు. అంతిమంగా రైలు బొంబాయి చేరింది. అక్కడ ఇంజన్‌ను కడుగుతారు. అప్పుడు అది చెప్పుకునే స్వగతం ప్రత్యేకమైనది. ఇక్కడ నన్ను బాగా శుభ్రం చేశారు. అలాంటి భయానక ప్రయాణం మళ్లీ నేను ఎప్పుడూ చేయను. బంగరు వన్నె కంకులు ఊగుతూ ఉండే గోధుమపొలాల గుండా వెళ్లాలనీ, అటూ ఇటూ పసుపుపూల ఆవాల మొక్కల దుబ్బులు మధ్య ఉండే పట్టాల మీద నుంచి సాగాలనీ అనుకున్నాను. పొలం పనులు చేసుకుంటూ హిందూ ముస్లిం రైతులు సంప్రదాయక పంజాబీ ప్రేమగీతాలు కలసి పాడుకుంటూ ఉంటే వినాలని కోరుకున్నాను. నేనొక ప్రాణం లేని రైలింజన్‌నే కావచ్చు. అయినా మత విద్వేషం ఒలికించిన రక్తం నింపుకుని ప్రయాణించాలని అనుకోలేదు. నేను క్షామపీడిత ప్రాంతాలకు ఆహార పదార్థాలను మోసుకు వెళ్లేదాన్ని. బొగ్గును రవాణా చేసేదాన్ని. ఇనుపరజను తీసుకుపోయేదాన్ని. నేను సౌభాగ్యవంతులైన రైతులను, సంతోషంగా ఉండే శ్రామికులను గమ్యాలకు చేరుస్తాను. ఆ క్షణంలో వాళ్లలో హిందువులు, ముస్లింలు అంటూ వేర్వేరుగా ఎవరూ ఉండరు. వాళ్లంతా కేవలం శ్రామికులు. లేదా మనుషులు'. అని ముగించారు కథ. ★





కిషన్‌చందర్

## రక్తకాండకు ఆరంభం

ఇస్లామాబాద్, రావల్పిండి సమీపంగా ఉండే గ్రాండ్ ట్రంక్ రోడ్డు బైపాస్ దగ్గర ఉంటుంది తక్షశిల రైల్వే స్టేషన్. అక్కడి ఖాన్‌పూర్ సరస్సు ఆ ప్రాంతాన్ని మరింత శోభాయమానం చేస్తూ ఉంటుంది. తక్ష అనే హిందూ పురాణపురుషుడి పేరు మీద ఈ పట్టణం ఏర్పడిందంటారు. తక్ష అంటే రాముల వారి సోదరుడు భరతుడి కుమారుడు. ఇదే తక్షశిల కంటోన్మెంట్ జంక్షన్. ఇది బ్రిటిష్ వాళ్ల కాలం నాటిదే. దీనికి ఉన్న అసలైన పేరు, **1947** విభజన నాటి హింసాకాండ ఈ స్టేషన్‌లో మొదలయింది. అది కూడా మొదట హిందువుల మీదే జరిగింది. ఫర్హన్జ్ ఇస్ఫహానీ రచన ప్యూరిఫయింగ్ లాండ్ ఆఫ్ ది ప్యూర్'లో మార్చి **9,1947**న ఇక్కడ హత్యాకాండ జరిగిందని రాశాడు. సిక్కులు, హిందువులతో భారత్‌కు వెళుతున్న రైలును ఈ స్టేషన్‌లో ఆపి **22** మంది సిక్కులు, హిందువులను చంపారు. ఈ హత్యాకాండను ప్రారంభించినవాడి పేరు తాహిర్ సైఫ్.

చాలామంది రచయితలు ఈ స్టేషన్‌లో జరిగిన ఆ హత్యాకాండ గురించి ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రస్తావించారు. అందులో ఒకరు కుష్వంత్ సింగ్. మార్చి **9, 1947** నాటి రాత్రి అదే రైలులో ఆయన కూడా ప్రయాణిస్తున్నారు. బయటపడిన వారిలో ఆయన ఒకరు. మరునాడు లాహోర్‌లో దిగిన తరువాత పేపర్‌లో చూస్తే తక్షశిల మారణకాండ గురించి తెలిసింది. ఆయన కుటుంబం లాహోర్ నుంచి ఢిల్లీ వచ్చింది. ట్రూత్ లవ్ అండ్ ఎ లిటిల్ మాలీస్ అన్న తన జీవిత చరిత్రలో కూడా ఆయన ఈ అనుభవం గురించి రాశారు. ఆ అనుభవాలే ఆయనకు ట్రయిన్ టు పాకిస్తాన్ రచనలో ఉపకరించాయి.

ASVINS
Specialty Hospitals
Care • Cure • Comfort



**Dr. G. Suryanarayana Raju**
**M.S. MCh, FRCS, FUICC**
Chief of Surgical Oncology



**Dr. D Raghunadharao**
**MD, DM, FRCP (London), FACP**
Chief of Medical Oncology

# Asvins Cancer Clinics

**DR. G VIKRAM KUMAR**
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

**DR. BASUDEV POKHREL**
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

**DR. GUNDU NARESH**
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT Specialist

**DR. G V NAGARJUNA REDDY**
MBBS, MS(ENT-PGIMER), FHNS (RCS-LONDON)
Consultant Head and Neck Surgical Oncology

**DR. D. LEELA**
MD, DGO, DNB, FRCOG(UK)
Chief of Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

**DR. RAMANI G.S.V**
MBBS, MS, FMAS
Consultant Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

HAPPY
Independence
DAY






## WE EXPERTISE IN TREATING ALL CANCERS

**WE DO ALL TYPES OF RADICAL AS WELL AS ORGAN SPARING SURGERIES**

CHEMOTHERAPY ● IMMUNOTHERAPY ● TARGETED THERAPY ● HORMONE THERAPY
● BONE MARROW TRANSPLANT ●

Breast Cancer, Oral Cancer, Lung Cancer, Intestinal Cancer, Esophageal & Stomach Cancer, Gynecological Cancer, Lymphoma / Blood Cancer, Bone Cancer / Sarcoma

**6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.**
www.asvinshospitals.com +91-40-2332 3344, +91 94404 45775

సుప్రీం కోర్టు భారత వాస్తవ చరిత్రను గుర్తించింది. 'ప్రాచీన భారతదేశంలో కుల వ్యవస్థే లేదు. ప్రబలంగా అమలులో ఉన్న వర్ణ వ్యవస్థనే కుల వ్యవస్థని తప్పుగా అర్థం చేసుకున్నారు,' అంటూ భగవద్గీత ఆధారంగా రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సంచలన తీర్పును వెలువరించింది. భారత రాజకీయాలలో రిజర్వే షన్ల అంశం అత్యంత సున్నితమైనది. వీటిని అడ్డం పెట్టుకుని రాజకీయపార్టీలు ఓటు బ్యాంకులను తయారు చేసుకున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఇండీ కూటమి తన ప్రచారానికి కేంద్ర బిందువుగా కులాన్ని, రిజర్వేషన్ల అమలుపై అబద్ధపు ప్రచారాన్ని చేసి లబ్ధి పొందిన విషయం మనకు తెలిసిందే. ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు దశాబ్దాలుగా అమలవుతున్నప్పటికీ, భారతదేశంలోని అత్యంత బలహీన వర్గాల బహుముఖీయ అవసరాలను గుర్తిస్తూ రిజర్వేషన్లను మరింత సూక్ష్మంగా అమలుచేసేందుకు సుప్రీం కోర్టు గత గురు వారం ఇచ్చిన తీర్పు సంచలనాత్మ కమైంది. ఆహ్వానించదగినది. ఉత్తరాదిలో కొన్ని నిరసన గొంతుకలు వినిపిస్తున్నా, దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానించడం ముదావహం. ముఖ్యంగా, తెలంగాణ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడైనా తీర్పును ఆహ్వానించి, దీనిని అమలు చేయబోయే తొలి రాష్ట్రం తమదేనని ప్రకటించడం కూడా ప్రగతిశీల చర్యగానే చెప్పుకోవాలి.



# రిజర్వేషన్ల ఉపవర్గీకర


రిజర్వేషన్లను మరింత సమానంగా వర్తింప చేసేందుకు షెడ్యూల్డు కులాలలో ఉప వర్గీకరణకు అనుమతిస్తూ భారత అత్యున్నత న్యాయస్థానం నూతన చట్టబద్ధమైన ప్రమాణాన్ని అమలులోకి తెచ్చింది. ఏడుగురు న్యాయ మూర్తులతో కూడిన ధర్మాసనం 6–1 మెజారిటీతో ఇచ్చిన తీర్పులో ఎస్సి వర్గాలలో సామాజిక న్యాయ అవగాహనను పునర్నిర్వ చిస్తూ, ఈ సమూహంలో కూడా చారిత్రికంగా వస్తున్న అసమానతలను పరిష్కరించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఇది 2004లో ఇ.వి. చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేసులో ఇచ్చిన తీర్పు నుంచి స్పష్టమైన నిష్క్రమణ. ఈ కేసులో కోర్టు ఎస్సీ, ఎస్టీలు ఒక సజాతీయ వర్గమని, దీనిని మరింతగా విభజించలేమంటూ తీర్పు చెప్పింది. దీనికి భిన్నంగా ప్రస్తుతం వచ్చిన తీర్పుతో, అత్యంత అణచివేతకు గురైన వర్గాలకు లబ్ధి చేకూరేలా కోటాలను కేటాయించేందుకు రాష్ట్రాలకు నూతన ద్వారాలను తెరిచింది.

పంజాబ్ ప్రభుత్వం పంజాబ్ షెడ్యూల్డు కాస్ట్ అండ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (రిజర్వేషన్ ఇన్ సర్వీసెస్) యాక్ట్ 2006 ప్రకారం ఉపవర్గీకరణ చేయాలని నిశ్చయించినప్పుడు దానిని పంజాబ్ అండ్ హరియాణ హైకోర్టు కొట్టివేసింది. దానిని సుప్రీం కోర్టులో సవాలు చేసారు. పంజాబ్ ప్రభుత్వం వర్సెస్ దావిందర్ సింగ్ కేసులో ఇచ్చిన ఈ తీర్పుతో పంజాబ్, తమిళనాడులాంటి రాష్ట్రాలలో ఉపవర్గీకరణకు సంబంధించిన చట్టాలను సుప్రీం కోర్టు సమర్థించింది. అది పంజాబ్ షెడ్యూల్డు కాస్ట్ అండ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (రిజర్వేషన్ ఇన్ సర్వీసెస్) యాక్ట్ 2006ను, అరుంతతియార్స్ (స్పెషల్ రిజర్వేషన్ ఆఫ్ సీట్స్ ఇన్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూ షన్స్ అండ్ అపాయింట్‌మెంట్స్ ఆర్ పోస్ట్స్ ఇన్ ది సెర్విసెస్ అండర్ ది స్టేట్ విథిన్ ది రిజర్వేషన్ ఫర్ ది షెడ్యూల్డ్ కాస్ట్స్) యాక్ట్ 2009ని సమర్థించింది. ఈ చట్టం ప్రకారం రాష్ట్రంలో అరుంత తియార్లకు ఎస్సీ రిజర్వేషన్లలో 18శాతాన్ని కేటాయించారు.

ఇరవై ఏళ్ల అనంతరం, రిజర్వేషన్లు హిందూ సమాజంలో తగినంత సామాజిక మార్పును వ్యాప్తి చేసినట్టున్నాయి, అందుకే, న్యాయమూర్తులు బి.ఆర్. గవాయ్, విక్రమ్‌నాథ్, పంకజ్ మిత్తల్, సతీష్ చంద్రశర్మ, మనోజ్ మిశ్రతో కలిసి ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ చంద్రచూడ్ హేతుబద్ధమైన సూత్రం ఆధారంగా ఉపవర్గీకరణ అత్యవసరమని నొక్కి చెప్పారు. ధర్మాసనంలో ఏడవ న్యాయమూర్తి జస్టిస్ బేలా వీరితో విభేదించారు. కాగా, వీరిలో జస్టిస్ గవాయ్ దళితుడు అయినప్పటికీ, ఉపవర్గీకర ణకు అనుకూలంగా తీర్పు చెప్పడాన్ని విశేషంగా చెప్పుకో వాలి. షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల ఉపవర్గీ కరణకు భగవద్గీత హేతువు కావడం విశేషంగా చెప్పుకోవల సిన విషయం.

**సుప్రీం కోర్టుపై భగవద్గీత ప్రభావం**

మార్గదర్శనం కోసం అత్యున్నత న్యాయస్థానం సర్వ శాస్త్ర సారమైన భగవద్గీత సూత్రాలను ఆవాహనం చేసింది. తద్వారా షెడ్యూల్డు కులాలలో ఉపవర్గీకరణకు మార్గాన్ని సుగమం చేసింది. గీతలో బోధించిన ధర్మ, కర్మ సూత్రాలను నొక్కి చెప్తూ, ప్రాచీన హిందూ సమాజం జన్మ ఆధారితమైనది కాదని కూడా పట్టి చూపింది. వ్యక్తి చేసే కర్మలు వారి వర్ణాన్ని నిర్ణయించాయని, కనుక రిజర్వేషన్ లాభాలను ముఠా కట్టినట్టు ఉపయోగించుకోవడాన్ని నిరోధించడం కోసం భారత రాజ్యాంగం హేతుబద్ధ మైన దృష్టితో దానిని చూడాలని ధర్మాసనం అభిప్రాయపడడం సానుకూల విషయం. భగవద్గీతను మార్గదర్శకంగా చేసుకొని చెప్పిన ఈ తీర్పు నిజమైన సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించవలసిన, చారిత్రిక అసమానతలను పరిష్కరించవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. మరింత సమానమైన, న్యాయమైన సమాజాన్ని సృష్టించేందుకు ఆధునిక న్యాయపరమైన చట్రాలను, ప్రాచీన జ్ఞానంతో సమలేఖనం చేసింది.



ఇష్టపడరని ధర్మాసనం ఎత్తి చూపింది. దీనితో పాటుగా ఎస్సీ/ఎస్టీ వర్గాలలో అణచివేతకు గురయ్యే సమూహాలకు చెందిన విద్యార్థుల అధిక స్కూల్ డ్రాపౌట్ రేటును కూడా కోర్టు ఉదాహరణగా చూపింది. తద్వారా, ఎవరినైతే రిజర్వేషన్ల ద్వారా ఉద్ధరించవలసి ఉందో వారికి ప్రస్తుత వ్యవస్థలో ఆ ప్రయోజనాలు అందడం లేదని కూడా సూచించింది.

వివరణాత్మకంగా ఈ తీర్పును అర్థం చేసుకుందాం–

**ఇ.వి. చిన్నతయ్య తీర్పు రద్దు**

సుప్రీం కోర్టు 2004లో ఎస్సీల ఉపవర్గీకరణ చేయడానికి అనుమతి లేదంటూ ఇచ్చిన ఇ.వి. చిన్నయ్య తీర్పును తల్లకిందలు చేసింది. దీనిని తోసిపుచ్చడమన్నది షెడ్యూల్డ్ కులాలలో సామాజిక అసమానత గురించి మరింత సూక్ష్మంగా అర్థం చేసుకోవడానికి అత్యున్నత న్యాయస్థానం అనుసరిస్తున్న విధానంలో గణనీయమైన మార్పును సూచిస్తుంది.

**రాజ్యాంగానికి అనుగుణంగానే**

ఎస్సీ/ఎస్టీలలో ఈ ఉపవర్గీకరణ అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు) లేదా ఆర్టికల్ 341 (షెడ్యూల్డు కులాల గుర్తింపును

# ణ: సమాజ హితం కోరే తీర్పు

**ఎస్సీ సమాజంలో అసమానతల గుర్తింపు**

ఎస్సీ సమాజంలోనే కొనసాగుతున్న నిరంతర అసమానతలను కోర్టు తీర్పు గుర్తించింది. ఇందులో బలహీనవర్గాలు తమకు అందవలసిన న్యాయమైన ప్రయోజనాలు అందేలా చూడడం ఈ తీర్పు లక్ష్యం. 'ధర్మం' అనే కోణం నుంచి చూసిన సుప్రీం కోర్టు ఆధునిక పాలనకు సనాతన, కాలాతీత భగవద్గీత బోధనలను అనువర్తింపచేసింది. కనుకనే, హిందూ భావజాలం ద్వారా చారిత్రిక అన్యాయాలను పరిష్కరించి, నిజమైన సామాజిక సమానతను ప్రోత్సహించాలని నిర్ణయించింది.

ఈ నిర్ణయానికి సహజంగానే రాజకీయ, సామాజిక వర్గాల నుంచి వ్యతిరేక, అనుకూల ప్రతిస్పందనలను వచ్చాయి. కొన్ని పార్టీలు, వ్యక్తులు ఈ తీర్పును చారిత్రిక అసమతుల్యతలను సరిదిద్దడంలో ముఖ్య అడుగుగా చూసి ప్రశంసించారు. వీరి ప్రకారం ఈ ఉపవర్గీకరణ అనేది ఎస్సీ/ఎస్టీ సమాజంలో అత్యంత అణచివేతకు గురైన వర్గాలకు రిజర్వేషన్ ప్రయోజనాలు చేరేందుకు ఉపకరిస్తుంది.

కాగా, ఈ తీర్పు రిజర్వేషన్లకు వ్యతిరేకమైందంటూ కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ/ఎస్టీలలో ఏ కులాన్ని క్రీమీ లేయర్‌గా నిర్ణయించి, మినహాయించాలన్న అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే ఈ తీర్పు అప్పగించింది, తద్వారా రిజర్వేషన్ ప్రయోజనాలను పొందుతున్న సంపన్నులైన ఎస్సీ/ఎస్టీలను మినహాయించేందుకు హేతువును ఆ రాష్ట్రంలో ఉన్న క్షేత్ర స్థాయి పరిస్థితులను బట్టి ప్రభుత్వాలు నిర్ణయిస్తాయి. ఈ పరిస్థితిని ఒక రైలులో జనరల్ కంపార్ట్‌మెంటులో ముందు ఎక్కిన ప్యాసెంజర్లు ఇతరులను ఎక్కనివ్వకుండా అడ్డుకుంటారో అలాంటిదని పోల్చారు జస్టిస్ గవాయ్. దానితో పాటుగా, ఒక ఎస్‌సి ఐఎఎస్, ఐపిఎస్ అధికారి కుమారుడిని, గ్రామపంచాయతీ బడిలో చదువుకుంటున్న బాలుడిని ఒకే గాటన కట్టలేమంటూ వ్యాఖ్యానించడంలో వాస్తవం లేదని ఎవరైనా అనగలమా?

**కులతత్వాన్ని పెంచి పోషించింది - జస్టిస్ మిత్తల్**

రిజర్వేషన్ విధాన అమలు అన్నది దేశంలో కులతత్వాన్ని పెంచిందని జస్టిస్ పంకజ్ మిత్తల్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు, వెనుకబడిన వర్గాల ఉద్ధరణకు మరింత సమర్థవంతమైన చర్యలు అవసరమని ఆయన సూచించారు. ఎస్సీ/ఎస్టీ అనేది ఒకేవర్గం కాదని, వీరిలోని కొన్ని కులాల వారితో ఇతరులు సహపంక్తి భోజనం చేయడానికి కూడా శాసించే)ను ఉల్లంఘించడంలేదని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 341 కేవలం ఎస్సీలను గుర్తిస్తుంది తప్ప నిజమైన అవసరాల ఆధారంగా మరింత వర్గీకరణను నిరోధించదని మెజారిటీ అభిప్రాయం నొక్కి చెప్పింది.

**అనుభవాత్మక సమర్థన అవసరం**

ఎస్సీలలో నిర్దిష్ట ఉపకులాల ప్రాతినిధ్యంలో లోటుపాట్లు ఉన్నాయని చూపే నిర్దిష్టమైన అనుభవాత్మక డాటా ఆధారంగా మాత్రమే రాష్ట్రాలు తమ ఉపవర్గీకరణను సమర్థించుకోవలసి ఉంటుంది. ఇటువంటి చర్యలు రాజకీయ ప్రయోజనం లేదా ఏకపక్ష నిర్ణయాల కంటే వాస్తవ అసమానతలపై ఆధారపడి ఉన్నాయని నిర్ధారించేందుకు తోడ్పడతాయి.

**రాష్ట్రాల చర్యలపై పరిమితులు**

ఉపవర్గీకరణను అనుమతించేటప్పుడు నూటికి నూరు శాతం రిజర్వేషన్లనూ ఒకే ఉపకులానికి రాష్ట్రాలు కేటాయించరాదని, ఉపవర్గీకరణను అనుమతిస్తూనే సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. సమతుల్యతను నిర్వహిస్తూ, ఎస్సీ వర్గంలో అర్హమైన ఇతర సమూహాలను మినహాయించకుండా నిరోధించేందుకు ఈ నియమాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు.



### న్యాయ సమీక్ష - పర్యవేక్షణ

ఎస్సీలలో ఉపవర్గీకరణ చేయాలన్న రాష్ట్రాల నిర్ణయం న్యాయ సమీక్షకు లోబడి ఉంటుంది. ఈ పర్యవేక్షణ అన్నది ఈ ప్రక్రియ పారదర్శకంగా సాగేలా, రాష్ట్రాలు రాజ్యాంగం నిర్ణయించిన హద్దులలో ఉండేలా చూడడమే కాక అధికార దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది.

### మరింత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత

మెజారిటీ నిర్ణయంతో ఏకీభవిస్తూ, ఎస్సీలలో మరింత వెనుకబడిన సమూహాలకు రాష్ట్రాలు ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరాన్ని జస్టిస్ బిఆర్ గవాయ్ పట్టి చూపారు. ప్రస్తుతం ఎస్సీలలో చిన్న వర్గం మాత్రమే రిజర్వేషన్ల ప్రయోజనాన్ని పొందుతోందని, చారిత్రిక అన్యాయాలను పరిష్కరించేందుకు మరింత వెనుకబడిన సమూహాలకు అదనపు మద్దతు అవసరమని ఆయన అభిప్రాయ పడ్డారు.

### క్రీమీ లేయర్ సూత్రాన్ని ప్రవేశపెట్టడం

ఎస్సీలకు క్రీమీ లేయర్ సూత్రాన్ని అనువర్తింప చేయడమన్నది ఇతర వెనుకబడిన వర్గాలకు (ఓబీసీలు)కు అనువర్తింపచేస్తున్న దానిలానే ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. అంటే, ఎస్సీలలో సంపన్నులైన వారిని రిజర్వేషన్ ప్రయోజనాల నుంచి మినహాయించి, ఈ నిశ్చయాత్మక చర్య సమాజంలో అత్యంత అణచివేతకు గురైన వర్గాలకు చేరేలా ఖరారు చేస్తుందని పేర్కొంది.

### విభేదించిన జస్టిస్ బేలా త్రివేది

ఎటువంటి ఉపవర్గీకరణనైనా అనుమతించడమన్నది రాష్ట్రపతి విడుదల చేసిన ఎస్సీల జాబితాను సవరించడమేనని, దీనిని కేవలం పార్లమెంటు మాత్రమే చేయగలదని జస్టిస్ బేలా త్రివేదీ మెజారిటీ తీర్పుతో విభేదించారు. ఇలాంటి చర్యలు రాజకీయ అవకతవకలకు దారితీస్తాయని, ఎస్సీ జాబితా సమగ్రతను దెబ్బతీసే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు.

### శాసన వర్సెస్ కార్యనిర్వాహక అధికారాలు

శాసనపరమైన చర్యలు మాత్రమే ఎస్సీ జాబితాను సవరించగలవని, కులాలను ఉపవర్గీకరించడానికి రాష్ట్రాలను అనుమతించడం అన్నది కార్యనిర్వాహక అధికార అతివ్యాప్తిగా పరిగణించేందుకు ఆస్కారం ఉందని జస్టిస్ త్రివేది ఉద్ఘాటించారు. సామాజిక న్యాయానికి సంబంధించిన వ్యవహారాలలో రాష్ట్రాలు, కేంద్ర అధికారానికి మధ్య గల సున్నితమైన సమతుల్యతను ఆమె అభిప్రాయం సూచిస్తోందని న్యాయనిపుణుల భావన.

### సమానత్వాన్ని, వివక్షను సమతులం చేయడం

ఎస్సీలలో సమానత్వాన్ని తేవడం, వివక్షను పరిష్కరించడం మధ్య సమతుల్యతను సాధించడం ఈ తీర్పు లక్ష్యంగా ఉంది. ఉపవర్గీకరణను అనుమతించడం ద్వారా, వివిధ ఉపకులాలు ఎదుర్కొనే భిన్న సవాళ్లను సుప్రీం కోర్టు గుర్తించడమే కాక మరింత లక్ష్యిత మద్దతు కోసం ఒక న్యాయ చట్రాన్ని అందిస్తోంది.

### ముందుకు మార్గం


సుప్రీం కోర్టు తీర్పుపై ఎవరేమన్నా, రిజర్వేషన్ల వ్యవస్థను రద్దు చేయడమనేది జరగదనే విషయాన్ని అందరూ గుర్తు పెట్టుకోవాలి. రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందని వారిని రాష్ట్ర ప్రభుత్వాలు ఎంపిక చేయమని తీర్పు కోరుతోంది. దీనితోపాటుగా, భారతీయ కుల వ్యవస్థపై ఉన్న ప్రచారాన్ని సరి దిద్దేందుకు సుప్రీం కోర్టు తోడ్పడింది. సమాజ మూల భావన కర్మ ఆధారితమైనదే తప్ప జన్మ ఆధారితమైంది కాదని స్పష్టం చేసేందుకు భగవద్గీతలోని అంశాలను కోర్టు ప్రస్తావించింది. అందరి సంక్షేమాన్ని నొక్కి చెప్పడమే కాక, వ్యక్తుల వర్ణ లేదా సామాజిక హోదాతో సంబంధం లేకుండా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండేలా చూడవలసిన అవసరాన్ని గీత నొక్కి చెప్తుంది.

ఈ తీర్పుతో సరైన దిశలో పయనించేందుకు గీత బోధలను భారత్ గుర్తు పెట్టుకోవలసి ఉంది. నిజమైన సామాజిక న్యాయానికి నిరంతర కృషితో పాటు హిందూ సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉపవర్గీకరణ ద్వారా సమాజంలో బలహీనవర్గాలను గుర్తించి, వారికి దానిని అనువర్తింపచేయడం ద్వారా, భవిష్యత్తులో కులమే 'వర్ణ' రూపంలోకి తిరిగి వెళ్లవచ్చు. భారత్ అనేది అందరు పౌరులకు గౌరవాన్ని, సమాన అవకాశాలను కల్పించే భూమి అన్న భావన ఉండేది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సనాతన ధర్మ సారం ఆధారంగా ఇచ్చింది. కనుకనే, వంద కోట్లకుపైగా ఉన్న పౌరులలో అది ఐక్యతను, సమానత్వాన్ని ప్రోత్సహించింది.

కనుక, సుప్రీం కోర్టు తీర్పు కేవలం ఒక న్యాయ పరమైన మైలురాయి కాదు, అది భగవద్గీత స్ఫూర్తితో వచ్చిన నైతిక నిర్దేశం. సామాజిక న్యాయం, రిజర్వేషన్ల పట్ల తమ విధానాన్ని పునరాలోచించుకోమని దేశాన్ని కోరుతోంది. అంతేకాదు, ఎవరికైతే ఎక్కువగా అవసరమో వారికి ఆ రిజర్వేషన్ ప్రయోజనాలు చేరడం లేదనే విషయాన్ని హిందూ సమాజానికి పట్టి చూపుతోంది. కనుక, ఈ తీర్పు అవసరాన్ని, సారాంశాన్ని అర్థం చేసుకోవడం ద్వారా ఎస్సీ/ఎస్టీలు సమూహాలు నిజమైన సామాజిక సామరస్యాన్ని, పురోగతిని నిర్ధారించవచ్చు.

**– డి. అరుణ**

ఈ తీర్పుతో సరైన దిశలో పయనించేందుకు గీత బోధలను భారత్ గుర్తు పెట్టుకోవలసి ఉంది. నిజమైన సామాజిక న్యాయానికి నిరంతర కృషితో పాటు హిందూ సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉపవర్గీకరణ ద్వారా సమాజంలో బలహీనవర్గాలను గుర్తించి, వారికి దానిని అనువర్తింపచేయడం ద్వారా, భవిష్యత్తులో కులమే 'వర్ణ' రూపంలోకి తిరిగి వెళ్లవచ్చు. భారత్ అనేది అందరు పౌరులకు గౌరవాన్ని, సమాన అవకాశాలను కల్పించే భూమి అన్న భావన ఉండేది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు సనాతన ధర్మ సారం ఆధారంగా ఇచ్చింది.



మరొక ఇరవై రోజుల్లో కృష్ణాష్టమి వస్తుందనగా అలహాబాద్ హైకోర్టు హిందూ సమాజానికి ఒక తీపివార్తను అందించింది. గత గురువారం హిందువులకు అనుకూలంగా తీర్పును ఇచ్చింది. ముస్లిం పక్షం ఆర్డర్ 7 రూల్ 11 కింద ఈ కేసును డిస్మిస్ చేయవలసిందిగా పెట్టుకున్న దరఖాస్తును తిరస్కరించింది. దీనిని ఒక న్యాయపరమైన విజయంగా కాక సనాతన సమాజానికి ఒక ఆశాకిరణంగా చూడాల్సి ఉంటుంది.



# కృష్ణ జన్మభూమి కేసులో అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు

ఈ దెబ్బతో న్యాయపరమైన మార్గాల ద్వారా మతాన్ని ఘనీభవింపచేసేందుకు వేసే కెవియేట్ల నుంచి కృష్ణజన్మభూమి కేసు విముక్తమైంది. ఇది మధురలో శ్రీకృష్ణుడు జన్మించిన స్థలం కావాలనుకునే హిందువుల శతాబ్దాల నాటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక భావనలను పునరుద్ధాటించడమే.

**కృష్ణ జన్మభూమి కోసం సుదీర్ఘపోరాటం**

భారత దేశంలో కృష్ణ జన్మభూమి వివాదం అనేది సామాజిక-మతపరమైన పరిదృశ్యంలో మరొక ముఖ్యమైన, వివాదాస్పద అంశం. దశాబ్దాలుగా హిందూ సమాజం శ్రీకృష్ణుని జన్మస్థలాన్ని తిరిగి దక్కించుకునేందుకు పోరాడుతోంది. ప్రాచీన కాలానికి చెందిన ఈ దివ్య ప్రదేశం ఒక సుందర ఆలయం. అయితే, ప్రస్తుతం ఈ ప్రదేశాన్ని మొగలుల కాలంలో నిర్మించిన షాహీ ఈద్గా మసీదు కూడా పంచుకుంటోంది. ఇస్లామిక్ పాలకులుగా మారిన ఆక్రమణదారుల హవా క్షీణించినప్పటి నుంచి హిందువులు తమ ఆలయాన్ని తిరిగి ఇవ్వాలని కోరుతున్నారు. అయోధ్య రామ మందిరం కేసు సనాతన సమాజానికి ఒక ఆశాకిరణమైంది. అయితే, శాంతియుతంగా జరుగవలసిన మార్పిడికి బదులుగా అనేక చట్టపరమైన యుద్ధాలు హిందువులు చేయవలసి వచ్చింది.

కృష్ణజన్మభూమి పోరాటం నాలుగేళ్ల కిందట తొలి అప్పీలును కోర్టులో దాఖలు చేసినప్పటి నుంచి వేగాన్ని అందుకుంది. అనేక సంస్థలు, భక్తులు కూడా ఈ ప్రదేశపు మతపవిత్రతను పునరుద్ధ రించడం కోసం ప్రచారం చేశారు. అయోధ్య రామజన్మభూమి కోసం జరిగిన విస్తృత పోరాటాన్ని ఇది కూడా ప్రతిబింబించింది.

**అలహాబాద్ కోర్టు తీర్పు - న్యాయం దిశగా ఒక అడుగు**

అలహాబాదు హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఈ తీర్పు హిందూ సమాజానికి న్యాయం దిశగా ఒక కీలక అడుగు. ఆర్డర్ 7 రూల్ 11కింద దాఖలు చేసిన దరఖాస్తును తిరస్కరించడమంటే, ఇకపై ముస్లిం సమాజం నుంచి ఎటువంటి కెవియెట్‌ను ఎదుర్కో కుండా కేసు ముందుకు వెళ్లేందుకు అనుమతించడమే. దీనితో హిందూ వాదనలను సమర్థించే చారిత్రిక, పురాతత్వ సంబంధ, న్యాయ ఆధారాల వంటి వాటిని పరీక్షించేందుకు ద్వారాలు తెరిచినట్టు కానుంది. ఈ రోజును చూసేందుకు అవిశ్రాంతంగా పనిచేసిన లెక్కలేనంతమంది భక్తుల, న్యాయ నిపుణుల, సమాజ నాయకుల అంకితభావానికి, హిందువుల బలానికి ఈ తీర్పు ఒక ప్రతీక.

**కృష్ణ జన్మభూమి తీర్పు పరిణామాలు**

అలహాబాదు హైకోర్టు తీర్పు పరిణామాలు అనేక అంశాలను స్పృశించే ఆస్కారం ఉంది. మొదటగా, ఇది భారతదేశపు మత, సాంస్కృతిక వారసత్వ స్థలాల పరిరక్షణకు ఉద్దేశించిన న్యాయపరమైన చట్రాన్ని బలోపేతం చేస్తుంది. అంతేకాదు, ఈ తీర్పు చారిత్రిక, ఆధ్యాత్మిక చిహ్నాలు, గుర్తులను గౌరవించవలసిన ప్రాముఖ్యత గురించి ఒక బలమైన సందేశాన్ని పంపుతుంది. అంతిమంగా, న్యాయం జరిగిన భావన, సాంస్కృతిక పరిరక్షణ జరుగుతోందన్న ఆశ ఏర్పడు తుంది.సనాతన హిందూ సమాజాలకు ఈ తీర్పు అనేది ఒక ఆశాకిరణమే కాదు, తమ ఆధ్యాత్మిక, సాంస్కృతిక గుర్తింపు పునరుద్ఘాటన.


కృష్ణ జన్మభూమి ప్రాముఖ్యత కేవలం దాని భౌతిక ప్రదేశం మాత్రమే సంబంధించింది కాదని, అది శాశ్వతమైన భక్తి, విశ్వాసాలకు చిహ్నమని తీర్పు పేర్కొనడం ఒక సానుకూల అంశం. ఈ తియ్యటి మాటలు 120 కోట్లమంది హిందువు గుండెలను ఆశతోనూ, తమ హక్కు కోసం పోరాడేలానూ చేస్తాయి. అంతేకాదు, మందిరం పై హిందువుల హక్కు అనేది ఆర్డర్ 7-11 అనే అగ్నిపరీక్షను దాటింది.

**ముందు ముందు అద్భుత భవిష్యత్తు**

న్యాయపోరాటం కొనసాగుతున్నా, నేటి విజయం కృష్ణ భక్తులలో ఒక ఆశాభావాన్ని , దృఢసంకల్పాన్ని పునరుత్తేజితం చేయనుంది. మన ముందు ఉన్న మార్గం సుదీర్ఘమైంది, సవాళ్లతో కూడుకున్నది అయినప్పటికీ, ఈ తీర్పును సరైన దిశలో ఒక అద్భుతమైన అంగగా అభివర్ణించవచ్చు. కృష్ణ జన్మభూమిని దాని సరైన స్థానంలో పునరుద్ధరించాలన్న కలను సాకారం చేసేందుకు హిందూ సమాజాన్ని దగ్గర చేయనుంది.

భారతీయ ఆధ్యాత్మిక యవనికపై దాడి చేసిన శక్తులు దురుద్దేశాలతో చేసిన రంధ్రాలను తిరిగి అల్లడానికి ఇది తోడ్పడుతుంది. కష్టాలపై అంకితభావం, విశ్వాసాల గెలుపుగా ఈ మైలురాయి నిర్ణయాన్ని అభివర్ణించవచ్చు. అదనంగా , ఇది చారిత్రిక అన్యాయంపై వచ్చిన ఆధునిక న్యాయపు మెరుపు రవ్వ. చారిత్రిక మతిమరపును అధిగమించి భారతీయ వారసత్వ సాంస్కృతిక శక్తిని పెంచుకునేందుకు ఇది తోడ్పడనుంది. కృష్ణ జన్మభూమిని కైవసం చేసుకునే ప్రయాణం ఇంకా పూర్తి కాలేదు. అయితే, నేటి అలహాబాద్ కోర్టు ఇచ్చిన తీర్పు సుదీర్ఘమైన, చారిత్రిక కథనంలో ఒక ఘనమైన అంకంగా చెప్పుకోక తప్పదు.


– జాగృతి డెస్క్



జులై 30వ తేదీ తెల్లవారుజామున ఉత్తర కేరళకు చెందిన వాయనాడ్ ప్రాంతంలో భారీవర్షాలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్ర విధ్వంసం జరిగింది. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలకు ఆ రాత్రి పీడకలనే మిగిల్చింది. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోవడం అందరినీ కలచివేసిన విషాదం. మరునాడు ఉదయం కూడా ఎడతెరిపిలేని భారీవర్షాల కారణంగా సహాయక చర్యలు చేపట్టలేని దుస్థితి. ఇప్పటి వరకు 375మంది మరణించినట్టు తెలుస్తున్నప్పటికీ కొండచరియలు విరిగిపడిన శిథిలాల్లో ఎంతమంది కూరుకుపోయారో చెప్పడం కష్టం. వందలాది మంది క్షతగాత్రులతో ఆసుపత్రులు నిండిపోయాయి. వాయనాడ్‌లో చోటుచేసుకున్న ఈ తాజా ప్రకృతి బీభత్సానికి వాతావరణ మార్పులతో పాటు మానవ కార్యకలాపాలు కూడా కారణమని చెప్పక తప్పదు.



ప్రస్తుత విధ్వంసానికి కారణం ఇరువఝింఝి నది వరదలే కారణమని చెబుతున్నారు. ఇది వైత్రి తాలూకాకు చెందిన ముండక్కాయ్, చూరల్‌మల, అత్తమల గ్రామాలను ఆనుకొని ప్రవహిస్తూ ఛాలియార్ నదిలో కలుస్తుంది. సమీపంలోని పొత్తుకల్లు ప్రాంతంలో ఛాలియార్ నదిలో అనేక గుర్తుతెలియని శరీర భాగాలు కొట్టుకువచ్చినట్టు కూడా వార్తలు వచ్చాయి. ఇదిలావుండగా "హ్యూమ్ సెంటర్ ఫర్ ఎకాలజీ అండ్ వైల్డ్ లైఫ్ బయాలజీ" సంస్థవారు 2018 నుంచి వాయనాడ్ జిల్లాల్లో వర్షపాతం తీరుతెన్నులపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ విశ్లేషిస్తున్నారు. ఈ సంస్థ తాను సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, విపత్తు నిర్వహణ బాధ్యులకు అందజేస్తూ వస్తోంది. ఈ సమాచారంలో జిల్లా స్థాయి నుంచి పంచాయతీ స్థాయి వరకు వాతావరణ విశ్లేషణ వివరాలుంటాయి. ప్రతి 25 కిలోమీటర్లకు వర్షపాత విశ్లేషణ చేయగల గ్రిడ్ సదుపాయం ఈ సంస్థకుంది. వర్షా కాలంలో ఈ ప్రాంతంలో సాధారణ వర్షపాతం 3000 మిల్లీమీటర్లు. అయితే జులై 20 నాటికే ఇక్కడ అత్యధికంగా వర్షాలు కురిసాయి. ఫలితంగా ఈ ప్రాంతంలో విస్తరించిన కొండప్రాంతాల్లో నేల సంతృప్త స్థాయికి చేరుకుంది. అంటే నీటిని అప్పటికే పూర్తిగా పీల్చుకున్న స్థితికి నేల చేరుకోవడంవల్ల, ఏ మాత్రం వర్షం కురిసినా అది వరదగా మారి సమీపంలోని నదుల్లోకి ప్రవహిస్తుంది. ప్రస్తుతం జరిగిందిదే. హ్యూమ్ సంస్థ 2020లో ఇదే ప్రాంతంలో మట్టిపెళ్లలు విరిగిపడే ప్రమాదాన్ని గుర్తించి హెచ్చరించడంతో అప్పట్లో అధికార్లు ఈ ప్రాంతంలోని పల్లె ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. "ఈ సంవత్సరం కూడా వర్షాల కారణంగా సంబంధాలు తెగిపోయిన పల్లెల వివరాలు, భారీవర్షాలు కురిసే అవకాశంతో పాటు, కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్నదన్న అంశాన్ని అధికార్లకు అందజేశాం. అయితే అధికార్లు తగిన సమయంలో స్పందించాల్సింది" అని హ్యూమ్ సంస్థ పేర్కొంది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

### కేంద్రరాష్ట్రాల మధ్య జగడం

ఈ వరద విధ్వంసం నేపథ్యంలో కేంద్రం, కేరళ ప్రభుత్వాల మధ్య పరస్పర ఆరోపణల పర్వం కొనసాగింది. జులై 31న రాజ్యసభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా 'సంఘటనకు వారం ముందు అంటే జులై 23న, వాతావరణ మార్పులపై కేంద్రం కేరళ ప్రభుత్వానికి ముందస్తు హెచ్చరిక చేసింది. 20 సెంటీమీటర్లకు పైగా అతిభారీ వర్షాలతో పాటు కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్నదని కూడా మళ్లీ జులై 26న రాష్ట్రానికి తెలినపినా, రాష్ట్ర ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోలేదు'అంటూ ఈ వైపరీత్యంపై ప్రకటన చేశారు. అయితే, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దానిపై స్పందిస్తూ, వాస్తవానికి, ఈ ప్రకటనకు పొంతన లేదంటూ కొట్టిపారేశారు. 'ఇక్కడ వర్షపాతం 115మి.మి. నుంచి 204మి.మి. మధ్యలో ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. కానీ కేవలం 48 గంటల్లోనే 572మి.మి. వర్షపాతం నమోదైంది. మొదటి 24 గంటల్లో 200 మి.మి. వర్షపాతం, తర్వాతి 24 గంటల్లో 372 మి.మి. వర్షపాతం నమోదైంది. జులై 30 ఉదయం, అంటే విధ్వంసం జరిగిన తర్వాతే మట్టిపెళ్లలు విరిగిపడే ప్రమాదముందన్న 'రెడ్ అలర్ట్' కేంద్రం జారీ చేసింది' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.జులై 23 నుంచి 29 వరకు వరద హెచ్చరికలు జారీచేసే బాధ్యత కేంద్ర జలసంఘానిదేనని, కానీ ఇరువఝింఝి లేదా చాలియార్ నదుల్లో వరద వస్తుందని ఎటువంటి హెచ్చరిక జారీ కాలేదని ఆయన వివరించారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణల మాట ఎట్లా ఉన్నా



# కేరళ విధ్వంసం నేర్పుతున్న పాఠం

ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోవడమే కాకుండా పెద్దఎత్తున ఆస్తినష్టం, ఊళ్లకు ఊళ్లే కనిపించకుండా పోయాయన్నది కఠోరవాస్తవం.

**విధ్వంసానికి కారణం**

వాతావరణంలో మార్పులతో పాటు, మానవ కార్యకలాపాలు కూడా ప్రకృతి విధ్వంసాలకు కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. ముఖ్యంగా వాయనాడ్ జిల్లా సంక్లిష్టమైన వాతావరణ పరిస్థితులు కలిగివుంది. కేరళ ప్రణాళికా బోర్డు సమాచారం ప్రకారం, రాష్ట్రంలోని 50% భూభాగం 20 డిగ్రీల ఏటవాలు తనంతో ఉంటుంది. నేలకోత, మట్టిపెళ్లలు విరిగి పడటానికి ఇదే ప్రధాన కారణం. కొండల పైప్రాంతాల్లో మట్టి వదులుగా ఉండటం కూడా నేలకోతకు మరో హేతువు. తూర్పు కేరళ ప్రాంతంలోని పశ్చిమ కనుమల్లో ప్రధానంగా వర్షా కాలంలో కొండచరియలు విరిగిపడటానికి ఆస్కారం ఎక్కువగా ఉంటోంది. 2022లో కేంద్ర భూశాస్త్ర మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్‌సైన్స్) లోక్‌సభకు ఒక విస్తుబోయే సమాచారాన్ని అందించింది. గత ఏడేళ్లకాలంలో దేశంలో చోటుచేసుకున్న కొండ చరియలు విరిగిపడిన సంఘటనల్లో అత్యధికంగా సంభవించింది కేరళలోనే! 2015-2022 మధ్యకాలంలో దేశంలో జరిగిన 3782 ఈ సంఘట నల్లో 57% అంటే 2239 కేవలం 'దేవభూమి'లో చోటుచేసుకున్నవే. 2018లో ఇదే రాష్ట్రంలో సంభవించిన వరదల్లో 400మంది ప్రాణాలు కోల్పోయారు. 2021లో కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో సంభవించిన మట్టిపెళ్లలు విరిగిపడటం, వరదల కారణంగా డజన్ల కొద్దీ అసువులుబాసారు. భారత వాతావరణ నివేదిక ప్రకారం 2022లో చోటుచేసు కున్న ఆకస్మికవరదలు, కొండచెరియలు విరిగి పడటం, తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగా 22మంది మరణించారు.

**పెరిగిన టూరిజం**

పర్యావరణపరమైన హాట్‌స్పాట్ కావడంతో కేరళలో ఇటీవలి సంవత్సరా ల్లో పర్యాటకం కూడా వేగంగా పుంజుకుంది. ఫలితంగా హోటళ్లు, రెస్టా రెంట్లు, వసతిగృహాలు, చిన్న టిఫిన్ సెంటర్లు పర్యావరణ పరంగా సున్నిత ప్రాంతాల్లో విచ్చలవిడిగా విస్తరించాయి. లాడ్జిలు, హోటళ్ల నిర్మాణాలకోసం విచ్చలవిడిగా చెట్లు నరికేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టుల నిర్మాణాలు విస్తృతంగా చేపడుతోంది. చర్చిలు, మసీదుల వంటి మతపర మైన ప్రార్థనా మందిరాలను కూడా పెరుగుతున్న జనాభాతో పాటు యధేచ్ఛగా నిర్మిస్తుండటం మరోకారణం. ప్రాంతాల్లో నీరు స్వేచ్ఛగా ముందుకెళ్లకుండా ఈ నిర్మాణాలు అడ్డుపడటం వల్ల ప్రకృతి విలయాలు సంభవిస్తు న్నాయి. కొండల ఏటవాలు తలాలపై నిర్మిస్తున్న వివిధరకాల నిర్మాణాలు కొండచరియలు విరిగిపడటానికి ముఖ్య కారణమవుతున్నాయని పర్యావరణవేత్తలు అంటు న్నారు. మైనింగ్ కార్యకపాలు పెరుగుతున్నాయి.

**పూర్తిగా గుర్తించలేదు**

ఆగ్నేయ అరేబియా సముద్రంలో నీరు వేడెక్కడంవల్ల కేరళపై క్యూములోనింబస్ మేఘాలు దట్టంగా ఏర్పడి. ఆకస్మికంగా కుంభవృష్టి కురిపి స్తాయి. 64% పశ్చిమ కనుమలను పర్యావరణ పరంగా సున్నితమైన ప్రాంతాలుగా ప్రకటించాలని 2011లో మహదేవ్ గాడ్గిల్ కమిటీ తన నివేదికలో సిఫారసు చేసింది. ఈ కమిటీ పేర్కొన్నవన్నీ దాదాపు మానవ ఆవాసాలున్న ప్రాంతాలే. అయితే సజ్జన్ కుమార్ అనే ప్రముఖ భూగర్భ శాస్త్రవేత్త పశ్చిమ కనుమల్లోని మానవ సంచారం లేని ప్రాంతాల్లో కూడా కొండచరియలు విరిగిపడిన సంఘటనలను ఉదహరిస్తూ ఈ ప్రాంతాలను గాడ్గిల్ కమిటీ మాత్రమే కాదు, భారత భూగర్భ పరిశోధనా సంస్థ కూడా గుర్తించలేదన్న సంగతిని గుర్తుచేస్తున్నారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణలను సమతుల్యం చేస్తూ ముందుకు సాగాలని 2013లో ఏర్పాటు చేసిన కస్తూరిరంగన్ కమిటీ కూడాపేర్కొంది.

**మారని అధికార్ల వైఖరి**

ఇదిలావుండగా కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ అట్మాస్పియరిక్ రాడార్ రీసెర్చ్ సెంటర్ వారు 2022లో సమర్పించిన పరిశోధనా పత్రం, అరేబియా సముద్రంలో వస్తున్న వాతావరణ మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఆకస్మిక కుంభవృష్టి, కొండ చరియలు విరిగిపడే అవకాశాలున్నాయని పేర్కొంది. కవలప్పర, పుత్తుమల్ల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడిన సంఘటనలను ఆధారం చేసుకొని ఈ పరిశోధనాపత్రాన్ని రూపొందించారు. ఇదిలా వుండగా 2020లో పెట్టుముడి (ఇడుక్కి జిల్లా), 2021లో కూత్తికాల్ (కొట్టాయం జిల్లా)లో



భారీవర్షాలు పడ్డాయి. ఈ ఏడాది 2024 మేలో కొచ్చి జిల్లాలోని కలమస్సెరీలో కుంభవృష్టి కురిసింది. ఆగ్నేయ అరేబియా సముద్రంలో మేఘాలు దట్టంగా ఏర్పడుతున్నాయనడానికి ఈ కుంభవృష్టి ఉదాహరణ అని ఈ పరిశోధకుల అభిప్రాయం. గతంలో ఇవి అరేబియా సముద్రం ఉత్తరభాగంలో ఏర్పడటం వల్ల కొంకణ్ ప్రాంతంలో భారీ వర్షాలతోపాటు కొండచరియలు విరిగిడేవి. ఇప్పుడు ఇవే మేఘాలు ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడటం వల్ల ఈ స్థితి ఉత్తర కేరళ ప్రాంతానికి బదిలీ అయింది. ఇంటువంటి 'మిసోస్కేల్ మినీ రైన్‌ఫాల్' కారణంగా గంటకు 15 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదవు తుంది. దీన్ని వాతావరణమార్పును స్పష్టంగా సూచిస్తున్న అంశమని వారు పేర్కొంటున్నారు. ఇక్కడ సమాచారం కాదు ముఖ్యం. వర్షాలు పడుతున్న తీరును బట్టి ప్రమాదాన్ని పసిగట్టి తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇది అధికార్ల బాధ్యత అని వారు పేర్కొంటున్నారు. అయితే ప్రభుత్వాధికార్లు మాత్రం దీన్ని కొట్టిపారేస్తూ, గతంలో కొండచరియలు విరిగిపడిన ప్రదేశాలకు ఆరు కిలోమీటర్ల పరిధివరకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని, ప్రస్తుత ప్రమాదం ఈ పరిధికి ఆవల జరిగిందంటూ చెబుతున్నారు.




సైన్యం 48 గంటల్లో నిర్మించిన వంతెన

### కేరళ ప్రభుత్వ వైఫల్యం

దేశవ్యాప్తంగా 0.42మిలియన్ చదరపు కిలోమీటర్ల ప్రాంతం కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ప్రాంతంగా గుర్తించారు. ఇందులో 66% వాయువ్య హిమాలయా ప్రాంతాలు, 18.8% ఈశాన్య హిమాలయా ప్రాంతాలు, 14.7% పడమటి కనుమల్లో విస్తరించి వుంది. ఈ కొండ చరియలు విరిగిపడుతున్న ప్రమాదాల వల్ల కలిగే నష్టం జి.డి.పి.లో సగటున 1% నుంచి 2% వరకు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని భారత భూగర్భ పరిశోధనా సంస్థ వెల్లడించింది. కేరళలో 17వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతం కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ప్రాంతాలుగా మ్యాప్‌లో గుర్తించారు. ఇందులో అత్యధికభాగం పడమటి కనుమల పశ్చిమ ప్రాంతంలో విస్తరించి ఉండటం గమనార్హం. ఇటువంటి ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాల్లో నివసించే ప్రజల రక్షణకోసం ప్రభుత్వాలు ఇప్పటికైనా శాస్త్రీయమైన విధానాన్ని అనుసరించాలి. అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా చెట్లను కొట్టేయడం, పర్యావరణ విధ్వంసానికి పాల్పడటం సముచితం కాదు. అక్రమ మైనింగ్‌లు, అక్రమ కట్టడాలను పరిమితం చేస్తూ అభివృద్ధిని, ప్రకృతిని సమతుల్యం చేస్తూ ముందుకు సాగాల్సిన అవసరం వుంది. రాష్ట్రంలోని శాస్త్రవేత్తలు, సంస్థలు ఎప్పటికప్పుడు ఇచ్చిన సమాచారాన్ని అధికార్లు బేఖాతరు చేయడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. తన వైఫల్యాన్ని కప్పి పుచుకునే రీతిలో కేంద్రంపై విమర్శకు దిగడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లుతెరచి ప్రస్తుత విపత్తును ఒక గుణపాఠంగా తీసుకొని సున్నిత ప్రాంతాల్లో ప్రజల ప్రాణరక్షణకు తగిన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మరింత ఘోర నష్టాన్ని చవిచూడక తప్పదు. ★



**ప్రకృతి విలయంతో గాయపడిన కేరళ రాష్ట్ర ప్రజలు మానవతా స్పర్శ ఎలా ఉంటుందో స్వయంసేవక్ సంఘ్, సేవాభారతి కార్యకర్తల సేవలతో చవిచూస్తున్నారు. దయనీయమైన, విపత్కర పరిస్థితుల్లో ఉన్న బాధితులను కాపాడి, నిస్వార్థంగా అక్కున చేర్చుకుని వారి సేవలో నిమగ్నమైన ఆర్‌ఎస్‌ఎస్, సేవా భారతి కార్యకర్తలు ఇతర సంస్థలకు, వ్యక్తులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.**

# ఆపత్కాలంలో ఆప

జులై 30వ తేదీన వాయనాడ్ జిల్లాలో కొండచెరియలు విరిగిపడి ముండక్కై, చూరల్మలా, అత్తమల, నూల్‌పూఝ గ్రామాలు విధ్వంసం అయ్యి వెయ్యిమందికి పైగా ప్రజలు కొట్టుకుపోగా, మరణించినవారి సంఖ్య సుమారు రెండువందలకు పైనే ఉండవచ్చని మీడియా చెప్తోంది. సహాయక, పునరావాస చర్యలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో మరణించిన వారి లెక్కలు ఇతిమత్థంగా తెలియరావడం లేదు.

### తక్షణమే కార్యరంగంలోకి

ఈ విపత్కర సమయంలో చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వందలాది మంది స్వయం సేవకులు బాధితులకు తోడ్పాటునందిచేందుకు తక్షణమే కార్యరంగంలోకి దూకారు. వారి నిస్వార్థ సేవా కార్యక్రమాలు అందరి మన్ననలూ పొందుతున్నాయి. ఆరెస్సెస్, సేవా భారతి కార్యకర్తలు చూపుతున్న ప్రేమాభిమానాలు, ఆపద నుంచి బాధితులను కాపాడడంలో స్వయంసేవకుల నిబద్ధత, అకుంఠిత దీక్ష అక్కడి ప్రభుత్వాన్ని కూడా సిగ్గుపడేలా చేస్తున్నాయి. సేవ చేసేందుకు ముందువరుసలో నిలిచిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు మరణించిన వారిని గుర్తించడంలో, అన్నీ కోల్పోయిన వారికి ఆహారాన్ని, ఆశ్రయాన్ని అందించేందుకు ఆహార శిబిరాలను నిర్వహించడంలో, స్వంత వారిని కోల్పోయిన బాధిత కుటుంబాలకు వారిని గుర్తించేందుకు తోడ్పడడంలో ఈ వాలెంటీర్లు ముందుంటున్నారు. అంతేకాదు, సమాజం



సేవలందిస్తూ మరణించిన కార్యర్తలు ప్రజీష్, శరత్





# న్నహస్తం 'సేవాభారతి'

వారిని మరువలేదనే విషయానికి సూచనగా మరణించిన వారికి గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు.

**రహదారులు శుభ్రం**

ఘటనలో గాయపడిన వారికి సమయానికి వైద్య సాయం అందేందుకు వీలుగా వారిని సమీపంలోని ఆసుపత్రులకు పంపేందుకు సురక్షిత రవాణా వ్యవస్థలను సమన్వయం చేస్తున్నారు. కొండ చెరియలు విరిగిపడడంతో రోడ్డు పై మట్టిపడి రహదారులలో రాకపోకలకు ఆటంకం ఏర్పడిన నేపథ్యంలో దానిని ఎత్తివేస్తూ అత్యవసర వాహనాలు మారుమూల, ప్రభావిత ప్రాంతాలను వేగంగా చేరుకునేందుకు మార్గాన్ని సుగమం చేస్తున్నారు. ఆసుపత్రులలో కూడా గాయపడిన వారికి కార్యకర్తలు ఆహారం, ఇతర మౌలిక సరఫరాలను పంపిణీ చేస్తూ, వారు తొందరగా కోలుకునేందుకు తోడ్పడుతున్నారు.


**మొబైల్ మార్చురీ -'చితాగ్ని'ని నిర్వహణ**

సేవా భారతి మొబైల్ మార్చురీ వ్యవస్థ 'చితాగ్ని' మృతశరీరాలకు అంత్యక్రియలను నిర్వహించేందుకు చూరల్మలా వద్ద కార్యకలాపాలు ప్రారంభిం చింది. కేరళలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబాలకు సంప్రదా యబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించడం ఒక సవాలు. వనరులు, చోటు లేమి వల్ల తమ ఇళ్లలోనే వారికి అంత్యక్రియలు చేసి, సంప్రదాయ సమాధి కట్టడం కూడా కష్టం. వానాకాలంలో వరదలు ముంచెత్తే ఆ జన సమ్మర్ధ ప్రాంతంలో ఇటువంటివి చేయడం అంత తేలిక కాదు. మతపరమైన సంస్కారాలు నిర్వహించేం దుకు చర్చిలలో స్థలం లేకపోవడంతో క్రైస్తవులు కూడా సేవాభారతి మొబైల్ అంతిమసంస్కారాల వ్యవస్థను ఉపయోగించుకునేందుకు ముందుకు వస్తున్నారు.

రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా సహాయక కార్యక్రమాలు కష్టమైన ప్పటికీ, సేవాభారతి కార్యకర్తలు మట్టి, నీటి ప్రవాహాలకు ఎదురీది మరీ చేయూతనం దిస్తున్నారు. ఇటువంటి విషాదకర పరిస్థితుల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు చెందిన స్వయంసేవకులు, సేవాభారతి వాలెంటీర్లు తమ నిస్వార్ధ సేవలతో బాధితులకు ఎంతో కొంత ఊరటను అందించే ప్రయత్నం చేస్తున్నారు.

**క్రైస్తవ మిషనరీ ప్రశంసల జల్లు**

కాగా, వారి సేవలను గమనించిన క్రైస్తవ మిషనరీలు కూడా ఆరెస్సెస్, సేవా భారతి కార్యకర్తలు చేస్తున్న సేవలను ప్రశంసించకుండా ఉండలేకపో తున్నారు. సాధారణంగా సంఘపరివార్‌కు దూరంగా ఉండాలనే వైఖరి అవలంబించే మెప్పాడిలోని క్రైస్తవ సేవా సంస్థ ఆల్ క్రిస్టియన్ సర్వీస్ ఇనిస్టిట్యూషన్ (సిఎస్‌ఐ)కి చెందిన ఇమ్మాన్యుయేల్ చర్చి మతాచార్యుడు కూడా విపత్కర పరిస్థితుల్లో సేవలు అందించడంలో ప్రఖ్యాతి గాంచిన సంఘ ప్రేరిత సంస్థ సేవాభారతి చేస్తున్న మానవీయ సేవలను మనస్ఫూర్తిగా మెచ్చుకున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న తొలి సంస్థ సేవాభారతి. అప్పటి నుంచీ అవిశ్రాంతంగా పని చేస్తున్న కార్యకర్తలను సిఎస్‌ఐ మతాచార్యుడు ఫాదర్ పీవీ చెరియన్ బహిరంగంగా ప్రశంసల్లో ముంచెత్తారు. సేవాభారతి కార్యకర్తలు




పీవీ చెరియన్

తాత్కాలికంగా ఉండేందుకు చర్చిలో ఆశ్రయమిచ్చామని, వారి అసాధారణ క్రమశిక్షణ అభినంద నీయమైనదని ఫాదర్ చెరియన్ అన్నారు. కీలక సమయాల్లో ప్రొఫెషనలిజం, సంయమనం, మానవత్వమనే అరుదైన మిశ్రమంతో కూడిన కార్యకర్తల ఆదర్శవంతమైన ప్రవర్తనను గమనించిన ఆయన తన అభిప్రాయాన్ని మార్చుకోవలసి వచ్చింది.

సహాయక కార్యక్రమాలలో భాగంగా, కొండచెరియలు విరిగిపడిన ప్రాంతంలో ఎవరైనా చిక్కుకుపోయారా, మరణించారా అని పరిశీలనకు వెళ్లిన ఇద్దరు సేవా భారతి కార్యకర్తలపై రెండవ కొండచెరియ విరిగిపడటంతో వారు అందులో చిక్కుపోయారు. ఇందులో ప్రజీష్ మృతదేహం లభించగా, శరత్ శరీరం లభ్యం కాలేదు.

– జాగృతి డెస్క్





శ్రీమహావిష్ణువులానే శ్రీమహాలక్ష్మీదేవి సర్వవ్యాపితమై లోకజననిగా పేరు పొందింది. 'సంసార సాగరంలో మునిగిపోయే వారు నన్ను పొందేందుకు లక్ష్మీదేవిని కటాక్ష రూపిణిగా మహర్షులు నిర్ణయించారు. అది నాకూ సమ్మతమే' అని స్కంద పురాణంలో విష్ణు వాక్యంగా చెబుతారు. ధనం అంటే కేవలం సంపదే కాదు. మానవ మనుగడలో భాగమైన ఆరోగ్యం, ఆయుస్సు, విద్య, వివేకం,సౌభాగ్యం, ధైర్యం, స్థైర్యం, అభయం, విజయం తదితరాలు కూడా. వీటన్నిటికి అధిదేవత శ్రీమహాలక్ష్మిని అర్చిస్తే సర్వం సమకూరు తాయంటారు. సదాచార పరాయణత, స్త్రీలు మన్ననలు అందుకునే చోటు, కన్నవారిని గౌరవిస్తూ, బంధుప్రీతి, శుచీశుభ్రత, తులసీ తదితర మంగళకర వస్తువులు, మంగళవాద్యాలు, దీపకాంతులు, సర్వదేవతలను అర్చించే స్వరం, ఆనందం, ఉత్సాహం, క్రమశిక్షణ, కార్యశూరత్వం, సమయపాలన వంటి లక్షణాలు కల ప్రదేశాలు అమ్మవారి ఆవాసాలట.



# వరాలతల్లీ..! వం

సమస్త సంపదలకు మూలం అదిలక్ష్మి అని, ఆమె కృపాకటాక్షాలతోనే మానవ మనుగడ సాగుతోందని, ఆ దేవి దయ ఉంటే సంపదలు సమకూరుతాయని ఆధ్యాత్మికవేత్తల భావన, విశ్వాసం. ఆమె ప్రాణనాథుడు శ్రీమన్నారాయణుడి జన్మ నక్షత్రం శ్రవణం పేరుతో ఏర్పడిన శ్రావణ మాసంలో అర్చించడం మరింత విశేషమని చెబుతారు. లక్ష్మీనారాయణులది అవినాభావ సంబంధం. అమ్మవారు వాక్కు అయితే, ఆయన భావం. అమె సంతోషం అయితే, ఆయన సంతృప్తి, ఆమె కాంతి అయితే, ఆయన చంద్రుడు. ఆమె ధర్మపరత్వమైతే ఆయన ధర్మం. ఆ ఆదిదంపతుల అర్చనం ద్వారా మోక్షప్రాప్తి కలుగుతుంది. వైకుంఠ వాకిలి మోక్షద్వారం. అక్కడ అమ్మవారు 'మోక్షలక్ష్మి'గా కొలువై ఉంటారని పెద్దలు చెబుతారు. ఆమె స్థితి కారకురాలు. ఆ తల్లి కరుణాకటాక్షాల కోసం తపించని వారు ఉండరు. మానవ జీవితంలో ఆనందమయ ప్రతి క్షణం లక్ష్మీకటాక్షమే. ఆమె ఐశ్వర్యానికి అధిష్ఠాన దేవత అయినా.. కేవలం ధన రూపంలోనే ఉండదు. సంపదగల వారంతా సుఖ సంతోషాలతో జీవించగలుగుతున్నారా? అని ప్రశ్నించుకుంటే లక్ష్మీ'కటాక్షం' తత్త్వం అర్థమవు తుంది. అంతటి మహిమాన్విత తల్లిని సౌమాంగల్యం, సత్సంతానాభివృద్ధి కోసం, ప్రధానంగా శ్రావణ మాసంలో వరలక్ష్మిగా ఆరాధిస్తారు.

వైవాహిక జీవితం నవ్యంగా సాగాలని వివాహితలు, దీర్ఘ సౌభాగ్యం కోసం కొత్తగా పెళ్లయిన వారు, ఉత్తమ జీవిత భాగస్వాముల కోసం అవివాహితలు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. సౌభాగ్యం, సత్సంతానం ద్వారా వంశాభివృద్ధిని ప్రతి మహిళ అభిలషిస్తుందనేందుకు ఈ వ్రతాన్ని ప్రత్యక్ష నిదర్శనంగా చెబుతారు.ఆషాఢంలో పుట్టినింట ఉండే నవవధువులు శ్రావణం ప్రవేశించాక, మొదటి మంగళవారం నోము జరుపుకుని మెట్టినింటికి చేరి వరలక్ష్మి వ్రతం జరుపుకోవడం ఆచారంగా వస్తోంది. ఈ మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేస్తే దీర్ఘ సుమంగళీయోగం, అష్టైశ్వర్యాలు లభిస్తాయని విశ్వసిస్తారు. వివాహితలు శ్రావణం లోని శుక్రవారాలు లక్ష్మీపూజ, పెళ్లికాని యువతులు మంగళ వారాలు మంగళగౌరి వ్రతం ఆచరించడం సంప్రదాయం.

గృహిణి సలక్షణాలను వర్ణిస్తూ 'రూపేచ లక్ష్మీ' అన్నారు. అంటే సర్వాభరణ భూషితురాలని అర్థం కాదు. నవ్వు ముఖం, సౌమ్యత, ఆదరణ, ప్రేమాభి మానాలతో కూడిన పలకరింపు ఉత్తమ లక్షణాలని, లక్ష్మీదేవి ఆరాధనతోనే అవి సంక్రమిస్తాయన్నది పెద్దల మాట. లక్ష్మీదేవికి స్థిరత్వం ఉండదని, చంచల, చపలచిత్త.. అని లోకంలో వ్యాఖ్యానాలు ఉన్నాయి కాని అందుకు కారణాల గురించి మాత్రం యోచన చేయరు. సంపద (లక్ష్మి) రాకపోకల గురించి ప్రచారంలో ఉన్న పౌరాణిక గాథ ప్రకారం, ఇంద్రుడు అహంకరించి, విష్ణుప్రసాదాన్ని ధిక్కరించి, ఆ తర్వాత పశ్చాత్తాపంతో హరిని చేరగా, 'విష్ణు-గోసేవలు, దైవారాధన, ధర్మనిష్ఠ, సత్య భాషణం, సదాచారం, శుచీశుభ్రత, ప్రేమానురాగాలు గల లోగిళ్లే లక్ష్మీ నివాసాలు. పరుష సంభాషకులు, సూర్యోదయ, సూర్యాస్తమయాల్లో నిద్రించేవారి, చిరిగిన దుస్తులు ధరించే వారి ఇంట లక్ష్మి క్షణమైనా ఉండదు' అని చెప్పాడట. ఏనుగులతో అభిషేకం అందుకుంటున్న శ్రీమహాలక్ష్మిని ఉదయం నిద్రలేవగానే స్మరించడం వల్ల ఆరోగ్యానికి, ఇంటికి లోటు ఉండదని శంకర

భగవత్పాదులు పేర్కొన్నారు.

అష్టలక్ష్ములుగా భక్తాజనావళిని అనుగ్రహించే శ్రీసతి గురించి కవిసార్వభౌముడు శ్రీనాథ మహాకవి..

***'కమల నయన!నీవు కలచోటు సరసంబు***
***నీవు లేని చోటు నీరసంబు***
***కంబుకంఠి!నీవు కలవాడు కల వాడు***
***లేనవాడు నీవు లేని వాడు'*** అని చాటువు శైలిలో వ్యాఖ్యానించాడు.

**వరలక్ష్మీ వ్రతం**

**'**లోకంలో పరమపావనమైన వ్రతం ఏది?' అని అడిగిన జగన్మాత పార్వతీదేవికి మహాదేవుడు ఈ వరలక్ష్మీ వ్రత విశిష్టతను వివరించారని, ఆమె మొట్ట మొదటిసారిగా ఈ ఆచరించి నవరత్న ఖచితమైన లంకానగరాన్ని సంపదగా పొందిందని భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది.



దేవదానవులు అమృతం కోసం పాలకడలిని చిలికి నప్పుడు శుక్రవారం అవతరించిన అమ్మవారిని విష్ణు పురాణం 'విశ్వమాత'గా అభివర్ణించింది. అందుకే లక్ష్మీదేవికి శుక్రవారం ప్రీతికరమైనదిగా చెబుతారు. భృగుప్రజాపతి తపస్సుకు మెచ్చి లక్ష్మీదేవి ఆయన తనయగా అవతరించినందున, ఆయన అధిపతిగా ఉన్న శుక్రవారం (భృగు వాసరం) లక్ష్మీపూజకు శ్రేష్ఠమని శాస్త్రం. శ్రావణ శుక్రవారాలు, వాటిలోనూ శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శు క్రవారమంటే అమ్మవారికి మరింత మక్కువట. కనుకనే ఆ రోజు ధనికపేద, చిన్నా పెద్దా తేడా లేకుండా సర్వులు భక్తశ్రద్ధలతో శక్తి మేరకు వరలక్ష్మీ వ్రతం చేసుకుంటారు. శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం ఆచరించాలని 'వ్రతరత్నాకరం' చెబుతోంది. అవకాశం లేనివారు ఈ మాసంలోనే ఇతర శుక్రవారం కూడా వ్రతం ఆచరించవచ్చని పెద్దలు ప్రత్యామ్నాయం సూచించారు. సత్సంకల్పంతో కోరే దేనినైనా అనుగ్రహించే తల్లి 'వర'లక్ష్మిగా లోక ప్రసిద్ధమైంది. శ్రావణ శుక్రవారం వచ్చిందంటే ఇల్లాలు అష్టలక్ష్మికి ప్రతిరూప మవుతుంది. ఈ కాలంలో దొరికే అన్ని రకాలు పూవులు, పళ్లతో అమ్మవారిని అలంకరిస్తారు. నైవేద్యంగా సమర్పించే పదార్థాలన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. సెనగ, వేరుశనగ, మినప, పెసరపప్పుల్లో, బెల్లం, మిరియాలు, నెయ్యి, చింతపండు, ఇంగువ తదితర వస్తువుల్లో విటమిన్లు, కాల్షియం, ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయని వైద్య, వ్యయసాయ నిపుణులు చెబుతారు.

ఈ వ్రత ఆవిర్భావానికి సంబంధించిన గాథ ప్రకారం... చారుమతి సాధ్వికి కలలో కనిపించిన లక్ష్మీదేవి, శ్రావణ పున్నమికి ముందు వచ్చే శుక్రవారం తనను ఆరాధిస్తూ వ్రతం చేసేవారిని అనుగ్రహిస్తానని దీవించింది ఆనందంతో ఆమె.

***'నమస్తే సర్వలోకానాం జనన్యై పుణ్యమూర్తయే***
***శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణువక్ష స్తలాలయే'*** అని కలలోనే నమస్కరించింది. మరునాడు భర్త, అత్త మామలకు ఈ విషయం తెలిపి, వారి అనుమతితో తోటి ముత్తయిదువులతో కలసి శ్రద్ధాభక్తులతో పూజ నిర్వహించి, ఆత్మప్రదక్షిణకు ఉపక్రమించింది. మూడు ప్రదక్షిణలకు గాను వారికి వరుసగా, బంగారు గజ్జెలు, హస్తకంకణాలు, సర్వభరణాలు లభించాయట. అడగకుండానే ఐశ్వర్యాన్ని ప్రసాదించిన 'అమ్మ'ను నిరంతరం పూజించాలన్న ఆకాంక్షే 'వ్రతం'గా మారిందని అంటారు.

**వ్రతవిధానం**

సర్వసంపదలకు, సర్వసౌభాగ్యహేతువైన వరలక్ష్మి వ్రతం ధ్యాన ఆవాహనలతో ప్రారంభమై షోడశోపచార పూజ, అంగపూజ, అష్టోత్తరశత (సహస్ర) నామాలతో కొనసాగి, వ్రతకథతో పరిసమాప్తమవుతుంది. ఇది వ్రతం కనుక శాశ్వత విగ్రహం కాకుండా, పాత్ర (బిందె/కలశం)మీద కొబ్బరికాయను పెట్టి, ఆసీనురాలైన లక్ష్మీదేవిలా ప్రతిమను సిద్ధం చేసుకోవాలి. గణపతి/విష్వక్సేనులను పంచోపచారాలతో (స్నానం,అర్చన, నైవేద్యం, ప్రదక్షిణం, నమస్కారం) అర్చించి, అమ్మవారిని విధివిధానాలతో ఆ కలశంలోకి అవాహనం చేస్తారు. సప్త మాతృకలను పూజిస్తూ (కౌమారి పూజ)వారిలో ఒకరైన స్కందమాతను ప్రధానంగా అర్చిస్తారు. వస్త్రాభరణాలతో అలంకృతయైన స్త్రీమూర్తిని సాక్షాత్తు లక్ష్మీ స్వరూపంగా సంభావించడం ఈ వ్రతం నాటి ప్రత్యేకత. వ్రత కథా శ్రవణం తరువాత మహిళలు మంగళహారతులు ఇస్తూ ఆలపించే...

**ఎట్లా నిన్నెత్తుకొందునమ్మా**


వరలక్ష్మీ తల్లీ..! ఎట్లా నిన్నెత్తుకొందూనమ్మా' మంగళ హారతిపాట తెలుగు నాట అత్యంత ప్రసిద్ధం. 'జగాలను మోసే తల్లివి. ఆయువృద్ధి అష్టైశ్వర్యాలు, అయిదోతనం ప్రసాదించే అమ్మవు. ఏడేడే లోకాల భారాన్ని భరించే తల్లివి. సామాన్య మానవులం నిన్ను ఎలా ఎత్తుకుని మోయగలం' అనే అర్థంలో పాట సాగుతుంది.

వ్రతకర్తలు ముత్తయిదువలకు...


**'ఇందిరా ప్రతిగృహ్ణాతి ఇందిరా వై దదాతి చ!**
**ఇందిరా తారికా ద్వాభ్యామ్ ఇందిరాయై నమో నమః'** (తోటి ముత్తయిదువా! ఈ వ్రత పరిసమాప్తితో మనిద్దరం లక్ష్ములమే. మనందరిలోనూ చేతి తోరా ల్లోనూ లక్ష్మి ఉందని గ్రహించాను. లక్ష్మీ స్వరూపిణీవై దీనిని స్వీకరించు) అని వాయనం ఇస్తారు.

సర్వసంపదలు అనుగ్రహించే వరలక్ష్మిని శ్రావణంలోనే కాదు... నిరంతరం అర్చించాలి. పసుపు, కుంకుమ, పూలు, సుగంధద్రవ్యాలు, ఆవునేతితో వెలిగే జ్యోతి రూపంలోనూ గౌరీదేవి కొలువై ఉంటుందని, అందుకే ఇంటికి వచ్చిన ముత్తయిదువులకు మంగళకరమైన వస్తువులు ఇచ్చి ఆశీర్వాదం పొందుతుంటారు. ఈ వేడుకల వల్ల ఆధ్యాత్మికతే కాక పాటు సామాజిక బంధాలు పటిష్ట మవుతాయి. పేరంటం వేడుకలో ఇచ్చిపుచ్చు కోవడంతో పాటు స్నేహభావం, సహకార భావం పెంపొందే అవకాశం.

**'పద్మాసనే పద్మకరే సర్వలోక పూజితే**
**నారాయణప్రియే దేవి సుప్రీత భవసర్వదా'**



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్




35

# రామనామ ఉచ్చారణతో 'గోస్వామి' జననం

సమాజంలో అనేకములైన విభిన్నతలు ఉన్నప్పటికీ వాటన్నింటిలో అంతర్లీనమై ఉన్న ఏకత్వాన్ని తులసీదాసు దర్శించాడు. ఆ క్షణంలోనే ఆయన ముఖంలోంచి అమృతధార వెలువడింది. "సీయ రామమయ సబ్ జగ్ జానీ కరే ప్రణామ జోరి జుగ్ పానీ" సాధుసజ్జన సాంగత్యంలోని మహత్వాకర్షణ, శాస్త్రాధ్యయనం, దేశదర్శనం తర్వాత కూడా తనకు జన్మ ప్రసాదించిన నగరాన్నిఆయన మరచిపోలేదు. ఒకరోజున ఆ నగరాన్ని దర్శించాలనే కుతూహలంతో బయలుదేరి వెళ్లాడు. అక్కడి ప్రజలు ప్రజలు ఆయనను గుర్తించి ఆత్మీయతతో ఆదరించి, అతనికి వివాహం కూడా జరిపించారు. అంతకు ముందు ఆయన జీవితంలో వచ్చిన ఆకర్షణలన్నింటి కంటే అధికంగా, తన జీవితనౌక అర్ధాంగి ఆకర్షణ ప్రవాహంలో అనంత వేగంతో పయనించసాగింది. ఆ నదీప్రవాహం వేగంగాని, దానిలోని సుడిగుండాలు గాని అనేకములైన సర్పాలుగాని, అల్లకల్లోలం చేసే కుంభవృష్టిగాని, ఆయన జీవన నౌకను అడ్డుకొన లేకపోయాయి. ఆయన జీవన పథంలోని వక్రాలోచ నలను అతని భార్య గుర్తించింది. కాలుతున్న ఇనుముపై కమ్మరి దెబ్బవేసి వంచినట్లు, సరయిన సమయం చూసి అతని విషయ మోహత్వానికి ఆమె ఒక అడ్డు దెబ్బ వేసినది.సరైన కాలంలో లక్ష్య ఛేదనం జరిగితే ఫలితమెందుకు రాకుడా ఉంటుంది? అప్పటి నుంచి జీవితం మీద చూపే శ్రద్ధ భార్య మీద చూపుతూ ఆ ప్రేమ ప్రవాహం ద్వారా ఏకాగ్రతతో, శ్రీరామచంద్రుని వైపు ప్రవహింపచేశాడు. చరాచర జగత్తునంతా శ్రీరామచంద్రుని కోసం గాలిస్తూ ఆయన దర్శనం లభించేవరకూ విశ్రమించలేదు.

మొగలాయి తరంలో అక్బరుకాలం మనలను కట్టివేసే మోహజాలం వంటిది. ఆ జాలంలో పడి బయటకు వచ్చినవారెవ్వరూ లేరు. కాని అనన్య ఉపాసనాపరుడైన ఆయన విస్పష్టమైన మాటలలో ఉద్ఘాటించాడు. "కహా మోకో సి కేరీ సోకామ్." సామ, దాన, భేద, దండములనే చతుర్విధోపాయాలతో ఆనాటి పాలకులు మన దేశాన్ని స్వాధీనం చేసుకొనే రోజులలో దానికి విజయవంతమైన ప్రతీకారం చేసి, లోభ, మోహాది గుణాల వలలో పడి, మిథ్యాహంకార గ్రస్తమైన దేశానికి రాముని, రామరాజ్యం ఆదర్శాన్ని చూసి మొత్తం సమాజంనంతటినీ ద్వేష విభేదముల నుంచి లేవనెత్తి సార్థక జన్ముడైన రామభక్తుని రూపంలో నిలచిన ప్రజా నాయకుని 'రామచరిత మానస' కర్త గోస్వామి తులసీదాస్‌గా గుర్తిస్తాం. ఆయనకు అనేక విఘ్నాలు ఎదురైనా, అచంచలంగా నిలబడ్డాడు. తన ముందు నిలిచిన రాగ, ద్వేష, మోహ, మాత్సర్యాలను తన నిస్సంగత్వంతో ఎదిరించాడు. శ్రేయ, ప్రేముల విశ్లేషణం జరిపి సమాజాన్ని శ్రేయస్సుముఖము చేశాడు. మంచి చెడుగుల మధ్యనున్న అంతరాన్ని, వాటి లక్షణాన్ని తెలిపి, మోహగ్రస్తమైన సమాజానికి దివ్యదృష్టిని ప్రసాదించాడు. నిజంగా రాష్ట్ర పోషకత్వాలై ఒకే పరతత్వమును ఉద్దేశించే శైవ, శాక్తేయ, వైష్ణవ గాణపత్యాది విభిన్న పద్ధతుల మధ్య, మిథ్యాహంకార మూలకాలు ఉద్భవించి, ఛిన్నాభిన్నం చేసిన ఫలితంగా అంతః కలహాలతో నిండి ఉన్న సమాజానికి, విశాల పరివార పరివృతుడైన శంకరుని, తన ఉపాస్యదైవం శ్రీరామ సాక్షాత్కారం పొందాడు. శంకరుని నోట అఖండ శ్రీరామ నామజపం, శ్రీరామునితో శివలింగ ప్రతిష్ఠ చేయించి ఏకత్వాన్ని నిరూపించిన రాష్ట్ర జీవన అఖండత్వాన్ని, ఏకత్వాన్ని ఆయన ప్రతిపాదించాడు. శంకర, శ్రీరాముల ఏకత్వాన్ని చూచిన తర్వాత, పార్వతీ, గణపతులు తద్భిన్నులని ఎవరూహించగలరు? కనుకు ఎన్ని విభిన్న పంథాలైనా సరే. అన్నీ రాష్ట్ర రూపి, లేక 'జనతా జనార్దన' రూపి అయిన ఒకే పరతత్వాన్ని చేరతాయని నిజమైన రామభక్తుడుగా, రాష్ట్రభక్తిని ఆయన ప్రతిపాదించాడు.

రామరూపమైన అమరసూత్రంలో సమాజము నంతకు బంధించి, నిజమైన మంత్రదాతగా సమాజంలో వెలుగొందిన శ్రీ తులసీదాస్ జీవితము ధన్యము. చిరస్మరణీయము, జగద్వంద్యము

– రుషి మునిసింహ

'జాగృతి' 18.08.1962 సంచిక నుంచి

ఆధ్యాత్మికం

మన రుషులు


# సర్వశాస్త్ర తత్త్వజ్ఞుడు శుకమహర్షి



వ్యాసుని కుమారుడు. మహేశ్వర వర ప్రసాది. పంచభూతాలు సమ్మేళనంతో ఏర్పడేంత శక్తి గల కుమారుడు కలగాలన్నది వ్యాసుని కోరిక. అందుకు శివుని గురించి నూరేళ్ల తపస్సు చేసి వరం పొందాడు. అరణి మథన సమయంలో చిలుక రూపంలో ఉన్న ఘృతాచి అనే అప్సరసకు పుట్టడం, ఆతని ముఖం మొహం చిలుక ఆకారంలో ఉండడంతో శుకుడు అని పేరు వచ్చిందని గాథ. పార్వతీ సమేత పరమశివుడు ఆ బాలునకు ఉప నయనం చేశాడు. దేవేంద్రుడు కమండలం, దేవతలు దివ్యవస్త్రం ప్రసాదించారు. శుకుడు తండ్రి అనుమతితో బృహస్పతిని గురువు చేసికొని ధర్మశాస్త్రం, రాజనీతి అభ్యసించగా, తండ్రి వ్యాసుడు సృష్టి రహస్యాలను, ఎన్నో నిగూఢ అంశాలను బోధించాడు. తండ్రి సూచనతో జనకుని వద్ద శిష్యరికం చేశాడు. పితృగణాధిపతి కుమార్తె పీవరిని పెళ్లాడగా, వారికి నలుగురు పుత్రులు (కృష్ణ, గౌరప్రభ, దేవశృత, భూరి), కుమార్తె (కీర్తి) జన్మించారు.వ్యాస విరచిత 'భాగవతం' ప్రచార కర్తవ్యాన్ని స్వీకరించిన వారిలో శుకుడు ఒకరు. ఈయన దానిని గంధర్వ యక్ష రాక్షసులకు చదివి వినిపించాడు. తక్షకుడి విషంతో వారం రోజుల్లో మరణించేలా శాపాన్ని పొందిన పరీక్షిత్తు మహారాజుకు భాగవత కథలను వినిపించాడు. ఎక్కడైనా కేవలం ఆవుపాలు పితికే వ్యవధి

# 'ధర్మ'రాజు అంటే – సమాజ సంఘటన

35




ధర్మం అంటే ఏమిటి? ఇదొక పెద్ద ప్రశ్న. చిక్కు ప్రశ్న. సులభంగా చెప్పేదయితే ధర్మాన్ని గురించి లక్ష శ్లోకాల భారతం ఎందుకు వ్రాస్తాడు వ్యాసుడు? ధర్మాన్ని గురించి తెలుసుకోవటం కష్టం. ధర్మాన్ని గురించి చెప్పటం ఇంకా కష్టం. అది అత్యంత సూక్ష్మంగా ఉంటుంది. పరమగహనంగా ఉంటుంది. దురవగాహంగా ఉంటుంది. అయితే ధర్మం తెలిసేదెలా?

ధర్మారాజే ధర్మం అంటే. ధర్మరాజు ఒక దృష్టాంతం. ధర్మరాజు కథ ధర్మానికి ఒక నిర్వచనం. కథ ద్వారా మార్గదర్శనం అన్నమాట. ఆయన తమ్ములతో కలిసి ఖాండవ ప్రస్థాన్ని పరిపాలిస్తు. న్నాడు. ప్రజలను పుత్రులవలె ప్రేమిస్తున్నాడు. ప్రజలకు ధర్మరాజు అంటే దేవుడే. ఆయన్ని ద్వేషించే వాడు రాజ్యంలో ఒక్కడు కూడా లేడు, ఇటువంటి స్థితిఉన్నవాడే రాజు. ఆ రాజ్యంలోని ప్రజలు ఎవ్వరూ ద్వేషించరు కాబట్టి ధర్మరాజుకు అజాతశత్రువు అనే పేరు వచ్చింది. తనను ద్వేషించే దుర్యోధనుడిపైన కూడా ధర్మరాజుకు ద్వేషం లేదు. 'దుర్యోధనా' అని పిలిచేవాడు కాదు. "దు" అనే శబ్దం "చెడ్డ" అనే అర్థం ఇస్తుంది. కనుక "సుయోధనా!" అని పిలిచే వాడు.

కృష్ణుడి సలహా మేరకు రాజసూయ యాగం తలపెట్టాడు 'రాష్ట్రపతి' అయిన ధర్మజుడు. దిగ్విజయం కోసం ఉత్తర దిశకు అర్జునుడు, తూర్పునకు భీముడు, దక్షిణానికి సహదేవుడు, పడమటకు నకులుడు వెళ్లారు. అలా నలుగురు తమ్ములు నాలుగు దిక్కులను జయించుకొని వచ్చారు. రాజసూయ యాగం మొదలయింది.

ధర్మరాజు గొప్ప సంఘటనా శాస్త్రవేత్త, గొప్ప సంయోజకుడు. ధర్మశీలి అని చెప్పటంలో భావం అదే అసలు. సమష్టి జీవనం సుఖమయంగా సాగా లంటే, అందులో అంతర్భాగమైన వ్యక్తులు కూడా సుఖపడాలంటే ఏది మార్గమో అదే ధర్మం అని సామాన్యంగా చెప్పేమాట. ఇలాంటి సమష్టి జీవన నియమాలు ధర్మరాజుకు తెలిసినంతగా ఎవరికీ తెలియవు. ఒకానొక సమయంలో భీష్ముడు కూడా తటపటాయించవలసి వచ్చింది దారి తెలియక. 'ధర్మజుడే చెప్పాలి' అన్నాడు ఆయన. ఆనాడు ధర్మ రాజుకు సందేహాలు తీర్చినవాడే కావచ్చు. కాని క్లిష్ట సమయంలో సద్యఃస్ఫురణ ఉండవద్దూ? ధర్మ రాజుకు ఈ లక్షణంఉంది. ఆయన మనస్సులోకి అసత్యం ప్రవేశించదు. అధర్మం స్ఫురించదు. ఏది స్ఫురిస్తుందో అది ధర్మమే అయి తీరుతుంది. ఇదే స్థితి.

అంతెందుకు...రాజసూయ యాగమే ఉంది. యాగం అంటే మాటలా? చాలా వ్యవస్థ కావాలి. అనేక వేలమంది వస్తారు ఒకచోట ఉంటారు. వచ్చే వారిలో విప్రులు ఉంటారు. విద్వాంసులుంటారు. రాజులుంటారు, సామంతులుం టారు. ఇంతమందికీ వసతి ఏర్పాట్లు చేయాలి. వండివార్చాలి. మంచి చెడూ ఉంటాయి. అతిథి సత్కారాలుంటాయి. సువ్యవస్థితమైన పద్ధతిలో జరగాలి అన్నీ. దీని అంతటికీ ఎంతో పైకం ఖర్చు అవుతుంది.

ఇదంతా సవ్యంగా జరగాలంటే ముఖ్యంగా యోజకత్వం ఉండాలి. అంటే ఏమిటి? నలుగురినీ కలిపి ఉంచే నేర్పు కావాలి? ఎవరు ఏ పనిచేయ గలరు అనేది తెలియాలి. వారికి ఆ పని అప్పగించే నేర్పు ఉండాలి. అంటే వారికి వచ్చిన పని ఇవ్వాలి. 'నచ్చిన పనే చేస్తున్నాం' అని వాళ్లూ అనుకోవాలి. వాళ్లమీద తనకు నమ్మకం ఉండాలి. వారికి తనపై గౌరవం ఉండాలి. ఎంత కష్టమయిన విషయం? ఎంత ఓర్పు అవసరమయిన విషయం. ధన కనక వస్తు వాహనాలు ఉండగానే సరిపోదు.

రాజసూయ యాగంలో సామంత రాజులందరూ కప్పాలు తెచ్చియిస్తున్నారు. కప్పాలు వసూలు చేయాలి. దర్పం గల దుర్యోధనుడికి ఈ పని ఇచ్చాడు యుధిష్ఠిరుడు. వంటలో ప్రవీణుడు దుశ్శాసనుడు. అతనిని భోజన విభాగ అధిపతివి అన్నాడు. జమ ఖర్చులెక్కలున్నాయి. డబ్బు దాచిపెట్టి, అవసరమై నప్పుడు ఇవ్వాలి. ఈ పని విదురుడిది. వేదవేత్తలతో బ్రాహ్మణులు వస్తున్నారు. వారిని పూజించే పని గురు పుత్రుడే అశ్వత్థామది. భీష్మ ద్రోణులు పర్యవేక్షకులు. ఏ పనిఅయింది? ఏ పని కాలేదు? అనేవి చూస్తుం టారు. ఇక కృష్ణుడికి ఏం పనిచెబుతాడు? కృష్ణుడే స్వీకరించాడు తన పనిని. యాగానికి వచ్చే బ్రాహ్మణోత్తముల పాదాలు కడిగి తన ఉత్తరీయంతో తుడిచేపని.

వైశంపాయన

'జాగృతి' 19.06.1982 సంచిక నుంచి

---

కంటే (నేటి పరిభాషలో అర్ధగంటకు లోపే) నిలవని ఆయన, పరీక్షిత్తు నగరంలో ఏడు రోజులు విడిది చేసి భాగవత కథలు వినిపించడం ద్వారా ఆయనకు మోక్ష మార్గాన్ని చూపాడు. శుకుడు ఎంత జ్ఞానో అంత పసిబాలుడి మనస్తత్వం కలవాడు.విషయ వాంఛలకు అతీతుడు. ఆయన ఆకాశగంగ మార్గం నుండి వెళ్తున్నప్పుడు అక్కడ స్నానం ఆచరిస్తున్న అప్సరసలు ఎంత మాత్రం సిగ్గు ప్రదర్శించే వారు కాదు. శుక బ్రహ్మ రూప సౌందర్యానికి ముగ్ధురాలై వలచిన రంభను నిరాకరించిన నిష్ఠాగరిష్ఠుడు. నిరంతరం దైవ చింతనలో మునిగిపోయే ఆయన శరీరంపై వలువలను పట్టించుకునేవాడు కాదట.

ఒకనాడు నారద మహర్షిని దర్శించుకున్న శుకుడు 'జన్మకు సార్థకమైనది ఏది?' అని ప్రశ్నించగా, 'యోగసిద్ధి పొందటం ఉత్తమం'అని నారదుడు ఉపదేశించాడు. తండ్రి అనుమతితో కైలాస పర్వతంపై తపస్సు చేసి యోగసిద్ధిని పొందుతాడు. కొంత కాలానికి అక్కడికి వెళ్లిన నారదుడికి 'ఆత్మ యోగం' గురించి చెప్పి ఆకాశంలోకి ఎగిరిపోతాడు శుకుడు. అలా వెళుతూ, అక్కడి పక్షులతో, 'నా తండ్రి వచ్చి శుకా అని పిలిస్తే 'ఓయ్' అని పలకండి' అని చెబుతాడు. కుమారుని వియోగం భరించలేని వ్యాసుడు కైలాసానికి వచ్చి దుఖిఃస్తుండగా,'నీవు కోరినట్లే పుత్రుడు జన్మించాడు. నీ కోరిక మేరకే శక్తిమంతుడై ప్రకాశిస్తున్న వేళ వగపు అవసరం లేదు'అని శివుడు ఓదార్పుపలికాడు. కలియుగదైవం శ్రీనివాస పద్మావతి పరిణయంలో శుకమహర్షి పాత్ర కీలకమైదని శ్రీవేంకటాచల మహాత్మ్యం పేర్కొం టోంది. శుకుడి వంటి తత్త్వజ్ఞుడు, యోగీశ్వరుడు, తపస్వి మూడు లోకాలలో లేరన్నది విజ్ఞుల మాట.

–రామచంద్ర రామానుజ

---

### వివేకానంద సూక్తిశతి

**So long as there is fear, it is not love. Love never asks, never begs, Love loves for the sake of love itself**




ప్రేమయున్నచోట బెదరుట యుండదు
ఉండబోదు స్వార్థయొక్కరవ్వ
ప్రేమపదము మరచి ప్రేమించుటే గొప్ప
వినుడి స్వామి సద్వివేకవాణి!!



బండిరాజుల శంకర్

**తెలంగాణలో విశ్వవిద్యాలయాల నిర్వహణ గాడితప్పింది. నిధులు, నియామకాలు లేక కునారిల్లుతున్నాయి. ఫలితంగా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. దీంతో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెచ్చుకున్న పేరు ప్రతిష్టలు మసకబారి పోతున్నాయి. అన్నింటికీ మించి విద్యార్థులకు, అభ్యర్థులకు నాణ్యమైన బోధన కనుమరుగైపోతోంది. ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత ప్రమాణాలను పెంపొందించుకోవాలన్న విద్యార్థులు, ఉద్యో గార్థుల కల.. కళ తప్పిపోతోంది. గత బీఆర్ఎస్ హయాం నుంచి మొదలు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ విద్యావ్యవస్థపై అవసరమైనంత ప్రాధాన్యత కనిపించడం లేదు. ఈ కారణంగా ప్రభుత్వాలు మారినా.. యూనివర్సిటీల పరిస్థితి షరా మామూలుగానే ఉంటోంది.**




# సమస్యల నిల

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత విద్యాప్రమాణాలు పెరుగుతాయని, విశ్వ విద్యాలయాల్లో అత్యున్నత సదుపాయాలు కల్పిస్తారని అందరూ భావించారు. కానీ, దాదాపు దశాబ్ద కాలంగా నియామకాలు చేపట్టడం లేదు. వీసీల నియామక ప్రక్రియపై అంతగా దృష్టి పెట్టలేదు. నిధుల కేటాయిం పులు కూడా ఆశించిన స్థాయిలో లేవు. ఫలితంగా విద్యావ్యవస్థ మనుగడకే ప్రమాదం పొంచి ఉన్న పరిస్థితులు భయాందోళనలు కలిగిస్తు



సీఎం రేవంత్



మాజీ సీఎం కేసీఆర్

న్నాయి. మొన్నటికి మొన్న యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల పదవీకాలం ముగిసిపోగా, వీసీలను నియమించాల్సిన ప్రభుత్వం.. ఐఏఎస్ అధికారులకు ఇంచార్జ్ వీసీలుగా బాధ్యతలు అప్పగించింది. ఇక, పూర్తిస్థాయి వైస్ ఛాన్సలర్ల నియామకం ఎప్పటికి జరుగుతుందో, యూనివర్సిటీల్లో పరిస్థితులు ఎప్పటికి కుదుటపడతాయో తెలియని పరిస్థితి. వీసీల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక బోధన, బోధనేతర సిబ్బంది విషయం చెప్పనక్కర్లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

ప్రతిష్టాత్మకమైన, వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ మొదలుకొని.. తెలంగాణ లోని మొత్తం 11 యూనివర్సిటీల్లోనూ పరిస్థితి ఇలాగే ఉంది. విద్యా ప్రమాణాలు రోజు రోజుకూ క్షీణించిపోతున్నాయి. 70 శాతం బోధనా సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడంలో గత ప్రభుత్వం గానీ, ఇప్పటి ప్రభుత్వం గానీ నిర్లక్ష్యం గానే వ్యవహరిస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది కలిపి మొత్తంగా 4,500 ఖాళీలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. కాంట్రాక్టు, తాత్కాలిక సిబ్బందితో బోధన అరకొరగానే సాగుతోంది. నాణ్యమైన బోధన అందక నానాటికీ ప్రమాణాలు పడిపోతున్నాయి. ఇక, పరిశోధనల జాడే కనిపించడం లేదు. అంతేకాదు.. యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలకూ కొరతే ఉంది. కనీస సౌకర్యాలకూ కరవే.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు నామ్‌కే వాస్తేగా మారిపోయాయి. పరిశోధనల మాట పక్కన బెడితే.. సాధారణ విద్యా ప్రమాణాలు కూడా రోజురోజుకూ పడిపోతున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం, నిధుల కొరత, మౌలిక సదుపాయాల లేమికి తోడు బోధనాసిబ్బంది పోస్టుల్లో చాలా వరకు ఖాళీగా ఉండటంతో.. విశ్వ విద్యాలయాల్లో చదువు క్రమంగా గతి తప్పుతోంది. యూనివర్సిటీలు ఇచ్చే సర్టిఫికెట్లతో ఉద్యోగాలు రావడం లేదని నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ కూడా నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ – న్యాక్ గుర్తింపులో వెనుకబడి ఉంది. ఈ యూనివర్సిటీ ర్యాంకు యేటేటా దిగజారుతోంది. రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. యూనివర్సిటీల్లో సమస్యలు తిష్ట వేశాయని, వాటిని పరిష్కరించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాలు చెబుతున్నా.. నిధులు మాత్రం కేటాయించడం లేదు.

రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోనూ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లే కాకుండా.. బోధనేతర సిబ్బందికి సంబంధించిన ఖాళీలు కూడా భారీగానే పేరుకు పోయాయి. ఏటేటా పదవీ విరమణలు జరుగుతున్నప్పటికీ, వారి స్థానంలో నియామకాలు మాత్రం జరపడం లేదు. సిబ్బంది నియామకాల భర్తీకి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో బుట్టదాఖ లయ్యింది. వీసీల ద్వారా కాకుండా.. కమిటీల ద్వారా నియామ కాలు చేపట్టాలని భావించింది. కానీ ఆ ప్రతిపాదన ముందుకు పడలేదు.

ఈ ఏడాది మేలోనే అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల పదవీకాలం పూర్తయింది. కొత్తవారి నియామకం కోసం సెర్చ్ కమిటీలు వేశారు. ఆశావ హుల నుంచి దరఖాస్తులు కూడా తీసుకు న్నారు. కానీ ఆ కమిటీలు ఇప్పటి దాకా సమావేశం కాలేదు. వైస్ ఛాన్సలర్ల నియామకం జరిగితే తప్ప యూని వర్సిటీల్లోని బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ సాధ్యం కాదు. ఆ ఖాళీలు భర్తీ చేస్తే తప్ప విశ్వవిద్యాలయాల్లో బోధన గాడినపడే పరిస్థితి లేదు.

రాష్ట్రంలోని మొత్తం 11 యూనివర్సిటీల్లో 2,828 పోస్టులకు గానూ, 1,869 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే 70శాతం వరకు బోధనా సిబ్బంది లేరు. ఇలా ఉంటే విశ్వవిద్యాలయాల్లో బోధన ఎలా సాగుతుందని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు.



# యాలు విశ్వవిద్యాలయాలు

పరిశోధనలు ఎలా సాధ్యమవుతాయని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2017లోనే యూనివర్సిటీల్లో 1,528 ఖాళీలున్నట్టు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించింది. 1,061 పోస్టులను భర్తీ చేయాలని కూడా నిర్ణయించింది. కానీ ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఎప్పుడూ ఏదో ఒక కారణంతో నియామకాలు ఆగిపోతూనే ఉన్నాయి. 2021 జనవరి నాటికి ఖాళీల సంఖ్య 1,869కు పెరిగింది. ఇందులో 248 ప్రొఫెసర్, 781 అసోసియేట్ ప్రొఫెసర్, 850 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆ తర్వాత మరిన్ని పోస్టులు కూడా ఖాళీ అయ్యాయి. మరోవైపు.. బోధనేతర సిబ్బంది ఖాళీలు కూడా భారీగానే ఉన్నాయని గుర్తించారు. మొత్తంగా 4,500కు పైగానే పోస్టులు యూనివర్సిటీల్లో భర్తీ చేయాల్సి ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

రాష్ట్రంలోనే కీలకమైన ఉస్మానియా యూనివర్సిటీలోనూ ఫ్యాకల్టీ కొరత తీవ్రంగా నెలకొంది. అన్ని విభాగాల్లోనూ కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ లెక్చరర్లతోనే బోధన చేయిస్తున్నారు. సీనియర్ ఫ్యాకల్టీ లేకపోవడంతో పరిశోధనలు ముందుకు సాగడం లేదు. పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయిలో కూడా బోధన మొక్కుబడిగా ఉందనే విమర్శలు నెలకొన్నాయి. ల్యాబ్‌లలో అవసరమైన పరికరాలు, రసాయనాలు, ఇతర మౌలిక వసతులు కూడా అందుబాటులో లేవంటున్నారు. జేఎన్‌టీయూహెచ్‌లోనూ ఇదే దుస్థితి నెలకొంది. నిజాం కాలేజీ, కోఠిలోని ఉమెన్స్ యూనివర్సిటీలోనూ చాలా కోర్సులకు ఫ్యాకల్టీ లేదన్న వాస్తవం విద్యావేత్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. అంతేకాదు.. రాష్ట్రంలోని మరికొన్ని యూనివర్సిటీల్లో లెక్చరర్ల సమస్యను పరిశీలిస్తే.. ఉస్మానియా విశ్వవిద్యాలయం తర్వాత చెప్పుకోదగ్గ ది కాకతీయ యూనివర్సిటీ. ఇక్కడ పొలిటికల్ సైన్స్, ఎడ్యుకేషన్ వంటి విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకులు ఒక్కరు కూడా లేరు. ఈ యూనివర్సిటీ పరిధిలోని కొత్తగూడెం ఇంజనీరింగ్ కాలేజీలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కరీం నగర్‌లోని శాతవాహన వర్సిటీలో మ్యాథ్స్, ఫార్మసీ, బోటనీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో రెగ్యులర్ లెక్చరర్లు లేరు. మహబూబ్‌నగర్‌లోని పాలమూరు విశ్వ విద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఎంబీఏ, ఎంఎస్‌డబ్ల్యూ విభాగాలకు ఒక్క రెగ్యులర్ ఫ్యాకల్టీ కూడా లేకపోవడంతో.. కాంట్రాక్టు లెక్చరర్లతో అరకొరగా బోధన కొనసాగిస్తున్నారన్న విమర్శలున్నాయి. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో చూసినా కొన్ని విభాగాల్లో ఒక్క ప్రొఫెసర్ కూడా లేని పరిస్థితి ఉంది. కీలకమైన ఇంజనీరింగ్ విభాగంలో 48 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగతా విభాగాల్లోనూ రెగ్యులర్ అధ్యాపకులు నామమాత్రంగానే ఉన్నారు. అటు.. నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో మ్యాథ్స్, ఎకనామిక్స్, ఫార్మస్యూటికల్స్, కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకులు అసలు లేరు.

బోధనా సిబ్బంది కొరత, కొత్త నియామకాలు జరగకపోవడం కారణంగా రాష్ట్రంలోని మొత్తం 11 విశ్వవిద్యాలయాల్లో 1,365 మంది కాంట్రాక్టు లెక్చరర్లు పనిచేస్తున్నారు. వాళ్ల సంఖ్య కూడా సరిపడా లేకపోవడంతో కాంట్రాక్టు లెక్చరర్లపైనే విపరీతమైన పనిభారం పడుతోంది. అసలే చాలీచాలని జీతాలకు తోడు పనిభారం వల్ల ఇబ్బందిపడుతున్నామని కాంట్రాక్టు లెక్చరర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను రెగ్యులర్ చేస్తామని ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం, ఆశలు పెంచడం తప్పితే.. ఆ హామీలు నెరవేర్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బోధన, బోధనేతర సిబ్బంది మాత్రమే కాదు.. దాదాపు అన్ని యూనివర్సిటీల్లో మౌలిక వసతుల పరిస్థితి కూడా చాలా దారుణంగా ఉంది. తాగునీటి సౌకర్యం కూడా సరిగా ఉండటం లేదని విద్యార్థులు ఫిర్యాదులు చేస్తున్నారు. హాస్టళ్లు, టాయిలెట్ల పరిస్థితి దారుణంగా ఉంటోందని వాపోతున్నారు. పాలమూరు వర్సిటీ హాస్టళ్లలో గదుల తలుపులు, కప్‌బోర్డులు విరిగిపోయాయి. శాతవాహన వర్సిటీలో ఫార్మసీ కళాశాల భవనాలు నామమాత్రంగా ఉన్నాయి. ఉస్మానియా వర్సిటీ భవనాల నిర్వహణ సరిగా లేదు. కొన్ని శిథిలావస్థకు చేరాయి. వీటిని బాగు చేయా లంటే నిధుల కొరత వెంటాడుతోందని అధికారులు చెబుతున్నారు.

పై పరిస్థితులకు గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రధాన కారణమైతే.. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే అలసత్వాన్ని కొనసాగిస్తోంది. వైస్ చాన్స్‌లర్ల పదవీకాలం ముగియడంతో.. ప్రభుత్వం ఒక్కో యూనివర్సిటీకి ఒక్కో ఐఏఎస్ అధికారిని ఇన్‌చార్జి వీసీగా నియమించింది. ఈ మేరకు గత మేలో ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని మొత్తం పది విశ్వవిద్యాలయాల వీసీల పదవీ కాలం మే 21వ తేదీతో ముగిసింది.

వాస్తవానికి వీసీల పదవీ కాలం ముగియక ముందే కొత్తవారిని ఎంపిక చేయాల్సి ఉంటుంది. వీసీల నియామకం కోసం దాదాపు అన్ని యూనివర్సిటీలకు సెర్చ్ కమిటీలను నియమించారు. వీసీ పోస్టుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆ కమిటీ పరిశీలించి.. అన్ని అర్హతలున్న వారి జాబితాను ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుంది. ఆ తర్వాత నియామకాలు ఉంటాయి. కానీ సెర్చ్ కమిటీలు ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో అయితే ఎగ్జిక్యూటివ్ కమిటీ కూడా ఏర్పాటు కాకపోవడంతో సెర్చ్ కమిటీని కూడా ఏర్పాటు చేయలేదు.

రాష్ట్రంలోని యూనివర్సిటీల దుస్థితి ఇలా ఉంటే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కొత్త యూనివర్సిటీకి శంకుస్థాపన చేసింది. శరవేగంగా ప్రారంభోత్సవం చేసేందుకు ఉవ్విళ్లూరుతోంది. మరి.. స్కిల్ యూనివర్సిటీపై అమితంగా శ్రద్ధ చూపిస్తున్న ప్రభుత్వం.. మిగతా యూనివర్సిటీలపైనా ప్రత్యేక దృష్టి సారించాలని విద్యావేత్తలు సలహా ఇస్తున్నారు.

**– సుజాత గోపగోని**

**సీనియర్ జర్నలిస్ట్, 6302164068**

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. పారిశ్రామిక కారిడార్ నిర్మాణానికి సహకారంతో పాటు, రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపింది. వివిధ సంస్థల సహకారంతో పై నిధులను రాష్ట్రానికి అందించడంతో పాటు భవిష్యత్తులో అవసరమైతే అమరావతికి మరిన్ని అదనపు నిధులను కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడాన్ని బట్టి చూస్తుంటే రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయని సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ఇంత పెద్ద ఎత్తున నిధుల కేటాయింపులు జరిపిన సందర్భాలు లేవు. ప్రధాని నరేంద్రమోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ రాష్ట్ర పరిస్థితిని సమీక్షించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని నిర్ణయించిన మీదట ఈ మేరకు కేటాయింపులు జరిపినట్లు తెలుస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని గతంలోనే బీజేపీ హామీ ఇచ్చింది. ఇప్పుడు మూడోసారి మోదీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాక బడ్జెట్ సమావేశాల్లో ఏపీకి పెద్ద ఎత్తున నిధులను కేటాయిస్తు న్నట్లు ప్రకటించారు.

ఐదేళ్ల క్రితం ఆగిపోయిన ప్రభుత్వ భవన సముదాయాల నిర్మాణాలకు కేంద్ర సాయంతో నిధుల సమస్య తీరినట్లయింది. శాసనసభ, సచివాలయ భవన సముదాయం, ఐకానిక్ టవర్స్ వంటి అతి కీలక భవనాల నిర్మాణానికి కూడా మార్గం సుగమమైంది. రైతులను వెంటాడుతున్న కౌలు సమస్యలూ పరిష్కారం కాబోతున్నాయి. ధ్వంసమైన రోడ్ల పునర్నిర్మాణానికి అవకాశం లభించింది. తాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌలిక సదుపాయాల కల్పన సహా అనేక పనులు నిరాటంకంగా సాగుతాయన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

**అమరావతికి వెన్నుదన్ను**

వైసీపీ ప్రభుత్వం రాజధాని అమరావతి పట్ల ఉద్దేశపూరితంగా అలసత్వం, నిర్లక్ష్యం వహించి కారణంగా అభివృద్ధికి నోచుకోక చెట్లు, పొదలతో శిథిల ప్రాంతంగా మారిపోయింది. ప్రజల వైసీపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ, మూడు రాజధానులు వద్దని, అమరావతే రాజధానిగా కావాలని తేల్చి చెప్పారు. ఇక అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయాలని కోరుతూ బీజేపీ మాత్రమే మొదటి నుంచిపోరాడుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ మేరకు రూ. 1,500 కోట్లు గతంలోనే ఇచ్చింది. రాజధాని ప్రాంతంలోని గుంటూరు, విజయవాడలకు డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలకు రూ. 1000 కోట్లు కేటాయించింది. ఎయిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది. సచివాలయం, హైకోర్టు తాత్కాలిక భవనాలు పూర్తయ్యాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవనాలతో పాటు ఎన్జీవో భవనాలు 80 శాతం పూర్తయ్యాయి. ప్రభుత్వ టైప్-1, టైప్-2 భవనాలతో పాటు ప్రధాన కార్యదర్శుల, జడ్జీల భవనాల నిర్మాణం జరుగుతోంది. శాశ్వత సచివాలయంగా ఐదు పెద్ద టవర్ల నిర్మాణం ప్రారంభం అయింది. రాజధానితో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాలను కలిపే కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి వంతెన నిర్మాణం చివరి దశకు చేరింది. సీడ్ యాక్సస్ రోడ్డు కూడా చాలా భాగం పూర్తయింది. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చాక అవి ఆగిపోయాయి. తాను గెలిస్తే అమరావతిలోనే ఉంటానని, అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన వైసీపీ అధ్యక్షుడు జగన్మోమనరెడ్డిచ, గెలిచాక మూడు రాజధానుల వాదనను ముందుకు తెచ్చారు. బీజేపీ ఆ అంశాన్ని వ్యతిరేకిస్తూ, అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది. అమరావతి ప్రాంతంలో పాదయాత్రలు చేసింది. ఆ సందర్భంలోనే పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డిపై వైసీపీ వర్గాలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

రాజధాని ప్రాంతంలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసంపూర్తి భవన నిర్మాణాలను తిరిగి ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అక్కడ మొలిచిన తుమ్మ చెట్లను తొలగించేందుకు నిధులను కూడా ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటికే అందుకు సంబంధించిన పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఐఐటీ హైదరాబాదు, ఐఐటీ చెన్నైల నుంచి నిపుణులను రప్పించి రాజధానిలో నిలిచిన నిర్మాణాల పటిష్టతలను పరిశీలించే ఏర్పాటుచేశారు. ఇక పోలవరం విషయానికి వస్తే, అది కేవలం ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి మాత్రమే కాదని, యావద్దేశానికి ఆహారభద్రత అందించే కీలక ప్రాజెక్టుగా కేంద్రం జాతికి స్పష్టం చేసింది. ఆ పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడం తమ బాధ్యతగా గుర్తుచేస్తూ వేగంగా పూర్తిచేస్తామని హామీ ఇచ్చింది. గోదావరి వరదలు తగ్గుముఖం పట్టాక పనులు తిరిగి ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ కు భారీ నిధులు కేటాయిస్తున్నట్లు కేంద్రం పార్లమెంట్‌లో ప్రకటించంతో రాష్ట్ర ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రకటించింది. భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించడాన్ని బట్టి రాష్ట్రానికి మంచిరోజులు రానున్నాయని సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.




# కేంద్రం చేయూత-పురోగమన

**పారిశ్రామిక కారిడార్‌లకు ప్రత్యేక సహకారం..**

రాష్ట్రంలో విశాఖ - చెన్నై కారిడారు, హైదరాబాదు - బెంగుళూరు కారిడార్‌లు ఏర్పాటుకు కేంద్రం గతంలోనే ఆమోదం తెలిపింది. కేంద్రం దేశ వ్యాప్తంగా గుర్తించిన 11 పారిశ్రామిక కారిడార్ల ద్వారా 32 ఇండస్ట్రియల్ ప్రాజెక్టులను అభివృద్ధి పరుస్తోంది. అందులో భాగంగా రాష్ట్రం మీదుగా మూడు పారిశ్రామిక కారిడార్లు... విశాఖ -చెన్నై; హైదరాబాదు - చెన్నై; హైదరాబాదు - బెంగుళూరు పారిశ్రామిక కారిడార్లు వెళ్తున్నాయి. వీటి ద్వారా విశాఖపట్నం, కృష్ణపట్నం, శ్రీకాళహస్తి, కొప్పర్తి (కడప), ఓర్వకల్లు (నంద్యాల) ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి కేంద్రం నిర్ణయించింది.

ఈ ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి జరిగితే ప్రత్యక్ష, పరోక్ష రంగాల్లో 5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. విశాఖ- చెన్నై, హైదరాబాదు

– బెంగుళూరు కారిడార్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, కడప జిల్లా కొప్పర్తి, నంద్యాల జిల్లా ఓర్వకల్లు పార్కులను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో నీరు, విద్యుత్, రైల్వే వంటి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మూలధన పెట్టుబడుల కోసం ఈ ఏడాది అదనపు కేటాయింపులు చేస్తామని కేంద్రం తెలిపింది. దీంతో ఈ ప్రాంతంలో పెద్దఎత్తున పరిశ్రమలు ఏర్పాటై స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెద్ద సంఖ్యలో లభించే అవకాశాలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం దేశానికి తూర్పున ఉన్న ఐదు రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళిక ప్రకటించింది. 'పూర్వోదయ' పేరుతో దీనిని అమలు చేయబోతున్నట్లు బడ్జెట్లో తెలిపింది. ప్రస్తుతం బిహార్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఈ ప్రాజెక్టును అమలు చేయబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. 'పూర్వోదయ' అంటే ఏమిటో అందులో సూక్ష్మంగా వివరించారు.





# దిశలో రాష్ట్రం

**వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ**

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలతో పాటు ప్రకాశం జిల్లాకు ప్రత్యేక గ్రాంట్లు ఇస్తామని కేంద్రం ప్రకటించింది. గతంలో ఉత్తరాంధ్రలోని 3 ఉమ్మడి జిల్లాలు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు ఏడాదికి రూ.50 కోట్ల చొప్పున ఇప్పటివరకు రూ.1,750 కోట్లు ఇచ్చింది. ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లాను కూడా ఇందులో కలిపింది. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో 8 వెనుకబడిన జిల్లాలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు రానున్నాయి. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ నిధులను కేంద్రం ఇస్తోంది. ప్రధానంగా గిరిజన ప్రాంతాలు, వెనుకబడిన వర్గాలు ఈ జిల్లాల్లో ఉండటంతో వీటికి ప్రాధాన్యం దక్కింది. రక్షిత నీటి పథకాలు, చిన్న నీటి వనరుల అభివృద్ధి ద్వారా స్థానికంగా కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకురావడం, గ్రామాల్లో దెబ్బతిన్న రహదారుల నిర్మాణం వంటి పనులకు ఈ నిధులను వెచ్చించవచ్చు. పాఠశాల భవనాలు, ఆరోగ్య కేంద్రాలు వంటి వాటికి కూడా వినియోగించవచ్చు.

**పూర్వోదయ ద్వారా కూడా సహాయం**

కేంద్ర ప్రభుత్వం దేశానికి తూర్పున ఉన్న ఐదు రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళిక ప్రకటించింది. 'పూర్వోదయ' పేరుతో దీనిని అమలు చేయబోతున్నట్లు బడ్జెట్లో తెలిపింది. ప్రస్తుతం బిహార్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే ఈ ప్రాజెక్టును అమలు చేయబోతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. 'పూర్వోదయ' అంటే ఏమిటో అందులో సూక్ష్మంగా వివరించారు. దేశానికి తూర్పున ఉన్న గల ఐదు రాష్ట్రాలూ దేవాలయ, సంస్కృతీ సంప్రదాయాల పరంగా ఎంతో సమున్నతంగా విలసిల్లాయని, ఆ పురాతన సాంస్కృతిక కేంద్రాలను మళ్లీ వైభవోపేతంగా తీర్చిదిద్ది తదనుగుణంగా ఆర్థిక కార్యకలాపాలకు ఆలవాలంగా మార్చాలనేది పూర్వోదయ ప్రణాళికగా అవగతమవుతోంది. పురాతన సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించి, పర్యాటకులను ఆకర్షించి ఆర్థిక కార్యకలాపాలు పెంచాలనేది వ్యూహంగా ఉంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో గల అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి ఉంటుంది. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల నుంచి మొదలు పెడితే కృష్ణా, గుంటూరు, రాయలసీమ వరకు సంస్కృతీ సంప్రదాయాల్లో ఎంతో ప్రఖ్యాతి ఉంది. ఇక్కడి అందమైన ప్రదేశాలను, ఆలయాలను మేళవిస్తే పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది.

**కేంద్ర సంస్థలకు నిధులు**

రాష్ట్రంలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడీ), గిరిజన విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం ఎనర్జీ(ఐఐపీఈ), సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్–రీసెర్చ్ (సమీర్), ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్ లిమిటెడ్(ఐఎస్‌పీఆర్ఎల్), విశాఖ పోర్టు ట్రస్టు, విశాఖ ఉక్కు కర్మాగారం, హిందూస్థాన్ షిప్ యార్డ్ తదితర కేంద్ర సంస్థలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో భాగంగా గుర్తించాలని నిర్ణయించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.620 కోట్లు, విశాఖ పోర్టు ట్రస్టుకు రూ.150 కోట్లు, పెట్రోలియం ఎనర్జీ సంస్థకు రూ.168 కోట్లు కేటాయించారు. ప్రధానమంత్రి స్వాస్థ్య సురక్షా యోజన కింద దేశంలోని అన్ని ఎయిమ్స్‌లకూ కలిపి రూ.2,200 కోట్లు కేటాయించారు. ఇందులో నుంచి మంగళగిరి ఎయిమ్స్‌కు కూడా నిధులు అందుతాయి.

అలాగే 2024–25 సంవత్సరానికి రాష్ట్రానికి కేంద్ర పన్నులు, సుంకాల్లో రూ.50,474.64 కోట్ల వాటా లభిస్తుందని బడ్జెట్‌లో పేర్కొన్నారు. మొత్తం పన్నులు, సుంకాల్లో ఏపీ వాటా 4.04 7%. కార్పొరేషన్ ట్యాక్స్ రూపేణా రూ.15,15 6.51 కోట్లు, ఆదాయ పన్ను–రూ.17,455.93 కోట్లు, కేంద్ర జీఎస్టీ–రూ.15,079.39 కోట్లు, కస్టమ్స్–రూ.2,228.46 కోట్లు, ఎక్సైజ్–రూ.469.73 కోట్లు, సర్వీస్ ట్యాక్స్–రూ.1.66 కోట్లు, ఇతర పన్నులు, సుంకాల రూపేణా రూ.82.96 కోట్లు లభిస్తాయి. ఇవి కాక మరిన్ని ఆర్థిక సాయాలను కేంద్రం ప్రకటించింది. వనరుల కొరత రాకుండా వివిధ రాష్ట్రాలకు రూ.లక్షన్నర కోట్ల మేర దీర్ఘకాలిక వడ్డీలేని రుణాలను కల్పిస్తామని ప్రతిపాదించారు. రాష్ట్రానికి విదేశీ రుణ సాయం లభిస్తున్న 'ఆంధ్రప్రదేశ్ రోడ్లు–వంతెనల నిర్మాణ ప్రాజెక్టు', గ్రామీణ రహదారుల ప్రాజెక్టు (రూ.150 కోట్లు), నీటిపారుదల, జీవనోపాధి మెరుగుదల ప్రాజెక్టు రెండోదశ (రూ.300 కోట్లు), అభ్యాస్ పరివర్తన్ ప్రాజెక్టు (రూ.300 కోట్లు) గురించి కూడా బడ్జెట్‌లో ప్రస్తావించారు.

మొత్తంమీద కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అధికప్రాధాన్యతను కల్పించడంతో పాటు కీలకమైన అమరావతి, పోలవరానికి పెద్ద ఎత్తున నిధులను కేటాయించారు. దీంతో పై రెండు ప్రాజెక్ట్ పరిధిలో అభివృద్ధి పరుగు పెట్టనున్నాయి.

**– టీఎన్. భూషణ్,** సీనియర్ జర్నలిస్ట్

# ఆయన స్ఫూర్తి ఓ అంతర్వాహిని

## సోమేపల్లి సోమయ్య స్మారక సభలో సోమయాజుల



**హైదరాబాద్ :**ఆర్‌ఎస్ఎస్ ఔన్నత్యానికీ, పనితీరుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఒక నమూనాగా తీర్చిదిద్దిన ఘనత స్వర్గీయ సోమేపల్లి సోమయ్యకు దక్కుతుందని శ్రీశైలం శివాజీ స్ఫూర్తికేంద్ర సంఘటనా కార్యదర్శి సోమయాజుల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ లోని(నారాయణగూడ) కేశవ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగు కళాశాలలో ఆగస్టు 4న సోమయ్యగారి వర్ధంతి సందర్భంగా స్మారక సేవ అధ్యయన సంస్థ స్మారక సభను నిర్వహించింది. స్మారకోపన్యాసం చేసిన నాగేశ్వరరావు తాను బాల స్వయంసేవక్‌గా ఉన్నప్పటి నుంచి సోమయ్యతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నదిలో అంతర్వాహినిలా 30 ఏళ్లు వివిధ క్షేత్రాలను వెనుక ఉండి ఉరకలెత్తించి స్ఫూర్తి నింపారని నాగేశ్వరరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంఘ ప్రగతికి ఆయన సాక్షిభూతులనీ, 1959నుంచి 30 ఏళ్లు వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ప్రాంతప్రచారక్‌గా ఉండి కమ్యూనిష్టుల కంచుకోటలో కూడా సంఘం విస్తరించేందుకు, స్వయంసేవకులు శాసనసభ, శాసనమండలి సభ్యులుగా నిలబడి గెలిచేందుకు, తెలంగాణలో, ఆంధ్రలో శాఖలు పెరిగేందుకు గట్టి



కృషిచేశారని గుర్తు చేశారు. రాయలసీమ కరువు సమయంలో గంజి శిబిరాలు నిర్వహించడం, 1977 దివిసీమ తుపానులో సేవా కార్యక్రమాల కోసం స్వయంసేవకులకు నేతృత్వం వహించడం, కార్మిక రంగం (బిఎమ్ఎస్) వంటి వివిధ రంగాలలో పోరాడేందుకు స్వయంసేవకులను ఆయన సంసిద్ధులను చేశారని కొనియాడారు. 1968లో ఆయనపై కమ్యూనిస్టులు దాడి చేశారు. ఇవన్నీ వారి కర్మమయ జీవనంలో భాగమయ్యాయి. 30 ఏళ్లు ఆయన తమ కాంతిని పలువురికి పంచి కార్యవిస్తరణ చేశారని అన్నారు.

ఈ సందర్భంగానే దక్షిణ మధ్య సేవాప్రముఖ్ ఎక్కా చంద్రశేఖర్ సంస్థ కొత్త కార్యవర్గాన్ని ప్రకటిం చారు. అధ్యక్షులు రేమెళ్ల వెంకటేశ్వర్లు సంస్థ గతంలో నిర్వహించిన కార్యక్రమాల నివేదికను వివరిస్తూ 'మానవీయం' పేరున సుమారు 40 సేవా సంస్థలను కలుపుతూ హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమం బాగా జరిగిందని, అలాంటి కార్యక్రమంతోబాటు మరిన్ని కార్యక్రమాలు జరిపేందుకు ఇప్పటికే 250 మంది దాతలు ముందుకొచ్చారని సభికులు కూడా సంస్థ చేపట్టాల్సిన కార్యక్రమాల విషయమై విలువైన సూచనలివ్వాలని కోరారు.

సంస్థ ఉపాధ్యక్షులు తాడేపల్లి హనుమత్‌ప్రసాద్ కార్యక్రమాన్ని నిర్వహించగా, సంస్థ కార్యదర్శి నాగశేఖర్ అతిథులను పరిచయం చేశారు. సీనియర్ ప్రచారకులు కె.వి.సత్యనారాయణ, సీనియర్ గృహస్థ కార్యకర్త సీతారామారావు, రాచపూడి పూర్ణచంద్రరావు లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సోమేపల్లి సోమయ్య అధ్యయన సంస్థ కోశాధికారి, మూగల హనుమంత రావు, కార్యవర్గసభ్యులు వేణుగోపాల్, గొట్టుముక్కల భాస్కర్, ఆర్‌ఎస్ఎస్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు భాగయ్య, వనవాసీ కల్యాణాశ్రమ అఖిల భారతీయ పెద్దలు సోమయాజులు రామచంద్రయ్య, ఏకలవ్య ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి. వేణుగోపాలరెడ్డి ఇంకా అనేకమంది ఆత్మీయులు పాల్గొన్నారు.

జ్యేష్ట స్వయంసేవకులు, జ్యేష్ఠ ప్రచారకులు, జ్యేష్ఠ కార్యకర్తలు, మహిళలు 550మంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జాగృతి యూ ట్యూబ్ ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసింది ★

## సాధు సంతుల సమావేశము

**పల్నాడుజిల్లా:** నలభైమంది సాధుసంతులతో సామాజిక సమరసత వేదికాసమావేశం పిడుగురాళ్ళ శ్రీ సాయి వృద్ధాశ్రమములో జరిగినది. అఖిల భారతీయ సంయోజక్ శ్యామ్‌ప్రసాద్ మార్గ దర్శనం. జిల్లా సంయోజకులు కొత్త రాము పర్యవేక్షణ జరిగింది.



# జాగృతి, మాధవసేవాసమితి, ఆధ్వర్యంలో పోస్ట్‌మన్‌లకు సన్మానం






**కరీంనగర్ :** మాధవసేవాసమితి ఆధ్వర్యంలో 31 జూలై 2024న పోస్ట్‌మాన్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాగృతి పత్రిక అందించడం మా బాధ్యత. వర్షం నుండి రక్షణకు రెయిన్‌కోట్ ఇవ్వడం తమకు చాలా ఆనందంగా ఉందని ఇందుకు జాగృతిపత్రిక యాజమాన్యానికి, మాధవసేవసమితి వారికి ధన్యవాదాలు తెలియచేశారు. ఆ తరువాత కరీంనగర్ ప్రధాన పోస్ట్‌మాస్టర్ తిరుపతి ప్రసంగిస్తూ తాను గతంలో పని చేసిన చోట జాగృతి పత్రిక వచ్చేదని, ఇక్కడ కూడా ఈ పత్రిక వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇందులోని విషయాలు అమూల్యమైనవి. జాగృతి యాజమాన్యం మా మీద నమ్మకం ఉంచినందుకు ఈ పత్రికను సరైన సమయంలో అందించి దాని ఎదుగుదలకు తమవంతు సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవాసమితి సహ కార్యదర్శి కామారపు ప్రసాద్, విభాగ్ వ్యవస్థాప్రముఖ్ దావులూరి మురళీధర్, జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, నగర కార్యవాహ చామ మహేశ్వర్, జాగృతి పాఠకులు పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాల పోస్ట్‌మన్‌లు 70మందికి రెయిన్ కోట్లు ఇచ్చి సన్మానించారు. దీనిపై పోస్ట్‌మన్‌లందరూ స్పందిస్తూ మా సేవలను ఎవరూ గుర్తించని ఈ సమయంలో మీరు గుర్తించి సత్కరించడం ఆనందంగా ఉందని అన్నారు. ★

# అనంతపురంలో ఆరోగ్యకార్యకర్తలకు అభ్యాస వర్గ

**అనంతపురం:** ఆగస్టు 3వ తేదీన ఆరోగ్యభారతి కార్యకర్తలకు అభ్యాస వర్గ జరిగింది. ఈ కార్యకర్తలకు క్యాన్సర్ సిపిఆర్ విరుద్ధ ఆహారాలు మానసిక వత్తిడి మొదలైన అంశాలపై ఆయుర్వేద వైద్యనిపుణులతో అవగాహన కల్పించారు. ఎవరైనా అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుంటే ప్రాథమికంగా ఎలా స్వస్తత చేకూర్చవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ మనోరంజన్‌రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి ఎలా ప్రారంభ మవుతుంది, వాటి లక్షణాలు ఏమిటి? తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ వ్యాధి ఒకటి రెండు స్టేజీలలో గుర్తించగలిగితే మందుల ద్వారా నివారించవచ్చునని తెలిపారు. ప్రముఖ గైనకాలజిస్ట్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి వచ్చే కేన్సర్ రోగాలను పరిచయం చేశారు. హృదయ సంబంధిత సిపిఆర్ ట్రీట్మెంట్ గురించి తెలియజేస్తూ ఫస్ట్ ఎయిడ్ ఎలా చేయాలో ప్రాక్టికల్‌గా చూపించారు. గోకుల్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ 18 రకాలైన విరుద్ధ ఆహారాల ద్వారా ఏర్పడే వికారాలకు ఆహార విషతుల్యము జరిగే విధానాన్ని తెలియజేశారు.

ఈ కార్యక్రమ నిర్వాహకులు దక్షిణ క్షేత్ర సంఘటన కార్యదర్శి కుమారస్వామి మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు అందరూ భవిష్యత్తులో ఆరోగ్యభారతావని నిర్మాణంలో భాగస్వాములు కావలెనని పేర్కొన్నారు. ఏడు రకాలైన టెక్నిక్స్ ద్వారా ఎలా ఆరోగ్యంగా ఉండగలమో వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ ఆయుర్వేద వైద్యంపై కార్యకర్తలకు అభ్యాస వర్గలు ఏర్పాటుచేసి ఆయుర్వేద వ్యాప్తికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యభారతి ప్రాంత కార్యదర్శి రామశర్మ, విభాగ్ ప్రముఖ్ శంకరానంద, జిల్లా కార్యదర్శి రతన్, కోశాధికారి రంజిత్ పాల్గొన్నారు. ★





# వోక్ సంస్కృతిపై పుతిన్ ధ్వజం

ఇస్లామిస్టులు, పాశ్చాత్యదేశాలూ సమాచార వ్యాప్తి పేరుతో చేస్తున్న విధ్వంసక వోక్ ఎత్తుగడలను పుతిన్ ధ్వంసం చేశారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన ఉపన్యాసంలో ప్రధాన స్రవంతిలో పెరుగుతున్న పాశ్చాత్య వోక్ ఇతివృత్తాల పట్ల ప్రపంచం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వివాహ వ్యవస్థను, జెండర్‌కు సంబంధించిన సామాజిక నిర్మితిని విధ్వంసం చేసేందుకు యత్నిస్తున్న అతివాద వామపక్ష పురోగమనవాదాన్ని ఖండిస్తూ ఇదంతా ఉక్రెయిన్‌లో వారి సైనిక చర్య విఫలమైన ఫలితంగానే ఇది జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వామపక్షవాదులు చారిత్రిక వాస్తవాలను వక్రీకరించేందుకు చేస్తున్న ప్రయత్నాలను అందరూ గమనిస్తూనే ఉన్నారని ఆయన వారిని తీవ్రంగా హెచ్చరించారు.

సమతులమైన మితవాద ప్రపంచ దృక్పథం కోసం తన అభిప్రాయాలను వెల్లడి చేయడం రష్యా అధ్యక్షుడికి ఇది మొదటిసారి కాదు. వోకిజంపై తన వైఖరిని అనేక ఉపన్యాసాలు, చర్చల సందర్భంగా పునరుద్ఘాటిస్తూనే ఉన్నారు.

'సామాజిక న్యాయం' పేరుతో పాశ్చాత్యదేశాల ప్రభుత్వాలు ఇతర దేశాలలో సాంస్కృతిక క్షీణతకు కారణమవుతున్నారంటూ ఆయన ఆరోపణలు చేయడమే కాదు, తల్లి, తండ్రి, కుటుంబం, జెండర్ సహా సంప్రదాయకంగా వస్తున్న భావనలను వదులుకోవాలంటూ వారు చేస్తున్న డిమాండ్లను ఆయన తీవ్రంగా ఖండించారు.

ఉక్రెయిన్‌లో ఎదుర్కొంటున్న పరాజయం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు అతివాద వామపక్ష వోక్ భావజాలాన్ని పాశ్చాత్యదేశాలు ప్రోత్సహిస్తున్నాయంటూ రష్యా అధ్యక్షుడు నిందిస్తూ చేసిన ఉపన్యాసం వీడియో వైరల్ అయింది. యుద్ధం ప్రారంభం అయ్యి రెండు సంవత్సరాలు పూర్తి అయినా, రష్యా ఆర్థిక వ్యవస్థను విధ్వంసంచేసి, ఒంటరినిచేయాలన్న వారి లక్ష్యం ఇప్పటివరకూ విఫలం అయిందన్నది స్పష్టం. ఈ పరిస్థితుల్లో ఐరోపాలో పెరుగుతున్న జీవన వ్యయాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు వోకిజం ఒక ఆయుధమైందని ఎద్దేవా చేశారు.



సమానత్వం, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం అన్నది అనంబద్ధతతో కూడిన పిడివాదంగా మారిందంటూ ఆయన అభివర్ణించారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఉద్యమాల నిజమైన విలువ నేడు ఎక్కడా కనిపించడం లేదన్నారు. జాతి వివక్షను ఎదుర్కోవడం, అవసరమైన, గొప్ప హేతువు

# హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియేని హతం చేసిన ఇజ్రాయెల్

గతవారం 12 మంది పిల్లల మరణానికి కారణమైన హెజ్‌బొల్లా కమాండర్ ఫౌద్ షుకర్‌ను నిర్వీర్యం చేసిన కొద్ది గంటలలోనే హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియేను ఇరాన్‌లో హత్యచేసింది. ఆయన ముగ్గురు కుమారులు ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్ చేసిన దాడులలో మరణించారు. పాలస్తీనా తీవ్రవాద గ్రూపు హమాస్ జులై 31వ తేదీన తమ అధిపతి ఇస్మాయిల్ హనియేను టెహ్రాన్‌లో హత్య చేసినట్టు ఒక ప్రకటనలో ఖరారు చేసింది. టెహ్రాన్‌లో ఆయన ఇంటిపై ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడిలో ఆయన మరణించినట్టు హమాస్ పేర్కొంది. అంతకు ముందు రోజే, హెజ్‌బొల్లా సీనియర్ కమాండర్ ఫౌద్ షుకర్‌ను హత్య చేసినట్టు ఇజ్రెయిలీ సైన్యం ఖరారు చేసింది. లెబనాన్ నుంచి అతడి నేతృత్వంలో హెజ్‌బొల్లా చేసిన రాకెట్ దాడిలో గోలన్ హైట్స్ ప్రాంతంలోని ఫుట్‌బాల్ మైదానంలో ఆడుకుంటున్న పిల్లలపై పడడంతో అందులో 12మంది మరణించారు. బాధితులు అందరూ 10-20మధ్య వారే. డజన్లమంది ఈ దాడిలో గాయపడ్డారు. దీనికి కారణమైన ఇస్లామిక్ తీవ్రవాద సంస్థకు ప్రతిగా తక్షణమే స్పందిస్తామంటూ ఇజ్రాయెలీ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ హామీ ఇవ్వడమే కాక తక్షణమే ఈ దాడి చేశారు. బీరూట్‌లో 1983లో దాదాపు 300మంది అమెరికా, ఫ్రెంచి సైనికుల మరణానికి కారణమైన బాంబుదాడిలో అతడి పాత్ర కారణంగా ఫౌద్ షుకర్ అమెరికా ప్రభుత్వ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. కాగా, ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఇజ్రాయెలీ దాడిలో తన ముగ్గురు కుమారులు, తన మనవళ్లతో సహా మరణించినట్టు హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇదిలా ఉండగా, హమాస్ మిలిటరీ కమాండర్ మహమ్మద్ డీయిఫ్‌ను హతం చేసినట్టు వచ్చిన వార్తలను ఇజ్రాయెల్ ఖరారు చేసింది. హమాస్ ఖాన్ యూనిస్ బ్రిగేడ్ కమాండర్ రఫా సలామే ఇంటి ప్రాంగణంలో డీయిఫ్ ఉన్నాడనే సమాచారాన్ని అందుకున్న ఇజ్రాయెల్ దానిపై దాడి చేయడంతో అతడితో పాటు మరో ఇద్దరు హమాస్ సైనికాధికారులు కూడా మరణించినట్టు తెలుస్తోంది. ★





# మాల్దీవుల అధ్యక్షుడు

నిన్నటివరకూ 'ఇండియా ఔట్' ప్రచారంతో రాజకీయం సాగించిన మాల్దీవులు ప్రస్తుతం 'వెలకమ్ ఇండియా' వైఖరిని అవలంబిస్తోంది. ప్రస్తుత అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత వ్యతిరేక విధానాన్ని చురుకుగా అనుసరించి, హఠాత్తుగా యూటర్న్ తీసుకొని తమ దేశ 59వ స్వాతంత్ర్య దినోత్సవంలో అందరినీ ఆశ్చర్యపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారు. మాల్దీవుల రుణ చెల్లింపును సులభతరం చేయడానికి తోడ్పాటును ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, కరెన్సీ మార్పిడి ఒప్పందాలను సులభతరం చేయమని భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని, భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని చేసుకోగలమనే ఆశా భావాన్ని ముయిజ్జు వ్యక్తం చేయడం ఆశ్చర్యకరమే కదూ? ఇండియా ఔట్ కారణంగా దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభమే ముయిజ్జు 'వెల్‌కమ్ ఇండియా' నినాదాన్ని ప్రోత్సహించడానికి కారణమైందని చెప్పవచ్చు. మాల్దీవుల ఆర్థిక స్థిరత్వానికి భారత్ ఎంత ముఖ్యమైందో కూడా వారికి అర్థమైంది. కాగా, చైనాతో మాల్దీవులు కుదుర్చుకున్న సైనిక ఒప్పందాలపై ఆందోళనలు ఉన్నాయి. చైనా ఉచితంగా సైనిక సహాయాన్ని అందిస్తున్న



అయినప్పటికీ, నూతన 'కాన్సిల్ కల్చర్' (నచ్చనివాళ్లని విస్మరించి, వెలివేయడం) అన్నది 'విపరీత వివక్ష'గా అంటే విపరీత జాతివివక్షగా మారుతోందంటూ ఆయన అన్న మాటలు అక్షర సత్యాలు. జాతి భావనపై ఎక్కువగా దృష్టి పెట్టడం అన్నది ప్రజలను మరింతగా విభజిస్తోందని, ఇది వాస్తవ పౌర హక్కుల కార్యకర్తల కల అయిన విభేదాలను నిర్మూలించి, రంగు ఆధారంగా ప్రజలను విభజించడాన్ని తిరస్కరించాలన్న భావనలకు పూర్తి విరుద్ధంగా ఉందని కూడా ఆయన ఆరోపించారు.

**సామాజిక నిర్మితి, లోకజ్ఞాన క్షీణత**

అనేక పాశ్చాత్య దేశాలలో పురుషుల, మహిళల హక్కులపై చర్చలు ఒక కరాళ తాండవంలా తయారయ్యాయని, వోక్ భావజాల సమర్థకులు ఈ భావనలను పూర్తిగా రద్దుచేయాలనే వరకూ అది వెళ్లిందని ఆయన అన్నారు. జెండర్ అన్నది పుట్టుకతో వస్తుందని, అది ఒక జీవవాస్తవమని ప్రస్తావించే వారిని వెలివేసే వరకూ పరిస్థితి వెళ్లిందనే విషయాన్ని ఆయన ఎత్తి చూపారు.

పాశ్చాత్యులు వివాహ నిర్వచనంపై అంతర్మథనం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, ఒక బంధంలో రెండు జెండర్ల మధ్య ధ్రువశీలతను నిర్వహించాలనే విషయాన్ని, అవసరాన్ని వివరించారు. వారు వివాహ వ్యవస్థను, తమ సాంస్కృతిక చారిత్రిక అస్తిత్వాన్ని ధ్వంసం చేయడమే కాక పెడోఫీ లియా (చిన్నపిల్లలపై లైంగిక అత్యాచారాలు) ఇప్పుడు కొత్త నియమంగా మారిందంటూ మండిపడ్డారు.

**వోకిజానికి విరుగుడు తర్కం, హేతుబద్ధత**

అంతర్జాతీయ పునర్నిర్మాణం జరుగవలసిన ఈ సమయంలో, తర్కబద్ధమైన విధానాలతో వ్యవహరించడం అన్నది అత్యంత అవసరం. ఇది ప్రాథమికంగా - కాలపరీక్షకు నిలిచిన సంప్రదాయంపై ఆధారపడడం, లక్ష్యాలను వివేకంతో రూపొందించడం, తీవ్రవాదాన్ని ఒక పద్ధతిగా తిరస్కరించడం.

వోక్ సూత్రాలు ప్రపంచాన్ని పాలిస్తే దాని దుష్పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయనే విషయాన్ని పుతిన్ మాటలు స్పష్టంగా చెప్పి, హెచ్చరిస్తున్నాయి. మానవ ఉనికికి మూలమైన ఆధ్యాత్మిక పునాదిని ధ్వంసం చేసి నైతిక పతనాన్ని మిగిల్చే అవకాశం దీనివల్ల ఉందనే భావనే ఎంతో కొంత సామాజిక స్పృహ ఉన్నవారి వెన్నులో వణుకును తెప్పిస్తుంది. ★

## ముయిజ్జూ యూటర్న్



విషయం తప్ప ఇతర ఏ వివరాలూ ప్రజలకు తెలియవు. ఆహార ధాన్యాల ఎగుమతి, రుణాల నుంచి పర్యాటకం వరకూ మాల్దీవులకు తోడ్పడుతున్న సమూహం భారతీయులే. ప్రధాని మోదీ లక్షద్వీప్‌లో పర్యటించిన సందర్భంగా నాటి ముగ్గురు మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడంతో భారతీయులు తమ పర్యాటక గమ్యంగా మాల్దీవులను బాయ్‌కాట్ చేశారు. దీనితో వారి ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. అన్ని రకాలుగానూ భారత్‌పై ఆధారపడ్డ మాల్దీవులు ఇప్పుడు చేస్తున్న ప్రకటనలలో ఎంత వాస్తవం ఉందనే విషయం వేచి చూడాల్సిందే. ★

## జమాత్-ఎ-ఇస్లామీని నిషేధించిన బంగ్లాదేశ్



విద్యార్థి నిరసన ప్రదర్శనలు జమాత్-ఎ-ఇస్లామీ యువ విభాగం ఛాత్ర శిబిర్ హైజాక్ చేసిందని ఆరోపిస్తూ, షేక్ హసీనా ప్రభుత్వం ఆ తీవ్రవాద సంస్థను నిషేధించింది. బంగ్లాదేశ్‌లోని 14 పార్టీల కూటమికి నాయకత్వం వహిస్తున్న అవామీ లీగ్ జమాత్-ఎ-ఇస్లామీని, దాని విద్యార్థి విభాగం ఛాత్ర శిబిర్‌ను నిషేధించడానికి కారణం వారి హైజాక్ కారణంగా రెండు వందలమంది మరణించారనే భావనకు రావడమే. దేశంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, అశాంతికి మూలాలు ఈ సంస్థ హింసాత్మక చర్యలలో జోక్యం, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పట్ల చారిత్రిక వ్యతిరేకతలో ఉన్నాయి. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి వ్యతిరేకత, విముక్తి యుద్ధంలో పాకిస్తానీ సైన్యానికి తోడ్పాటును ఈ తీవ్రవాద సంస్థ అందించడం అన్నవి ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతున్నాయి. 1971 విముక్తి యుద్ధంలో వారి పాత్ర కారణంగానే సంస్థకు, ప్రస్తుత పాలక పార్టీకి మధ్య శత్రుత్వం ఉందని చెప్పవచ్చు. జమాత్-ఎ-ఇస్లామీ ఎన్నికల్లో పోటీ చేయడం నుంచి 2008లో హైకోర్టు నిషేధించినా, ప్రతిపక్షంలో ఉన్న బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ నేతృత్వంలోని కూటమి మద్దతునివ్వడం ద్వారా తన రాజకీయ ప్రభావాన్ని కొనసాగిస్తూనే వస్తోంది. కొనసాగుతున్న ఈ రాజకీయ, భావజాల ఘర్షణకు కొనసాగింపుగానే జమాత్, ఛాత్ర శిబిర్‌పై నిషేధాన్ని చూడవచ్చు.

సామాన్యపౌరులను చంపడం నుంచి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసి ప్రమాదకరమైన వాతావరణాన్ని సృష్టించినందుకు ఈ నిషేధానికి నాయకులే కాదు ప్రజలు కూడా మద్దతునిస్తున్నారు. 1971 యుద్ధం సందర్భంగా జరిగిన చేసిన అత్యాచారాలలో పాత్రకు దోషిగా నిర్ధారితం చేసిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ తీర్పు సహా వివాదాస్పద చరిత్ర కలిగిన జమాత్-ఎ-ఇస్లామీకి సాధారణ ప్రజల్లో సానుభూతి లేదంటున్నారు. ఈ నిషేధం మరిన్ని ప్రదర్శనలు, అశాంతితో బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిదృశ్యాన్ని ప్రభావితం చేసే అవకాశముంది. ఈ సంస్థలను నిషేధించాలన్న అవామీ లీగ్ నిర్ణయం బంగ్లాదేశీ రాజకీయాలలో కొనసాగుతున్న ధ్రువీకరణను పట్టిచూపడమే కాక, స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారసత్వాన్ని చిరస్థాయిగా నిలపాలన్న తపనను చూపుతుంది. ★



# కశ్మీర్‌లో హిందూ పండిట్‌ల ఇళ్లు దగ్ధం

హిందూ పండిట్‌లు కశ్మీర్‌కు తిరిగి రావడాన్ని నిరోధించే బెదిరింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయని బయట నివసిస్తున్న కశ్మీరీ హిందువులు ఆరోపిస్తున్నారు. ఇటీవలే అనంత్‌నాగ్ జిల్లాలో ఐదుగురు హిందువుల ఇళ్లు మాత్రమే అగ్నికి దగ్ధం కావడంతో ఈ అనుమానాలు తలెత్తుతున్నాయి. జులై 31న జరిగిన ఈ ఘటనపై కశ్మీర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, ఈ ఇళ్లలో ఎవరూ నివసిస్తుండకపోవడంతో మానవ హాని జరుగలేదు. చుట్టుపక్కల వారు అగ్నిమాపక దళానికి సమాచారమందించడంతో వారు అర్ధరాత్రి సమయంలో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. అగ్నిని ఆపేందుకు వారికి కొన్ని గంటల సమయం పట్టిందట. 1990వ దశకం నుంచి ఎన్నో హిందువుల ఇళ్లు ఇలాగే అగ్నికి ఆహుతయ్యాయని కశ్మీరీ హిందువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనార్టీ ఆస్తులకు పరిరక్షకుడైన డిప్యూటీ కమిషనర్ వాటిని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోలేదని, ఇది స్పష్టంగా విధ్వంసమేనని, ఇందుకు తక్షణ నిరోధక చర్యలు అవసరమని కశ్మీర్ శారదాపీఠ్ అవస్థాపన్ చైర్మన్ రవీంద్రపండిత పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు తిరిగి జరుగకుండా చర్యలు తీసుకోవడమే కాక యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, తాము ఇలాంటి బెదిరింపులకు భయపడమంటూ కశ్మీరీ హిందూ సమాజ సభ్యులు స్పష్టం చేశారు. తాము ఇలాంటి బెదిరింపు చర్యలను 1990ల నుంచి ఎదుర్కొంటున్నామని, కానీ ఇది తమ మాతృభూమి అని, తాము ఇక్కడే ఉంటామని దక్షిణ కశ్మీర్‌లోని సర్వ ఆలయాల, పుణ్యక్షేత్రాల సంస్థ అధ్యక్షుడు అశోక్ కుమార్ ప్రకటించారు. కశ్మీరీ హిందువుల, వారి ఆస్తులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ★



# మైనర్‌పై అత్యాచారం కేసులో సమాజ్‌వాది ఎంపీ సన్నిహితుడి అరెస్టు

మైనర్ ఒబిసి బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం కేసులో ఫైజాబాద్ ఎంపీ అవధేష్ ప్రసాద్ సన్నిహితుడు మొయిద్‌ఖాన్‌ను అరెస్టు చేశారు. అతడు తన ఇంటి ప్రాంగణం నుంచే పోలీస్ స్టేషన్‌ను నడుపుతున్నాడని ఆరోపణలు ఉన్నాయి. సమాజ్‌వాది పార్టీ నాయకుడు మొయిద్ ఖాన్ అతడితో పని చేసే రాజూఖాన్ కొన్ని నెలల కిందట ఒక మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. మైనర్ బాలికను బ్లాక్‌మెయిల్ చేసేందుకు వారు ఈ ఘటనను రికార్డు కూడా చేశారు. తమ మాట వినకపోతే ఆ వీడియోను బయటపెడతామని బెదిరిస్తూ ఆ బాలికపై రెండు నెలలపాటు అత్యాచారాన్ని కొనసాగించారు. కాగా, బాలిక ఆరోగ్యం క్షీణించడం, ఆమె గర్భవతి కావడంతో కుటుంబానికి అసలు విషయం తెలిసింది. భదర్సా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన వారికి ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు 30 గంటలు పట్టిందట. కాగా ఈ పోలీసు స్టేషన్ 2012 నుంచి ఎస్పీ నాయకుడు మొయిద్‌ఖాన్ ఇంటి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తుండడం అందరినీ నిశ్చేష్టులను చేసే విషయం. ఈ ఘటన అయోధ్యలోని పూరా కలందర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. భదర్సా ఔట్‌పోస్ట్ సమీపంలో నిందితుడు ఖాన్‌కు బేకరీ ఉందిట. ఘటనా వివరాలు బయటకు రావడంతోనే హిందూ సంస్థలు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. బీజేపీ, బజ్రంగ్‌దళ్, నిషాద్ పార్టీ కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. దర్యాప్తు చేస్తున్న సమయంలోనే భదర్సా పోలీస్‌స్టేషన్ మొయిద్‌ఖాన్ ఆవాసం నుంచి నడుస్తోందనే విషయం బయటపడింది. దీనితో రాత్రికి రాత్రే పోలీసు స్టేషన్‌ను అక్కడి నుంచి మార్చవలసి వచ్చింది. ఎంపీ అవధేష్ ప్రసాద్‌కు మొయిద్ ఖాన్ సన్నిహితుడు కావడంతో అతడి ఆగడాలు మితి మీరుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొయిద్‌ఖాన్, రాజులపై సామూహిక అత్యాచారం కింద, పోక్సో చట్టం కింద కేసులు నమోదయ్యాయి. ★

# యుకె పాకిస్తానీలను ఆసియన్లనడం పట్ల హిందువుల అభ్యంతరం

పాకిస్తానీ మూలాలు కలిగిన వారిని ఆసియన్లుగా గుర్తించడం హిందూ సంస్థలకు ఇష్టం లేకపోవడంతో యుకె ముస్లిం సంస్థలు ఆగ్రహిస్తున్నాయి. 2022 లెస్టర్‌లో జరిగిన హింస సందర్భంగా పాకిస్తానీ మూలానికి చెందిన నిందితుడు మాంచెస్టర్ విమానాశ్రయంలో హిందువులపై నిర్దయగా దాడి చేసిన తర్వాత ఒకే మూలాలను పంచుకున్నవారమంటూ ముస్లిం సంస్థలు చేస్తున్న ప్రకటనలను హిందువులు తిరస్కరిస్తున్నాయి. దీనితో, వారు హిందువులను నిందిస్తూ మాజీ ఫ్రీమన్ వంటి ఇస్లామిస్టులతో కలిసి తమ అజెండాను కొనసాగిస్తున్నాయి. దాడిచేసిన ముస్లింలను వర్ణించేందుకు ఆసియన్లు అనే పదాన్ని వాడటం పట్ల అయిష్టతను ప్రకటిస్తూ, అది గందర గోళాన్ని సృష్టించి, హిందూ, భారతీయ గుర్తింపును ముస్లిందాడిదారుల గుర్తింపుతో ఒకటి చేస్తుందని అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ జులై 28వ తేదీన ఇన్‌సైట్ యుకె అనే హిందూ సంస్థ, సామాజిక మాధ్యమం 'ఎక్స్'పై తమ ప్రకటనను పోస్ట్‌చేసింది. బ్రిటిష్ హిందూ,భారతీయ సమాజాలు ఉన్నత విద్యను అభ్యసించిన వారు, కలిసిపోయిన వారు, చట్టానికి కట్టుబడి ఉండేవారు కావడమే కాదు, యుకె వ్యాప్తంగా ఉన్న జాతిపరమైన మైనార్టీలలో అత్యధికంగా పన్నులు చెల్లించడమే కాక ఆర్థికవృద్ధికి, సామాజిక పురోగతికి దోహదం చేసేవారని ప్రకటించింది.

అంతేకాదు, తమ అధికారులపై దాడి చేసిన వారిపై నిర్ణయాత్మక చర్య తీసుకున్న పోలీసులకు అండగా నిలబడతామని, జర్నలిస్టులు కూడా ఖచ్చితమైన, గౌరవనీయమైన ప్రాతినిధ్యాన్ని ఖరారు చేసేందుకు ఆసియన్ అన్న పదాన్ని వాడటాన్ని నివారించాలని విజ్ఞప్తి చేసింది. ★

‘ఎప్పటికెయ్యది ప్రస్తుతమో అప్పటికా మాటలాడి... తప్పించుకు తిరుగువాడు ధన్యుడు సుమతీ’ అన్న పద్యం అందరం చిన్నతనంలో చదువు కున్నాం. నిన్నటి వరకూ మహిళల హక్కులు, స్వేచ్ఛ, వారికి సమా జంలో సమున్నత స్థానం కోసం నినాదాలు చేసిన ఫెమినిస్టులు ఇప్పుడు పురుషులు లింగ మార్పిడితో మహిళ స్థానాన్ని ఆక్రమించి తాము మహిళల మంటూ ముందుకు వస్తుంటే నోరెత్తకపోవ డానికి కారణం అదేలా కనిపిస్తోంది. ఫెమినిజాన్ని మించిన జెండర్ ఫ్లూయిడిటీ (లింగ మార్పిడితో తమ జెండర్‌ను మార్చు కొని మరొకరిగా మారడం) భావ జాలం సమాజాన్ని ముంచెత్తుతున్న క్రమంలో ఫెమినిస్టులు కోరిన హక్కులు నిర్వీర్యం అవుతున్నా ఒక్క మాట కూడా అనక పోవడం శోచనీయం కాదా? అంటే, వారు మౌనంగా దానిని అంగీకరిస్తున్నారని భావించాలా?



# జెండర్ చర్చకు ఆజ్యం పోసిన ఒలింపిక్స్ కమిటీ నిర్ణయం

తాజాగా, పారిస్ ఒలింపిక్స్‌లో జరిగిన ఘటన సమాజానికి, ముఖ్యంగా ఫెమినిస్టులకు తల ఒంపే. ఎందుకంటే, మహిళగా లింగ మార్పిడి చేసుకున్న ఒక ట్రాన్స్‌జెండర్ జన్మతః అమ్మాయిని బాక్సింగ్‌లో లాగిపెట్టి కొట్టి మరీ ఓడించాడు. వారి ప్రకారం ఓడించింది. ఇటలీకి చెందిన ఆంజెలా కారినీతో పోటీ పడిన అల్జీరియా ట్రాన్స్‌జెండర్ ఇమేన్ ఖెలీఫ్ కొట్టిన దెబ్బకు ఆంజెలా దిమ్మితిరిగి కళ్ల నీళ్ల పర్యంతమైంది. కేవలం 46 సెకన్లలో ముగిసిన ఈ మ్యాచ్‌ను చూసినవారెవరికీ నోటమాట లేదు. తన జీవితంలో తాను ఎప్పుడూ అటువంటి దెబ్బ తిని ఉండలేదంటూ ఆమె కన్నీరుమున్నీరైంది.

**అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ అనర్హత వేటు వేసినా ఒలింపిక్స్‌లో**

2023లో ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌లలో మహిళల కోటాలో పోటీ చేసేందుకు జెండర్ అర్హత పరీక్షలలో విఫలమైనందుకు అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ అల్జీరియాకు చెందిన ఇమేన్ ఖెలీఫ్‌ను, తైవాన్‌కు చెందిన లిన్ యూ–తింగ్‌ను అనర్హులుగా ప్రకటించింది. కానీ, అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ మాత్రం మహిళలుగా పుట్టిన వారితో పోటీ చేసేందుకు వీరిని అనుమతించడం ఇప్పుడు వివాదంగా మారుతోంది. పారిస్ క్రీడలలో ఇమేన్ ఉనికే క్రీడలలో నిజాయితీపై తీవ్రమైన చర్చకు దారి తీయడమే కాదు ఈ పోటీపై నీడలు కమ్ముతోంది.

**ఆంజెలీ కారినీ వాకౌట్**

బాక్సింగ్ రింగ్‌లో పోటీ ఉద్రిక్తతో ప్రారంభ మైంది. అయితే, ఖెలీఫ్ విసిరిన బలమైన పంచ్‌లు కారినీకి తాకి ఆమె తలపై పెట్టుకున్న హెల్మెట్ కూడా తొలిగి పోయింది. దీనితో ఎన్నడూ లేనివిధంగా కారినీ కూలబడి వెక్కిళ్లు పెట్టి ఏడుస్తూ బాక్సింగ్‌ను కొనసాగించేందుకు నిరాకరించింది. కనీసం షేక్ హాండ్ కూడా ఇవ్వకుండా ఇటాలియన్ బాక్సర్ నిష్క్రమించడం అన్నది ఆ మ్యాచ్‌లో ఏర్పడిన ఉద్వేగపూరితమైన అంశాలను పట్టి చూపింది.

కాగా, తొలి పంచ్‌లలోనే తన ముక్కుకు తీవ్రమైన దెబ్బ తగలడంతో తాను వైదొలగవలసి వచ్చిందని కారినీ వెల్లడించింది. ‘నాకు చాలా తీవ్రమైన నొప్పి కలిగింది, తర్వాత నాకు పోరాడాలని పించలేదు, నేను మ్యాచ్‌ను పూర్తి చేయలేనని కూడా నాకు అర్థమైంది’ అంటూ కారినీ గద్గద స్వరంతో ఉద్వేగంగా చెప్పింది. ఆమె బాక్సర్స్‌పై కూడా రక్తం కనిపించడంతో ఖెలీఫ్ పంచ్‌ల తీవ్రతపై చర్చ మొదలైంది.

**ఖెలీఫ్ వివాదాస్పద ఎంట్రీ**

గతంలో స్వర్ణ పతక మ్యాచ్‌కు ముందు అనర్హత వేటుకు గురైన ఖెలీఫ్ తిరిగి వివాదస్పద రీతిలో రింగ్‌కు తిరిగి వచ్చింది. 2022 ప్రపంచ ఛాంపియన్ షిప్‌లలో రజత పతకాన్ని గెలుచుకున్నప్పటికీ, జెండర్ అర్హతకు సంబంధించిన సమస్యలు ఆమె/ అతడి కెరీర్‌పై నీడలను కమ్మాయి. కాగా, తాను ఇక్కడ తన అభిప్రాయాలను ఇవ్వడానికో, ఎదుటి వారిని జడ్జ్ చేయడానికో రాలేదని, బాక్సర్‌గా తన పని తాను చేశానని ఖెలీఫ్ మొండిగా పేర్కొనడం గమనార్హం.

**ఒలింపిక్స్ వివాదానికి స్పందించిన ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ**

ఈ ఘటనకు ఇటాలియన్ ప్రధాని జార్జియా మెలోనీ సహా అత్యున్నత స్థాయి నుంచి ప్రతిస్పంద నలు వచ్చాయి. తాను ఐఒసితో ఏకీభవించనంటూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీపై మెలోనీ విరుచుకుపడ్డారు. పురుష జన్యు లక్షణాలు కలిగిన అథ్లెట్లను మహిళల పోటీలలో అనుమతించకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. ఆమె చేసిన వ్యాఖ్యలు జెండర్, క్రీడలలో నిజాయితీపై జరుగుతున్న చర్చల అగ్నికి ఆజ్యం పోశాయి. జెండర్ ఫ్లూయిడిటీ వ్యవహారంపై పోరాటం చేస్తున్న ప్రముఖ రచయిత్రి జెకె రౌలింగ్ కూడా ఐఒసిపై ధ్వజమెత్తారు. ఒక పురుషుడిని రింగ్‌లోకి అనుమతించడం వల్ల ఒక యువ మహిళా బాక్సర్ చేసిన సాధన, పొందిన శిక్షణ బూడిదలో పోసిన పన్నీరైంది. మీరు క్రీడలకే అవమానం, మీరు చెప్పే ‘భద్రత’ అన్నది ఒక జోక్. కారినీకి చేసిన దారుణమైన అన్యాయం పారిస్ 24ను శాశ్వతంగా మసకబారుస్తుందంటూ రౌలింగ్ మండిపడ్డారు.

ఈ నాటకీయ, వివాదాస్పద అంకంపై వివాదం సద్దుమణుగుతున్న నేపథ్యంలో పోటీ క్రీడల భవిష్యత్తుపై తీవ్రమైన చర్చలు జరగడానికి 2024 పారిస్ ఒలింపిక్స్ ఒక నమూనాగా మారిందని చెప్పవచ్చు. కారినీ ఏడుస్తూ నిష్క్రమించడం, ఖెలీఫ్ ఉనికి అన్నవి ఈ క్రీడలు ముగిసిన తర్వాత కూడా చర్చను సజీవంగా ఉంచుతాయని పలువురు భావిస్తున్నారు. ★

## కథ

"అమ్మా! సుమతి నాన్నగారు ఉత్తరంరాశారు. పండక్కి నాలుగు రోజులముందే రమ్మని. నిన్ను తప్పకుండా తీసుకుని రమ్మన్నారు" అంటూ సోఫాలో అమ్మ ప్రక్కన కూర్చున్నాను.

మొదటిసారి సంక్రాంతి పండక్కి వెళ్తున్నావు. మీ మధ్య నేనెందుకు? మీరు వెళ్లిరండిగానీ, పెళ్లిలో ఇస్తానన్న బంగారం ఇప్పుడైనా అడిగి తీసుకో. ఇవ్వకపోతే గట్టిగా వార్నింగు ఇవ్వు."

"అలాగేనమ్మా" అంటూ లేచి గదిలోకి వెళ్లి పోయాను.

పుట్టినప్పట్నించి బొంబాయిలోనే ఉండడం వల్ల పల్లెటూరులో సంక్రాంతి పండగ ఎలాగుం టుందో చూడాలనిపించి పండక్కి రెండు రోజులముందే సుమతిని తీసుకుని ఊరికి బయలుదేరాను.

వైజాగ్‌కి ఇరవై మైళ్ల దూరంలో ఉంది సుమతి వాళ్ల ఊరు. చుట్టూ పచ్చని పంటపొలాలు. ఊరికి ఆనుకుని పారే చిన్న పిల్లకాలువ. దాని పైనుంచి వచ్చే పిల్ల గాలులు మనసులోని కోరికల్ని తట్టి లేప సాగాయి. వాళ్ల ఇల్లు చాలా చిన్నదవడంవల్ల మా ఇద్దరికీ ఏకాంతం దొరకడమే చాలా గగనమై పోయింది. నా అవస్థని చూచి కాబోలు ఇంట్లో వాళ్లందరూ ఆ రోజు బయట మంచాలేసుకుని పడుకుని ఉన్న ఒక గదిని మాకు ఇచ్చేసారు. చాలా రోజుల తర్వాత స్వర్గద్వారం తెరవబడడంతో ఆ రాత్రంతా సుమతిని నిద్రపోనివ్వలేదు.


తెల్లవారుతుండగా అలసిపోయిన సుమతి చేతిని తీసుకుని ముద్దుపెట్టు కుంటుంటే 'ఏమండీ! పండక్కి బంగారం ఉంగరం అడగమని జ్ఞాపకం చేస్తున్నారా? అంది సుమతి నవ్వుతూ.

"ఏమిటి సుమా! నువ్వు అంటున్నది. మా అమ్మ గురించి నీకు తెలుసు కదా! పాతకాలం మనిషి. వరకట్నం అనే పండగ కట్నాలనీ ఏవేవో అంటుంది. నువ్వు కూడా అవన్నీ పట్టించుకుంటే ఎలా చెప్పు? మీ ఇంటి పరిస్థితి గురించి నాకు తెలియదా? ఉంగరం పెట్టకపోయినా పరవాలేదు. అమ్మని ఎలా సముదాయించాలో నాకు తెలుసు. అనవసరంగా మామయ్య గారిని ఇబ్బంది పెట్టకు" అంటూ సుమతిని దగ్గరకు లాక్కున్నాను.

"లేదండీ, నాన్నగారు పెళ్లప్పుడే ఉంగరం ఇవ్వాలని అనుకున్నారు. కానీ డబ్బులు కుదరక ఇవ్వలేకపోయారు. ఇప్పుడు ప్రావిడెంట్ ఫండులో నుంచి లోనుగా తీసుకుని పండక్కి ఉంగరం చేయించారట" అంది సుమతి.

మర్నాడే భోగి పండగ. ఇంట్లో వాళ్లందరూ తొందరగా లేవడంతో మేమూ లేవవలసి వచ్చింది. తలంటుకుని స్నానంచేసి రాగానే ట్రేలో కొత్త బట్టలు, వాటితోపాటు బంగారపుటుంగరం నా చేతికిచ్చి వెళ్లిపోయారు మామయ్యగారు. మొహమాటపడుతూ తీసుకున్నాను. కొత్త బట్టల మధ్య వేంకటేశ్వరస్వామి బొమ్మ ఉన్న ఉంగరం తళతళా మెరిసిపోతుంది.

పట్టుచీర రెపరెపలు వినబడడంతో తలెత్తి



చూశాను. ఎదురుగా చందనపు బొమ్మలా నిలబడి ఉంది సుమతి. "ఉంగరం బాగుందా? సైజు సరి పోయిందో లేదో చూశారా?" అంటూ ఉంగరాన్ని చేత్తో పట్టుకుని నా చేతి వేలికి పెట్టింది. "కొంచెం వదులుగా ఉన్నట్టుంది కదండీ, మనం బొంబాయి వెళ్లిన తర్వాత సరిచేసుకుందాం లేండి. ఇప్పటికి దారంతో చుట్టి ఇస్తాను. పెట్టుకోండేం" అంది. సుమతి ముద్దు ముద్దుగా.

పండుగ నాలుగు రోజులూ సరదాగా గడిచి పోయాయి. బయలుదేరేరోజు దగ్గర పడు తుండగా జ్ఞాపకంవచ్చింది. చిన్ననాటి స్నేహితుడు శ్రీనివాస్‌ని చూడాలన్నది. శ్రీనివాస్, నేనూ ఒకే స్కూల్లో, ఒకే కాలేజీలో చదువు కున్నాం. వాడికి బ్యాంకులో ఉద్యోగం రావడంతో వైజాగ్ వచ్చి సెటిలైపోయాడు.

"సుమా నేను శ్రీనివాస్‌ను చూసి వచ్చేస్తాను. నేను వచ్చేసరికి రెడీగావుండు. సింహాచలం వెళదాం" అంటూ బావమరిది బైకిమీద వైజాగ్ బయలుదేరాను. బ్యాంకుకి వెళ్లేసరికి లంచ్ టైం అయింది. శ్రీనివాస్

# ఉంగరాలజీ

**సూరిశెట్టి వసంతకుమార్**




వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

నన్ను చూడగానే ఆనందంతో బయటికి వచ్చి గట్టిగా కౌగలించుకున్నాడు

"రా... రా.. కొత్త పెళ్లి కొడకా" అంటూ నన్ను పక్కనే వున్న స్టార్ హోటల్‌కి తీసుకుని వెళ్లాడు. ఇద్దరం బోల్డెన్ని విషయాలు మాట్లాడుకుంటూ నెమ్మదిగా భోజనం ముగించాం. ఇంతలో బేరర్ బిల్లు తీసుకుని వచ్చాడు. నేనిస్తానంటే నేనిస్తానని బిల్లు లాకుంటుంటే గమనించాను. నా చేతికి ఉంగరం లేదన్న సంగతి. గుండె కాసేపు ఆగినంత పనైంది. చేతికి ఉంగరం లేకపోవడంతో మనసంతా బాధతో నిండిపోయింది. కిందనంతా వెతికి చూసాను. దొరకలేదు. ఒకవేళ దార్లోగాని పడి పోయిందేమోనని అక్కడా వెతికాను దొరకలేదు.

"ఒరే శ్రీనివాస్ ఏమిట్రా చెయ్యడం. పాపం అంకుల్ కష్టంలో ఉన్నా లోన్ పెట్టి ఉంగరం చేయించి పండక్కి కట్నంగా ఇచ్చారు. వాళ్లకి నా మొహం ఎలా చూపింపచడమో తెలియడం లేదు. సుమతికీ విషయం తెలిస్తే చాలా బాధపడుతుంది. అమ్మతో జరిగింది చెప్పినా నమ్మదు. పైగా నా మీదే నిందలు వేస్తుంది. ఏం చెయ్యడమో పాలుపోవడం లేదురా?" అన్నాను కొంచెం గాబరా పడుతూ.

"అయితే ఒక పని చెయ్యరా! అలాంటి ఉంగరం దొరుకు తుందేమో చూద్దాం. దొరికిం దంటే కొనేద్దాం. నా దగ్గర ఎలాగు క్రెడిట్ కార్డు ఉంది. నువ్వు తర్వాత డబ్బులు పంపిం చుదువుగానీ.. ఏమంటావ్?"

నాకా సమయంలో శ్రీనివాస్ ఆపద్బాంధవుడిలా కనిపించాడు. నాకు చెప్పినట్లే నాలుగైదు షాపులు తిరిగి అలాంటి ఉంగరాన్ని వెతికి, కొన్ని చేతికి పెట్టు కున్నాడు. వాడికి మరో మారు థాంక్యు చెప్పి ఇంటికి బయలుదేరి పోయాను.

ఇంటికి వచ్చేసరికి సుమతి అందంగా అపరంజి బొమ్మలా తయారైవుంది. ఉదయం జరిగిన సంఘ టనవల్ల తన అందాన్ని ఆస్వాదించలేక పోయాను. "ఏమిటండీ, ఏదో పోగొట్టుకున్నట్టుగా ఉన్నారు...? ఒంట్లోగాని బాగో లేదా?" అంటూ వచ్చింది సుమతి.

ఏమీ లేదని చెప్పి స్నానం చేసిన తర్వాత ఇద్దరు సింహాచలానికి బయలు దేరాం. దేవుని సన్నిధిలో మనస్సుకి కొంచెం శాంతికలిగింది. ఇద్దరం బయటికి వచ్చి స్వామివారి కళ్యాణ మండపంలో కూర్చున్నాం.

"ఏమండీ ఎందుకలా వున్నారు?" మళ్లీ మొద లెట్టింది సుమతి.

"అబ్బే... ఏమీ లేదు. ఉన్న నాలుగు రోజులూ సరదాగా గడించిపోయాయి. రేపు ఊరికి వెళ్లిన తర్వాత... ఆఫీసు, ఇల్లూ, లైఫ్ మళ్లీ మెకానికల్ అయిపోతుంది కదా అని ఆలోచిస్తున్నాను అంతే".

"ఏమండీ మీరు ఉంగరం పెట్టుకున్న తర్వాత


**"ప్లీజ్ నన్ను క్షమించండి. మిమ్మల్ని ఇంకా మోసం చెయ్యడం నా కిష్టం లేదండి. నాన్నగారు ఇచ్చిన ఉంగరం బంగారుది కాదు. వెండితో చేయించి దానికి బంగారపు పూత పూయించారు. నాన్నగారికి అనుకున్నట్టుగా లోన్ శాంక్షన్ కాలేదు. బయట ఎక్కడా అప్పు దొరకలేదు. మీ అమ్మగారికి సమాధానం చెప్పలేక, ఇప్పటికి ఎలాగోలా ఈ ఉంగరాన్ని ఇచ్చేద్దాం.**


మీ చేతుల్ని సరిగా చూడలేదు. చెయ్యి చూపించండి" అంటూ నా చేతికి ఉన్న ఉంగరాన్ని తీసి గబగబా వెళ్లి స్వామి వారి హుండీలో వేసేసింది.

"అయ్యో! ఇలా చేసావేమిటి సుమతి. అందమైన ఉంగరాన్ని తీసుకుని వెళ్లి హుండీలో వేసేసావు. ఏమైంది నీకు" అన్నాను కొంచెం కోపంగా.

"ప్లీజ్ నన్ను క్షమించండి. మిమ్మల్ని ఇంకా మోసం చెయ్యడం నా కిష్టం లేదండి. నాన్నగారు ఇచ్చిన ఉంగరం బంగారుది కాదు. వెండితో చేయించి దానికి బంగారపు పూత పూయించారు. నాన్నగారికి అనుకున్నట్టుగా లోన్ శాంక్షన్ కాలేదు. బయట ఎక్కడా అప్పు దొరకలేదు. మీ అమ్మగారికి సమాధానం చెప్పలేక, ఇప్పటికి ఎలాగోలా ఈ ఉంగరాన్ని ఇచ్చేద్దాం. లోన్ రాగానే బంగారంతో అలాంటి ఉంగరాన్ని చేయించి మార్చేద్దాం! అని నాన్నగారు చెప్పారు. కానీ నాకే మిమ్మల్ని చూసిన తర్వాత అబద్ధం చెప్పాలనిపించలేదు, మిమ్మల్ని ఇలా మోసం చెయ్యడం నాకెందుకో చాలా బాధనిపిం చింది. అందుకే మీ దగ్గర నిజం చెప్పి క్షమించమని అడగాలని నిర్ణయించుకున్నాను. అందుకే ఆ ఉంగరాన్ని స్వామివారి హుండీలో వేసేశాను. ఏమండీ నన్ను క్షమించరూ" అంది కళ్లల్లో నీళ్లు తిప్పుకుంటూ సుమతి. తేలు కుట్టిన దొంగలా అయింది నా పరిస్థితి. ఇటువంటప్పుడు నిజం చెప్తే సుమతి మనసుని ఇంకా బాధపెట్టినట్టు అవుతుందని ఆ నిజాన్ని నా లోనే ఉంచేసుకుని సుమతిని దగ్గరగా తీసుకున్నాను.

వచ్చేవారం కథ..
**దాసాని పూలమడుగు**
-రోహిణి వంజరి



నిత్యజీవితంలో ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా దైనందిన వ్యవహారాలలో సమాజం కొట్టుకుపోతున్నప్పుడు ఆశయ విస్మరణ జరగకుండా చేసేదే శ్రావణపౌర్ణిమ. ఏ ప్రేమ, ఆత్మీయత, విద్యా, విజ్ఞానాల మీద మన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు ఆధారపడి ఉన్నాయో వాటిని గుర్తు చేస్తుంది.

# పంచ పరివర్తనలకు

విదేశీదాడులతో ఏర్పడిన ఆత్మవిస్మృతి కారణంగా వందల సంవత్సరాల పాటు మనం అస్తిత్వ పోరాటం చేయవలసి వచ్చింది. ప్రజల మధ్య సంబంధాలు దెబ్బతిన్నందువల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. ఆ సంబంధాలను పటిష్ట పరచాలంటే సామరస్యం నిర్మాణం కావాలి. ఈ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రేరణ శ్రావణపౌర్ణమి నాడు నిర్వహించుకునే రక్షాబంధన్.

ఈ పండుగ సోదర సోదరీమణుల మధ్య బంధు భావనను నిర్మించడమే కాకుండా కుటుంబ విలువలను శక్తిమంతం చేస్తుంది. ఈ పండుగ ప్రేమ, సోదరత్వానికి ప్రతీక. సమాజ రక్షణ, మన సనాతన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ విశ్వమానవ కల్యాణానికి అనువైన వాతావరణాన్ని నిర్మిస్తూ ప్రపంచ శాంతి, అభ్యుదయానికి పునాదులు వేయడానికి మనకు ప్రేరణ కల్పిస్తుంది.

ఇలాంటి పవిత్రమైన పండుగ రోజున ఈ వ్యాసంలో స్మరించుకుంటున్న పంచ పరివర్తన్ అంశాలలో మనందరం భాగస్వాములవుదాం.

**1. కుటుంబ ప్రబోధన్ :** మన జాతీయ జీవనం అఖండంగా అప్రతిహతంగా సాగిపోవడానికి కారణం కుటుంబ వ్యవస్థ. ఈ వ్యవస్థ నిరంతరంగా నిలిచేందుకు మన పూర్వులు ఏర్పరిచిన విధివిధానాలు అమూల్యమైనవి.

**భజన్ :** 'భజ' (భజన) అంటే తెలుసుకోవడం, అన్వేషించడం, సేవ చేయడం అని అర్థం. ముందుగా మన పూర్వజుల గురించి కుటుంబ సభ్యులందరికీ తెలియాలి. వారి గొప్పదనం, వారి మంచి పనులు గురించి తెలియజేయాలి. పెద్దలను సేవించాలన్న భావన పిల్లలకు అందించాలి. తరాల మధ్య ప్రేమభావన, వాత్సల్యం పెంపొందించాలి. ఇందుకోసం ఇంట్లో మంచి విషయాల గురించి చర్చ జరుగుతుండాలి.

**భోజన్:** మనిషి జీవ ప్రక్రియకు ఆహారం కావాలి. అంతేనా, భోజనం అందరూ కలిసి చేయడం ఇంట్లో చాలా ముఖ్యం. కనీసం ఒకపూట కలిసి భోజనం చేయాలి. భగవద్గీతలో చెప్పినట్లు ప్రసాదంగా భావించి తినాలి.

**భాష:** సృష్టిలోని సమస్త జీవరాశు లన్నింటిలో భగవంతుడు మానవుడికిచ్చిన వరం భాష. మిగిలిన ఏ ప్రాణికి ఆ వరం దక్కలేదు. భాష భగవద్దత్తమైనది. మాతృభాష తల్లిదండ్రుల నుంచి సంక్రమించేది. మనుషుల మధ్య అనురాగం, ఆప్యాయత, మమతానుబంధాలు పెరగడానికి ఉపయోగపడు తుంది. కనుకనే మాతృభాషను ప్రోత్సహించాలి.

**భూష:** అంటే వేషధారణ. భారతీయుల వేషధారణ ప్రపంచంలోనే గుర్తింపు పొందింది. మనదైన వస్త్రధారణ శరీర ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మనిషి మానసిక స్థితిని కూడా సంతుల నంతో నడిపించగలదు. వాతావరణ పరిస్థితికను గుణమైన వస్త్రధారణ మనది.

**భవన్:** అంటే నివాసం. కుటుంబం నివసించే మేడ కావచ్చు, పూరి గుడిసె కావచ్చు. ఆ నివాసం ఒక ఆనందభవనం, ఆరోగ్యసదనం, శాంతినివాసం, సంస్కృతికి కేంద్రం కావాలి. ఏ ఇంట్లో నిర్మలత్వం, పవిత్రత ఉంటాయో అక్కడ భగవంతుడు ఉంటాడు. ఇది కుటుంబ సభ్యులందరి సమష్టి బాధ్యత. ఇంట్లో భగవంతుని చిత్రాలతోపాటు, జాతీయనాయకుల చిత్రాలను కూడా ఉంచుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు కుటుంబం పట్టుకొమ్మ అయిన పొదుపు పద్ధతి భారతీయ కుటుంబ వ్యవస్థలో అనాదిగా కొన సాగుతూ వస్తున్న వరం. పేదలను ఆదుకోవడం కోసం కుటుంబం సేవా కేంద్రం కావాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం శారీరక, మానసిక స్థితితోపాటు సామాజికంగా (ఇరుగు పొరుగువారితో) సత్సంబంధాలు కలిగి ఉండడం ఆరోగ్యవంతుని లక్షణం.

**2. పర్యావరణం :** అభివృద్ధి పేరిట పర్యావరణా నికి చేటు కలిగించటం ద్వారా మానవుడు తన కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నాడు. భోగలాలసత కాదు, త్యాగభావన కావాలి. పాశ్చాత్య భావన యాంత్రికతను, భౌతికవాదాన్ని ప్రోత్సహిస్తే హిందుత్వం సమగ్ర దృష్టిని, త్యాగభావనను ప్రవచించింది. శాశ్వత ఆనందాన్ని పొందాలంటే కోరికలను తగ్గించుకోవాలని భగవద్గీత పేర్కొంది. కోరికలను తగ్గించుకోవడం వల్ల వస్తూత్పత్తిలో ప్రకృతి శోషణ ఉండదు. భోగవాదం ఆశకు, శోషణకు, హింసకు దారితీస్తే; త్యాగం శాంతినిస్తుంది. త్యాగభావన ద్వారా హిందుత్వం ప్రపంచ ప్రగతికి నమూనాను అందిస్తుంది.

కోరికలు తీర్చుకోవడానికి అనేక వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు. ఇందుకోసం ప్రకృతి వనరులను విరివిగా ఉపయోగించుకుంటున్నాం. ఈ ప్రక్రియే కాలుష్యానికి దారితీస్తున్నది. వీటితోపాటు అనేక సమస్యలు తోడవుతున్నాయి. ఉదాహరణకు వాతావరణం వేడెక్కడం. ఓజోన్ పొరలో రంధ్రాలు, భూక్షయం, అడవులు క్షీణించడం మొదలైనవి. వీటితో పర్యావరణం దెబ్బతిని మానవులతో పాటు అనేక జీవరాశుల మనుగడకు ప్రమాదం ఏర్పడింది. ప్రకృతిలో మనం ఒక భాగమని, ప్రకృతికి రక్షకులమే (ట్రస్టీ) కాని యజమానులం కాదని భారతీయత ప్రబోధిస్తుంది. తాను పొందిన దానికి ప్రతిఫలంగా తిరిగి ఇవ్వనివాడు దొంగ అంటుంది గీత. ప్రకృతి మనకు శుభ్రమైన గాలిని, నీటిని, ఆహారాన్ని అందిస్తుంది. కనుక దీనిని పరిరక్షించడం మన బాధ్యత. ఇంద్రియాలను నిగ్రహించకపోతే ప్రకృతికి భంగం వాటిల్లుతుందని శ్రీకృష్ణుడు చెప్పాడు. జీవుల సంక్షేమం నుండి సంరక్షణ బాధ్యత కలుగుతుంది. ఆవును చంపి మాంసం పొందవచ్చును. పాలు కూడా పొందవచ్చును. కానీ చంపడం నాశనాన్నీ, పాలు తీసుకోవడం సంరక్షణనీ సూచిస్తుంది. సంరక్షణ నిరంతరం సాగుతుంది. హిందువు ప్రకృతిని నాశనం చేయడు, సంరక్షిస్తాడు. సరైన నాగరికత ప్రకృతి శోషణను కాక, సంరక్షణను ప్రోత్సహిస్తుంది. ప్రకృతి సంరక్షణవల్ల లభించిన వనరులనే ఉపయోగించు కోవడం మన లక్ష్యం కావాలి అని దీన్‌దయాళ్‌జీ అన్నారు.

నేడు మన ప్రథమ కర్తవ్యంగా జల సంరక్షణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించడం క్రమేపి తగ్గించుకోవాలి. పుట్టిన రోజున ఒక మొక్కను నాటి సంరక్షించే సంప్రదా యాన్ని కుటుంబంలో అలవాటుచేయాలి. ఇలాంటి అనేక విషయాలను స్వయంగా మనకు మనమే

ఆచరిస్తూ ఇతరులకు నమూనగా నిలబడే విధంగా సంకల్పిద్దాం.

**3. సమరసత :** హిందువులందరినీ సంఘటితం చేయడం సంఘం లక్ష్యం. దీనికొక ఆధారం అవసరం. మానవుని మనోలక్షణాన్నిబట్టి ఇది భావాత్మకమై ఉండాలి. కనుక ఇది మన మాతృభూమి. మనందరం ఒకే తల్లిబిడ్డలం అని మనం ప్రారంభిస్తాం. అస్పృశ్యత మన సమాజంలోని అసమానతలలో అత్యంత దురదృష్టకరమైన అంశం. ప్రాచీనకాలంలో ఇది లేదని కొందరు మేధావులు అంటారు. కాలక్రమంలో ఇది మన సాంఘిక వ్యవస్థలో చోటుచేసుకొని వేళ్లూనింది. వాస్తవం ఏమైనప్పటికీ ఈ తప్పిదాన్ని సమూలంగా నిర్మూలించాలన్న వాస్తవాన్ని మనం అంగీకరించాలి. "అస్పృశ్యత తప్పు, అది తప్పుకాకపోతే ప్రపంచంలో మరేదీ తప్పుకాదు" అని మనమందరం ప్రకటించాలి. అసమానతల వల్ల మనం ఏ విధంగా బలహీనుల మైనామో ప్రజలందరికీ విశదీకరించాలి. అప్పుడే హిందూ సంఘటనకు పెద్ద అవరోధం

# ప్రణామం

తొలగిపోగలదు.

**నచ్చజెప్పడం ద్వారా సాఫల్యం:** సమాజ సమతా లక్ష్య సాధనకు అన్ని రకాల మనుష్యుల మద్దతును, సహకారాన్ని పొందవలసి ఉంటుంది. మన సమాజంలో ఎందరో ధర్మగురువులు సాధుపుంగవులు. పండితులు ఉన్నారు. వారందరికీ సామాన్య ప్రజల మనస్సులపై ఎంతో ప్రభావం ఉంది. మన లక్ష్యసాధనలో వారి సహకారం కావాలి. ప్రాచీన సంప్రదాయాలను దృఢంగా విశ్వసించినవారు వాటిని మార్పు చేయడానికి అంగీకరించరని మనం భావిస్తుంటాం. అంతమాత్రంచేత వారి సద్భావనలను తక్కువగా అంచనావేయడం తగదు. మనం ధర్మగురువులను సమీపించి ప్రాచీన ధర్మంలోని శాశ్వత సత్యాల గురించి, కాలానుగుణంగా పరివర్తింపజేయతగు అంశాల గురించి ప్రజలకు బోధించవలసిందిగా గౌరవంగా విజ్ఞప్తి చేయాలి. సమాజ రక్షణ బాధ్యత గల వారు తమ ఆశ్రమాల నుండి బయటకు వచ్చి ప్రజలతో కలిసినప్పుడే ఆ లక్ష్యం నెరవేరుతుందని ధర్మగురువులకు నచ్చజెప్పాలి.

ఇది కఠినతరమైన పనిగా మనకు అనిపించ వచ్చును. మన ధర్మగురువులు ఇప్పటికే ఈ దిశలో పనిచేస్తుండడం శుభసూచకం. ద్వితీయ సర్‌సంఘ చాలక్ శ్రీ గురూజీ విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో ధర్మాచార్యులనందరినీ ఒకే వేదికపై సమీకరించి వారందరి దృష్టిని ఈ లక్ష్యంవైపు ప్రసరింపజేశారు. ఫలితంగా ఎందరో సాధువులు, ధర్మాచార్యులు సమాజంలోని అన్ని వర్గాలవారి మధ్య కలిసిమెలిసి మసలనారంభించారు. ఒకప్పుడు పునరాగమనమును నిరసించినవారు తమ వైఖరిని మార్చుకొని పరధర్మంలోకి వెళ్లినవారిని తిరిగి హిందువులుగా స్వాగతిస్తున్నారు.

**సరైన దృష్టి – డాక్టర్జీ:** సమాజంలో ఒక ప్రత్యేక వర్గం తరచు తీవ్ర విమర్శలకు గురౌతోంది. సమాజంలోని ఏ భాగాన్నయినా ఇలా అవమాన పరచడం తగదు. వారిలోని స్థైర్యాన్ని ప్రోదిచేస్తూ సామాజిక పరివర్తనకు క్రొత్తవీ, మరింత మంచివైన ఉదాహరణలను వారి ముందుంచాలి. దురదృష్టవశాత్తు మన సమాజంలోని విభేదాలను విశ్వసించే వారు, సరైన దృక్పథాన్ని గ్రహించలేనివారు ఉన్నారు. వారూ హిందూ సమాజంలోనివారే. అట్టివారితో కటువుగా వ్యవహరించడం సరికాదు. వారికి నచ్చచెప్పడానికి మార్గాలున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్. స్థాపకులు డాక్టర్‌జీ ఈ దృష్టితోనే కృషి చేశారు.

**4. 'స్వ' (స్వదేశీ) :** శతాబ్దాల తరబడి విదేశీ పరిపాలకులు సాగించిన అణచివేత విధానాల ఫలితంగానే భారత్ ప్రగతి సాధనలో ప్రపంచ దేశాలతో పోటీపడలేక వెనుకబడి పోయిందనేది సత్యం. స్వాతంత్ర్యం రాగానే భారత్ సిరిసింపదలతో తులతూగగల స్వావలంబ దేశంగా అవతరించగల దని భారతీయులు భావించారు. కానీ అలా జరగలేదు. పైగా సమస్యలు పెరుగుతూనే వస్తున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలోనే అరవిందమహర్షి, గాంధీజీ, ఇతర తత్త్వవేత్తలు దేశ వికాసానికి దారిచూపారు. కానీ స్వతంత్ర భారత నేతల దృష్టి స్వాభావికంగానే అభివృద్ధి చెందిన దేశాలవైపు పడింది. ఆ దేశాల ప్రణాళికలను మనపై రుద్దడం ప్రారంభించారు. స్వదేశీ సంకుచితమైనది కాదు. ప్రపంచ ప్రగతి కోసం అందరికీ ఆమోద యోగ్యమైన ప్రత్యమ్నాయ నమూనాగా స్వదేశీని పేర్కొనవచ్చు.

**ఆచరణలో స్వదేశీ :** ఒక వినియోగదారుడిగా స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించాలి (నాణ్యత తక్కువైనప్పటికీ). ధర ఎక్కువే అయినా మానసికంగా సిద్ధపడాలి. మన ఉత్పత్తిదారులు కూడా సంపూర్ణ శక్తితో పనిచేస్తూ నాణ్యమైన వస్తువులను ఉత్పత్తి చేయాలి. దేశంలోని శాస్త్రవేత్తలు, టెక్నీషియన్లు, పరిశోధకులు, నేడు ఎదురవుతున్న సవాళ్లకు దీటుగా ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించాలి. భారతీయమైన టెక్నాలజీని అభివృద్ధి చేయాలి. స్వభాషను ఉపయోగించడం, స్వదేశీ వేషధారణ, ఆహారపద్ధతులు, గృహ నిర్మాణం. సాధారణ చర్మకారులు తయారుచేసిన చెప్పులను వాడడం, గోసంపద వృద్ధికి కృషిచేయాలి. దేశంలో



వచ్చిపడుతున్న ప్రమాదాలను ప్రభుత్వం గమనిస్తూ తన విధానాలను పునఃపరిశీలించుకోవాలి. ఈ దిశలో గత దశాబ్ద కాలంగా మన దేశం స్వావలంబి భారత దిశగా ప్రయాణిస్తుండటం శుభపరిణామంగా భావించి మనందరం ఈ విషయంలో మరింత క్రియాశీలకంగా ఉందాం.

**5. పౌర విధులు :** మన దేశంలో హక్కుల కంటే విధులకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పౌరుడిగా బాధ్యతలను నిర్వర్తించడం అనేది ఎవరో చూస్తున్నారని కాకుండా స్వీయ క్రమశిక్షణతో సంబంధించినదిగా మనం భావిస్తాం. ఉదాహరణకు రోడ్డులో వెళుతున్నప్పుడు ఎడమవైపున వెళ్లడం, కూడలిలో రెడ్ సిగ్నల్ పడినపుడు వాహనాన్ని ఆపడం. కుటుంబంలో నియమాలను, విధానాలను ఎలా అయితే మనం స్వయంగా పాటిస్తామో అదేవిధంగా ప్రభుత్వ నియమాలను, విధానాలను గౌరవించి పాటించడం మన ధర్మంగా పాటిస్తూ వస్తున్నాం. మన బాధ్యతలను నిర్వర్తిస్తేనే ఇతరుల హక్కులకు రక్షణ ఉంటుంది.

పంచపరివర్తన్‌లో పైన పేర్కొన్న అంశాలను మనం ఆచరిస్తూ సమాజంలోకి విస్తృతంగా తీసుకెళ్లి అద్భుత భారతాన్ని నిర్మించాలన్నదే రక్షాబంధన్ సంకల్పం కావాలి.

**– కుర్రా దుర్గారెడ్డి**






## పబ్బతి ఆంజనేయస్వామి ఆలయం

తెలుసుకుందాం



నాగర్ కర్నూల్ జిల్లా, పదర మండలంలోని మద్దిమడుగు గ్రామంలో వెలసిన ఆలయమిది. పబ్బతి అంటే గిరిజనుల భాషలో ప్రసన్న, శాంతమూర్తి అని అర్థం. అచ్రాబాద్ నుండి 45 కిలోమీటర్ల దూరంలో, ఇప్పలపల్లి నుండి 09 కిలోమీటర్ల దూరంలో నల్లమల లోతట్టు, అటవీ ప్రాంతంలో ఆంజనేయ స్వామి వారు స్వయంగా వెలసినట్లు ప్రతీతి. చైత్ర, కార్తిక మాసాలలో ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తుంటారు.

## కథ | అదే అసలైన దీపావళి!

ఒక గ్రామంలో ఓ రాజు ఎవరైతే ఎక్కువ దీపాలతో తమ ఇళ్లను అలంకరించుకుంటారో వారికి బహుతులు ఇద్దామని.. దీపావళి పండగ రోజు ఊరు మొత్తం తిరుగుతాడు.

అన్ని ఇళ్లూ వెలుగులతో నిండిపోయాయి. అయితే ఒక అవ్వ ఉండే ఇంట్లో మాత్రం చీకటి ఉండటంతో రాజు ఆ అవ్వ దగ్గరకు వెళ్తాడు. 'మీ ఇంట్లో దీపాలు ఎందుకు పెట్టలేదు?' అని అవ్వను రాజు అడుగుతాడు.

'నా దగ్గర రోజుకి ఒక్క దీపం పెట్టే అంత డబ్బు మాత్రమే ఉంది. నా ఇంటి ముందు రహదారి పైన ఒక గొయ్యి ఉంది. నేను దీపం పెట్టకపోతే రహదారి మీద ప్రయాణం చేసే ప్రయాణికులు గొయ్యి కనిపించక ఇందులో పడిపోతారు. అందుకే నా ఇంట్లో దీపం



## పద్యము

**ఎరుగ వాని దెలుప నెవ్వడైనను జాలు**
**నొరుల వశముగాదు ఓగుదెల్ప**
**యేటివంక దీర్ప నెవ్వరి తరమయా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** తెలుసుకోవాలనే జిజ్ఞాసగలవారికి తెలియజెప్పడం అందరికీ సులభమే. తాను పట్టిన కుందేలుకి మూడే కాళ్లు అని వాదించటం మూర్ఖుని సహజ లక్షణం. అలాంటి వాడికి తెలియజెప్పటం ఎవరితరం కాదు. ఏటికుండే ప్రకృతి సిద్ధమైన వంపును సరిచేయటం ఎవరికీ సాధ్యం కాదు. అలాగే మూర్ఖుడిని కూడా సరిచేయలేము.

## శ్లోకము

**పక్షిణాం బల మాకాశం**
**మత్స్యానా ముదకం బలమ్**
**దుర్బలస్య బలం రాజా**
**బాలానాం రోదనం బలమ్**

**భావం :** పక్షులకు ఆకాశమే బలం. చేపలకు నీరు బలం. బలహీనులకు రాజే బలం. పసిపాపలకు ఏడుపే బలం.

## జతపరచండి


ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| హిస్టాలజీ | కండరాల శాస్త్రం |
| ఆర్నిథాలజీ | కణజాల శాస్త్రం |
| మయాలజీ | పక్షుల శాస్త్రం |
| వైరాలజీ | తోటల పెంపకం |
| హార్టీకల్చర్ | వైరస్ శాస్త్రం |

**సమాధానాలు :** హిస్టాలజీ–కణజాల శాస్త్రం; ఆర్నిథాలజీ–పక్షుల శాస్త్రం; మయాలజీ–కండరాల శాస్త్రం; వైరాలజీ–వైరస్ శాస్త్రం; హార్టీకల్చర్–తోటల పెంపకం.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### జీనాభాయ్ రతన్‌జీ దేశాయ్



గుజరాత్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు జీనాభాయ్ రతన్‌జీ దేశాయ్ 16 ఏప్రిల్ 1903న చిఖలిలో జన్మించారు. మెట్రిక్యులేషన్ చదువును వదిలిపెట్టి, 1920లో సహాయ నిరాకరణ ఉద్యమంలో చేరారు. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా 1932 నుండి 1933 వరకు జైలు శిక్షను అనుభవించారు. ఈయన 1991, జనవరి 6న తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. మన దేశంలో అత్యల్ప భూవిస్తీర్ణం కలిగిన రాష్ట్రమేది?
2. గాలిలో అత్యధికంగా లభించే మూలకం ఏది?
3. కీటకాల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?

జవాబులు : 1. గోవా; 2. నైట్రోజన్; 3. ఎంటమాలజీ.



పెట్టుకోకుండా రోజూ ఇక్కడ దీపం పెడతాను' అని చెప్పింది.

ఆ సమాధానం విన్న రాజు.. గ్రామంలోని అందరూ వారి ఇళ్లని దీపాలతో అలంకరించుకుంటే, ఈ అవ్వ మాత్రం బాటసారుల కోసం దీపం పెట్టిందని, రాజ్యంలోని ప్రజల రక్షణ గురించి ఆలోచిస్తున్న అవ్వ చేసేదే అసలైన దీపావళి పండగ అని ఆమెను అభినందిస్తాడు.

అందరినీ పిలిచి ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తూ.. ఆమెకు బహుమతిని అందిస్తాడు. ★

## మెదడుకు మేత


ఆ ఇంటికి ఈ ఇంటికి మధ్య ఒక్కటే దూలం.. ఏమిటది?

జవాబు : ముక్కు


## మంచిమాట

**విజ్ఞానం అంటే ఏం మాట్లాడాలో తెలియడం.. వివేకం అంటే ఎలా మాట్లాడాలో తెలియడం!**

## దారి కనుక్కోండి



## చుక్కలు కలపండి



పారిస్ ఒలింపిక్స్ మొదటి పదిరోజుల పోటీలలోనే ఐదు కాంస్య పతకాలు భారత్ చేజారాయి. షూటింగ్, ఆర్చరీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో పతకాలు చిక్కినట్లే చిక్కి అందకుండా పోయాయి. ప్రపంచక్రీడల పండుగ ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశం చాలా తక్కువ మందికే దక్కుతుంది. బరిలో నిలిచిన అథ్లెట్లలో పతక విజేతలుగా నిలిచే అదృష్టం అతి కొద్దిమందికే దక్కుతుంది.



# ఒలింపిక్స్ పతకాల వేటలో భారత్‌కు ఇదేమి శాపం!

ప్రపంచవ్యాప్తంగా 205 దేశాలకు చెందిన క్రీడాకారులు పోటీ పడుతున్న ఒలింపిక్స్ లో పతకం సాధించాలంటే కొండంత ప్రతిభతో పాటు గోరంత అదృష్టం ఉండి తీరాలి. ప్రస్తుత పారిస్ ఒలింపిక్స్ మొదటి పదిరోజుల పోటీలలోనే భారత్ ఐదు కాంస్య పతకాలను చేజార్చుకొంది. మహిళల, పురుషుల షూటింగ్ వ్యక్తిగత, టీమ్ విభాగాలతో పాటు.. బ్యాడ్మింటన్, విలువిద్య మిక్సిడ్ టీమ్ విభాగంలో సైతం భారత క్రీడాకారులు నాలుగోస్థానాలతో ఉసూరుమనాల్సి వచ్చింది.

**మను బాకర్‌ను వెక్కిరించిన అదృష్టం...**

ఈ ఒలింపిక్స్ మహిళల ఏర్ పిస్టల్ 10 మీటర్ల వ్యక్తిగత, మిక్సిడ్ టీమ్ విభాగాలలో కాంస్య పతకాలు సాధించడం ద్వారా చరిత్ర సృష్టించిన 22 ఏళ్ల భారత షూటర్ మను బాకర్..మూడో పతకం గెలుచుకొనే అవకాశాన్ని చేజార్చుకొంది. 25 మీటర్ల ఏర్ పిస్టల్ విభాగం క్వాలిఫైయింగ్ రౌండ్లలో అద్భుతంగా రాణించడం ద్వారా రెండో అత్యుత్తమ షూటర్‌గా మెడల్ రౌండ్లో అడుగుపెట్టిన మను బాకర్ మూడో పతకం వేటలో అదే నిలకడ ప్రదర్శించలేక పోయింది. కాంస్య పతకం కోసం హంగెరీ షూటర్ వెరోనికా మేజర్‌తో హోరాహోరీగా సాగిన పోరులో విఫలమై నాలుగోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**1.4 పాయింట్ల తేడాతో దక్కని కాంస్యం..**

పురుషుల 10 మీటర్ల ఏర్ రైఫిల్ వ్యక్తిగత విభాగంలో భారత షూటర్ అర్జున్ బబుతాను దురదృష్టం వెంటాడింది. కేవలం 1.4 పాయింట్ల తేడాతో కాంస్య పతకం చేజార్చుకోవాల్సి వచ్చింది. క్రొయేషియా షూటర్ మిరాన్ మిర్చిచ్ 209.8 పాయింట్లతో పతకం దక్కించుకోగా, అర్జున్ 206.4 పాయింట్లతో నాలుగోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**తెలుగుతేజానికి దక్కని పతకం..**

విలువిద్య మిక్సిడ్ టీమ్ విభాగంలో భారత జోడీ ధీరజ్ బొమ్మదేవర- అంకిత భక్త నాలుగోస్థానంలో మిగిలిపోయారు. కాంస్య పతకం కోసం అమెరికా జోడీ బ్రాడీ ఎలీసన్- కేసీ కుఫ్ హోల్డ్‌లతో జరిగిన పోరులో 2-6తో భారత్ జోడీ పరాజయం చవిచూడాల్సి వచ్చింది. ప్రస్తుత ఒలింపిక్స్‌లోనే కాదు.. 1920 ఒలింపిక్స్ నుంచి ఇప్పటి వరకూ వివిధ క్రీడల్లో 21 మంది భారత అథ్లెట్లు కాంస్య పతకాలు దక్కించుకోలేక 4వ స్థానంలో మిగిలి పోవాల్సి వచ్చింది.

**పాపం! లక్ష్యసేన్..**

బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో భారత యువఆటగాడు లక్ష్యసేన్ గ్రూపులీగ్ నుంచి క్వార్టర్ ఫైనల్స్ వరకూ సంచలన విజయాలతో సెమీఫైనల్స్ చేరడం ద్వారా పతకం ఆశలు చిగురింప చేశాడు. అయితే గత క్రీడల బంగారు పతక విజేత, డెన్మార్క్ దిగ్గజ ఆటగాడు విక్టర్ యాక్సెల్ సన్‌తోనే సెమీస్‌లో తలపడాల్సి వచ్చింది. 37 సంవత్సరాల యాక్సెల్ సన్‌తో 22 ఏళ్ల లక్ష్యసేన్ తుదివరకూ పోరాడి ఓటమి పాలయ్యాడు. కాంస్య పతకం పోరులో మలేసియాకు చెందిన 7వ సీడ్ ఆటగాడు లీ జీ జియాతో మూడు గేమ్‌లలో పోరాడి 4వ స్థానానికి పరిమితమయ్యాడు. తొలిగేమ్‌ను 21-13తో నెగ్గి ..కీలక రెండోగేమ్ లో 8-3 పాయింట్లతో పైచేయి సాధించిన స్థితి నుంచి మోచేతి నొప్పితో ఆ తరువాత నుంచి వరుసగా పాయింట్లు కోల్పోయి పరాజయం పాలయ్యాడు.

**షూటింగ్ మిక్సిడ్ విభాగంలో 4వ స్థానం...**

షూటింగ్ మిక్సిడ్ టీమ్ స్కీట్ విభాగంలో కాంస్య పతకం కోసం పోటీకి దిగిన భారతజోడీ మహేశ్వరీ చౌహాన్- అనంతజీత్ సింగ్ నరుకా 4వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. చైనాజోడీ యిటింగ్ జియాంగ్- జియాన్ లియూతో ఈ పోరు 44-43 పాయింట్ల తేడాతో ముగిసింది. కేవలం ఒక్క పాయింటు తేడాలో భారతజోడీకి కాంస్య పతకం దక్కకుండా పోయింది. షూటింగ్ విభాగంలో మూడు, ఆర్చరీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో ఒక్కో కాంస్య పతకాన్ని భారత్ చేజార్చుకోవాల్సి వచ్చింది.

**1920 నుంచి 2024 వరకూ...**

1920 యాంట్వార్ప్ ఒలింపిక్స్ నుంచి 2024 పారిస్ ఒలింపిక్స్ వరకూ.. ఫ్లయింగ్ సిక్ మిల్కాసింగ్ నుంచి మొత్తం 21 మంది భారత అథ్లెట్లు నాలుగో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. 1920 ఒలింపిక్స్ పురుషుల ఫ్రీ-స్టైయిల్ కుస్తీ 54 కిలోల విభాగంలో రణధీర్ షైన్..కాంస్య పతకం పోరులో గ్రేట్ బ్రిటన్ వస్తాదు ఫిలిప్ బెర్నార్డ్ చేతిలో పరాజయం పాలై, 4వ స్థానంతో సరిపెట్టుకొన్నాడు. 1952 హెల్సింకీ ఒలింపిక్స్ పురుషుల 62 కిలోల ఫ్రీ-స్టైయిల్ కుస్తీలో భారత వస్తాదు కేశవ్ మంగేవే 4వ స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జోసియా హెన్సన్‌తో జరిగిన పోరులో పరాజయం పొందాడు. 1956 మెల్బోర్న్ ఒలింపిక్స్ ఫుట్ బాల్‌లో



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

భారతజట్టు సైతం 4వ స్థానంతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. కాంస్యపతకం కోసం బల్గేరియాతో జరిగిన పోరులో భారత్ 0-3 గోల్స్ తో ఓటమి పాలయ్యింది.

**పాపం! మిల్కాసింగ్...**

1960 రోమ్ ఒలింపిక్స్ పురుషుల 400 మీటర్ల పరుగులో సైతం భారత స్టార్ రన్నర్ మిల్కాసింగ్, వెంట్రుకవాసిలో కాంస్య పతకం చేజార్చుకొని 4వ స్థానానికి పరిమితమయ్యాడు. పురుషుల 57 కిలోల కుస్తీ విభాగంలో భారత రెజ్లర్ ప్రేమ్ నాథ్ 4వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 1972 మ్యూనిక్ ఒలింపిక్స్ పురుషుల కుస్తీ 52 కిలోల విభాగంలో సుదేశ్ కుమార్ 7 పెనాల్టీ పాయింట్లతో 4వ స్థానంలో మిగిలాడు.

**పీటీ ఉషకూ తప్పని గుండెకోత...**

భారత పరుగుల రాణి పీటీ ఉషను సైతం ఒలింపిక్స్‌లో దురదృష్టం వెంటాడి, సెకనులో వందవ వంతు తేడాతో కాంస్య పతకం చేజార్చుకొంది. 400 మీటర్ల హర్డిల్స్‌లో 4వ స్థానంతో సరిపెట్టుకోక తప్పలేదు. ఆసియా స్థాయిలో 50కి పైగా పతకాలు సాధించిన పయ్యోలీ ఎక్స్‌ప్రెస్ పీటీ ఉష, ఒలింపిక్స్ పతకం లేకుండానే తన కెరియర్‌ను ముగించాల్సి వచ్చింది. అదే ఒలింపిక్స్ పురుషుల కుస్తీ 74 కిలో విభాగంలో సైతం భారత మల్లయోధుడు రాజిందర్ సింగ్‌ను దురదృష్టం వెంటాడింది. అల్బేనియా వస్తాదు సబాన్ సెజ్డీతో జరిగిన పోరులో రాజిందర్ పరాజయం పొంది 4వ స్థానంలో మిగిలాడు.

**పేస్-భూపతిజోడీకి తప్పని నిరాశ..**

ఏథెన్స్ వేదికగా జరిగిన 2004 ఒలింపిక్స్ లో రెండుకాంస్య పతకాలు భారత్ కు దక్కకుండా పోయాయి. పురుషుల టెన్నిస్ డబుల్స్ లో భారత సూపర్ స్టార్ జోడీ మహేశ్ భూపతి- లియాండర్ పేస్ క్రొయేషియాజంట మార్కో యాన్సిచ్- ఇవాన్ జుబిసిచ్ ల చేతిలో పరాజయం పొందారు. మహిళల వెయిట్ లిఫ్టింగ్ 48 కిలోల విభాగంలో కుంజరాణి దేవి నాలుగోస్థానం తోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. స్నాచ్ లో 82.5 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్ లో 107.5 కిలోల బరువెత్తి 4వ స్థానానికి పరిమితమయ్యింది.

2021 లండన్ ఒలింపిక్స్ పురుషుల షూటింగ్ 50 మీటర్ల రైఫల్ ప్రోన్ విభాగంలో 699.1 పాయింట్లతో నాలుగోస్థానం సాధించాడు. కాంస్య పతకం పోరులో 0.9 పాయింట్ల తేడాతో పరాజయం పొందాడు. 2016 రియో ఒలింపిక్స్ పురుషుల 10మీటర్ల ఏర్ రైఫిల్ షూటింగ్ విభాగంలో అభినవ్ బింద్రా 4వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**దీప, సానియాలకూ చేదుఅనుభవం..**

2016 రియో ఒలింపిక్స్ మహిళల జిమ్నాస్టిక్స్ వాల్టింగ్ విభాగంలో దీప కర్మాకర్ కాంస్య పతకం చేజార్చుకొంది. 0.15 పాయింట్ల తేడాతో దీప చరిత్ర సృష్టించే అవకాశం కోల్పోయింది. టెన్నిస్ మిక్సిడ్ డబుల్స్‌లో సైతం భారతజోడీ సానియా మీర్జా- రోహన్ బొప్పన్న కాంస్య పతకం నెగ్గే అవకాశం చేజార్చుకొన్నారు. 4వ సీడ్ హోదాలో పతకం వేటకు దిగిన సానియా- రోహన్ జోడీని కాంస్యం పోరులో చెక్ జంట రాడెక్ స్టెపానెక్- లూసీ రాడిస్కో వరుస సెట్ల ఓటమితో కంగుతినిపించారు.

**టోక్యో ఒలింపిక్స్‌లో చేజారిన రెండు కాంస్యాలు..**

2020 టోక్యో ఒలింపిక్స్ మహిళల గోల్ఫ్‌లో భారత గోల్ఫర్ ఆదితి అశోక్..ఓ స్ట్రోక్ తేడాతో కాంస్య పతకం కోల్పోయింది. మహిళల హాకీలో సైతం భారత్‌కు చేదు అనుభవం మిగిలింది. కాంస్య పతకం కోసం గ్రేట్ బ్రిటన్‌తో జరిగిన పోరులో భారత్ 3-4 గోల్స్ తేడాతో ఓటమిపాలయ్యింది. 1920 నుంచి ప్రస్తుత 2024 ఒలింపిక్స్ మొదటి 10 రోజుల పోటీలు ముగిసే వరకూ భారత్ మొత్తం 21 కాంస్య పతకాలను చేజార్చుకోడాన్ని మించిన దురదృష్టం మరొకటిలేదు. ★

## పట్టువదలని విక్రమార్కుడు...!



ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించడానికి వయసు ఏమాత్రం అవరోధం కాదని ప్రపంచ టెన్నిస్ దిగ్గజ ఆటగాడు నొవాక్ జోకోవిచ్ మరోసారి చాటి చెప్పాడు. ఐదవ ప్రయత్నంలో, 37 సంవత్సరాల లేటు వయసులో స్వర్ణపతకం సాధించడం ద్వారా తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకొన్నాడు. గ్రాండ్ స్లామ్ కింగ్, ప్రపంచ టెన్నిస్ సాటిలేని మేటి ఆటగాడు టెన్నిస్ పురుషుల స్వర్ణపతకం ద్వారా జీవిత లక్ష్యాన్ని సాధించగలిగాడు. 2008 బీజింగ్ ఒలింపిక్స్ నుంచి 2020 టోక్యో ఒలింపిక్స్ వరకూ స్వర్ణపతకం సాధించేందుకు అతడు చేయని ప్రయత్నం అంటూ ఏమీలేదు. గత 16 సంవత్సరాలుగా జరిగిన బీజింగ్, లండన్, రియో, టోక్యో క్రీడల్లో పాల్గొన్నా సఫలం కాలేకపోయిన జోకోవిచ్ తన టెన్నిస్ జీవితం ముగింపు దశలో..మోకాలికి శస్త్రచికిత్స చేయించుకొని మరీ ఆఖరి ప్రయత్నంగా పారిస్ ఒలింపిక్స్ బరిలోకి దిగాడు. స్పానిష్ యువఆటగాడు కార్లోస్ అల్ కరాజ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో 7-6, 7-6తో కంగు తినిపించాడు.




# వారఫలాలు

12-18 ఆగస్ట్ 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

చేపట్టిన కార్యక్రమాలు సజావుగా పూర్తి చేస్తారు. ఆత్మీయులతో వివాదాలు సర్దుకుంటాయి. ఆస్తుల వ్యవహారాలలో చిక్కులు తొలగి ఊరట. దేవాలయాలు సందర్శిస్తారు. ఆత్మీయుల నుంచి కీలక సమాచారం అందుతుంది. వ్యాపారస్తులు కోరుకున్న లాభాలు పొందుతారు. ఉద్యోగులకు హెూదాలు పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు కృషి ఫలిస్తుంది. 15,16 తేదీల్లో అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభావంతులుగా గుర్తింపు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. చర్చలు సఫలమవుతాయి. సోదరులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. రియల్టర్లకు అనుకూల సమయం. పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి దక్కుతుంది. పారిశ్రామిక, రాజకీయవర్గాలు, కళాకారులకు మరింత అనుకూల వాతావరణం. 16,17 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. ధనవ్యయం. శివపంచాక్షరి పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

ఆదాయం సంతృప్తి. కొన్ని ఖర్చులు అదుపు. ఆత్మీయులు, బంధువులతో వివాదాలు తీరతాయి. జీవితాశయం నెరవేరుతుంది. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారుల విస్తరణ యత్నాలు సఫలం. ఉద్యోగులు ఆశించిన ప్రమోషన్లు దక్కించుకుంటారు. రాజకీయవేత్తలు,కళాకారులు, రచయితలకు ఊహించని అభివృద్ధి ఉంటుంది. 12,13 తేదీల్లో దూరప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. నృసింహస్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

అనుకున్న కార్యక్రమాలు సజావుగా సాగి ఊరట చెందుతారు. ఆత్మీయులతో సఖ్యత నెలకొంటుంది. స్థిరాస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. కష్టానికి ఫలితం దక్కించుకుంటారు. వాహనాలు, భూములు కొంటారు. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపారులు లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు ఊహించని హోదాలు. రాజకీయవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు పురస్కారాలు. 14,15 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. రుణాలు చేస్తారు.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆదాయం గతం కంటే మెరుగు. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది. నిరుద్యోగుల కష్టం ఫలిస్తుంది. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. చిరకాల కోరిక నెరవేరే సమయం. ఉద్యోగస్తులకు విధుల్లో ప్రతిబంధకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, పరిశోధకులు, రచయితలకు ఆహ్వానాలు అందుతాయి. 16,17 తేదీల్లో దుబారా ఖర్చులు. దూరప్రయాణాలు.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

చేపట్టిన కార్యక్రమాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగాఉండవు. వాహనాలు విషయంలో నిర్లక్ష్యంవద్దు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపార లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగులకు శ్రమ మరింత పెరుగుతుంది. రాజకీయ వర్గాలకు గందరగోళంగా ఉంటుంది. కళాకారులు, రచయితలకు కొంత నిరుత్సాహం. 15,16 తేదీల్లో శుభవార్తలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

పరిస్థితులు అనుకూలించగలవు. ఆదాయం ఆశాజనకం. చిరకాల ప్రత్యర్థులు స్నేహితులుగా మారవచ్చు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు. వ్యాపారు లకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నత స్థితి. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలు ఉత్సాహంగా అడుగులు వేస్తారు. 17,18 తేదీల్లో ఆరోగ్యసమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

విచిత్రమైన సంఘటనలు ఎదురవుతాయి. ఆదాయం ఆశాజనకం. కొన్ని సమస్యలు తీరి ఊరట. వివాహాది శుభకార్యాలు నిర్వహిస్తారు. కార్యజయంతో ఉత్సాహంగా సాగుతారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతహోదాలు. రాజకీయ, పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలు పట్టింది బంగారమే. 13,14తేదీల్లో వృథా ఖర్చులు, దేవీఖడ్గమాల పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

మొదట్లో ఏర్పడిన సమస్యలు ఎట్టకేలకు పరిష్కారవుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. రుణబాధలు తొలగుతాయి. జీవిత భాగస్వామి తరఫున ఆస్తిలాభం ఉంటుంది. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు ఉన్నతస్థితి, మంచి పేరు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు నూతనోత్సాహం. 17,18 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. కాలభైరవాష్టకం పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులు, మిత్రులతో వివాదాలు సర్దుబాటు కాగలవు. రియల్టర్లకు సంతోషకరమైన సమాచారం. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారాలు విస్తరిస్తారు. పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. రాజకీయ వేత్తలు, రచయితలు, పరిశోధకులకు అనుకూల వాతావరణం. 16,17 తేదీల్లో బంధువిరోధాలు. స్వల్ప అస్వస్థత. దుర్గాస్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ముఖ్య కార్యక్రమాలలో పురోగతి కనిపిస్తుంది. అనుకున్నది సాధించాలన్న తపనతో ముందడుగు ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆలయాలు సందర్శన. విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయం. వ్యాపారాలలో ఆశించిన లాభాలు. ఉద్యోగులకు హోదాలు. రచయితలు, కళాకారులకు సన్మానాలు, అవార్డులు రాగలవు. 12,13 తేదీల్లో ఆరోగ్యసమస్యలు. శివాష్టకం పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

చిన్ననాటి సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. ఆలోచనలు అమలు. ఆత్మీయులతో వివాదాలు తీరతాయి. దేవాలయాల సందర్శన. ముఖ్యమైన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు రావచ్చు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు సంతోషకరమైన సమాచారం. 14,15 తేదీల్లో కుటుంబంలో ఒత్తిడులు. దక్షిణామూర్తి స్తోత్రాలు పఠించండి.

# పదరసం-476

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | | 3 | | 4 | | |
| | | | | | 5 | | | | |
| 6 | 7 | | 8 | | | | 9 | | 10 |
| | 11 | | | | | 12 | | | |
| 13 | | | 14 | | | | | | |
| | | | | | | | | 15 | |
| 16 | | 17 | | | 18 | | 19 | | |
| | | | | 20 | | | | | 21 |
| | | 22 | | | | | 23 | | |
| 24 | | | | 25 | | | | | |

## ఆధారాలు

**అడ్డం**

1) శ్రీకృష్ణదేవరాయలు రచించిన కావ్యం (6)
4) ఇవి చాచడమంటే ఆశతో పాకులాడడం (3)
5) పుకారు (3)
6) తిరగబడ్డ పలుకు, వాక్కు (2)
8) ఇల్లు (3)
9) ఇది పలకడమంటే నిందితునికి మద్దతుగా మాట్లాడడం (3)
11) తౌనల కాయ (3)
13) కోరిక (2)
14) గోరుచుట్టుమీద... అని సామెత (5)
15) ఆసరా (2)
16) తదుపరి (4)
19) మామూలు, డాబుదర్పాలు లేక (2)
20) అటునించి వచ్చిన పెన్నా ఉప నది (4)
22) లోహాలు మొదలైనవి తవ్వి తీసే చోటు (2)
23) తెల్లవారకట్ట (3)
24) దుస్థితి (3)
25) చెదరిపోయిన చికాకులు (4)

**నిలువు**

1) ఒక విషయంపై ఉండే ఇష్టం (3)
2) చైనా ఆక్రమణలోని పవిత్ర సరస్సు (7)
3) మరువంతోటి సువాసనగల ఆకు (3)
4) స్త్రీ (3)
7) ఊరట (5)
10) సూక్ష్మ పరిశీలన (4)
12) తప్పుడు అనుమానం (3)
15) ఇంద్ర ధనుస్సులోని ఒక రంగు (2)
16) నేర ఆరోపణ (4)
17) బడులలోని కక్ష్య (4)
18) తెర (4)
19) .... వైఖరి అంటే (పత్రికాభాషలో) ఉదాసీనధోరణి (4)
21) వసారా (3)

## పదరసం - 475 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| తా[1] | ప | త్ర[2] | యం | | కా[3] | | అ[4] | ద్ధం | ట[5] |
| యి | | యం | | న[6] | గు | బా | టు | | లు |
| త్తు[7] | ప | వి | | గ | | | కు[8] | లా | సా |
| | | క[9] | ట్టె[10] | దు | ట[11] | | లు | | కు |
| క[12] | వ్వం | | తు | | మా[13] | మ[14] | | ట్టు[15] | |
| ల | | ఆ[16] | నె | | | క[17] | ధా | క | ళి |
| హం | | | తే[18] | ట[19] | గీ | తి | | ని | |
| త[20] | రం | అం[21] | | మ్మ | | క[22] | ని[23] | క | రం |
| రి | | బా[24] | ని | స | | | ర్ద | | |
| త[25] | యా | రీ | | | స[26] | మ | య | స్ఫూ | ర్తి |




సినిమా రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 1964లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డులను ప్రవేశ పెట్టింది. రాజధాని హైదరాబాద్‌కు చిత్ర సీమను తరలించాలనే ప్రగాఢవాంఛ కూడా ఈ అవార్డుల ప్రదానం వెనక ఉంది. అనుకున్నట్టుగానే 1990 నాటికి దాదాపు చిత్రసీమ హైదరాబాద్‌కు తరలి వచ్చింది. అయితే 2014లో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడిన నేపథ్యంలో ఈ పురస్కారాల ప్రదానం ఆగిపోయింది. గడిచిన పదేళ్లలో దీని ఊసేలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ 'గద్దర్' పేరుతో సినిమా అవార్డులు ఇస్తానంటూ ప్రకటించారు. అయితే తన ప్రకటన వెలువడి ఆరు నెలలైనా చిత్రసీమ సరిగా స్పందించలేదంటూ నిరసన వ్యక్తం చేశారు. దాంతో 'గద్దర్ అవార్డుల ప్రహసనం' మరోసారి వార్తల్లోకి వచ్చింది.



# గద్దర్ అవార్డులు–మరోసారి రగడ

ఉత్తమ చిత్రాలను ప్రోత్సహించడం కోసం 1964లో మొదలైన నంది అవార్డుల ప్రదానం... యేడాది యేడాదికి విభాగాలకు విస్తరిస్తూ వచ్చింది. మొదట్లో కొన్ని విభాగాలకే అవార్డులు ఇచ్చిన ప్రభుత్వం ఆ తర్వాత వాటిని పెంచుకుంటూ పోయింది. మధ్యలో కొంతకాలం అవార్డుల ప్రదానం సక్రమంగా జరగలేదు. రెండు, మూడేళ్లకు కలిపి ఒకేసారి ఇచ్చిన సందర్భాలూ ఉన్నాయి. రాష్ట్ర విభజనకు కొద్ది కాలం ముందు క్రితం ప్రకటించిన అవార్డులను పదేళ్లు గడిచినా ప్రదానం చేయలేదు. 2014లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు, అవార్డుల ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని చేసిన ప్రకటనలు కార్యరూపం దాల్చలేదు. ఆ ప్రభుత్వం ఇప్పుడైనా అవార్డులను పునరుద్ధరిస్తే బాగుంటుందనే వారూ లేకపోలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సినిమా రంగానికి గాఢమైన మైత్రి ఉండడంతో సినిమా వారు ఇలా ఆశపడటంలో తప్పులేదు.

తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే... రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలే అయ్యాయి. హైదరాబాద్ సిటీకి దూరంగా ఫిల్మ్ సిటీ నిర్మాణం కోసం వెయ్యి ఎకరాలకు పైగా స్థలం కేటాయిస్తామని, అక్కడ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌ను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని ఎన్నో చెప్పిన ఆయన ఆ తర్వాత ఆ ఊసే ఎత్తలేదు. నంది అవార్డుల స్థానంలో 'సింహ' అవార్డులు ఇస్తామంటూ విధి విధానాలకు విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి రమణాచారి అధ్యక్షతన కమిటీని కూడా వేశారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఏమైందో తెలియదు! ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎవరితోనూ చర్చించకుండా ఈ ఏడాది జనవరిలో గద్దర్ జయంతి సభలో సినిమా అవార్డులను ఇక మీద గద్దర్ పేరుతో ఇస్తామని, నంది అవార్డులకంటే గొప్పగా వాటిని చేస్తామని సెలవిచ్చారు. అంతే కాదు... ఈ విషయంలో తన మాటే శాసనం అని కూడా అనేశారు.


చిత్రం ఏమంటే... గద్దర్ నేపథ్యం తెలిసిన వారు, ఆయనకు సినిమా రంగంతో ఉన్న సంబంధం గురించి అవగాహన ఉన్నవారు ఈ నిర్ణయాన్ని హర్షించరు. గద్దర్‌కు గీత రచయిత, గాయకుడిగా, స్వరకర్తగా, నటుడిగా మంచి గుర్తింపు ఉంది. అయితే సినిమా అవార్డులకు మొత్తంగా ఆయన పేరు ఎలా పెడతారనే ప్రశ్న సహజంగానే ఉదయిస్తుంది. తెలంగాణాకు చెందిన సినిమా వాళ్లు సైతం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తప్పు పట్టారు. గద్దర్ రాజ్యాంగ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి, కొన్నేళ్ల పాటు ప్రజాస్వామ్యాన్ని ధిక్కరించి, వారికి దన్నుగా నిలిచారు. అలాంటి వ్యక్తి పేరుతో అవార్డులను ప్రభుత్వమే ఇవ్వడం ఎంతవరకు సబబు? అనేది వారి వాదన. ఈ విషయాన్ని కొందరు మీడియా ముఖంగా బాహాటంగా చెబితే, మరికొందరు సినిమా రంగంలోనే దీనిని చర్చగా పెట్టారు. అయితే చిరంజీవి, మోహన్ బాబు, ఆర్. నారాయణమూర్తి, తమ్మారెడ్డి భరద్వాజ, ఎన్. శంకర్ వంటి వాళ్లు గద్దర్ అవార్డులను స్వాగతించారు. వారిపై ఎలాంటి ఒత్తిడిలు పనిచేసి ఉంటాయో ఊహించుకోవచ్చు.

అవార్డులపై తన ప్రకటనలకు చిత్రసీమ నుంచి స్పందన రాలేదని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడంతో, చిరంజీవి ముఖ్యమంత్రి నిర్ణయానికి మద్దతిస్తూ, దీనిపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, నిర్మాతల మండలి చొరవ చూపాలని, ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. అంతే... ఇరవై నాలుగు గంటలు గడవక ముందే ఈ రెండు సంస్థలు సీఎంకు ధన్యవాదాలు చెబుతూ 'అంతా మీ ఇష్టం' అనే తరహాలో పత్రికా ప్రకటన విడుదల చేశాయి. నిజంగా రేవంత్ రెడ్డికి చిత్రసీమను ప్రోత్సహిస్తూ అవార్డులు ఇవ్వాలనే తలంపు ఉండి ఉంటే... ఓ కమిటీని వేసి దీని మీద అభిప్రాయాన్ని తెలుసుకునే వారు. సినిమా రంగం నుండి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకుని, తన నిర్ణయానికి మార్పులు చేర్పులు చేసే వారు. పూర్తిగా అన్ని అవార్డులకు గద్దర్ పేరు పెట్టకుండా... ఆయన పేరుతో ఓ స్మారక అవార్డును గీత రచయితకో, గాయకుడికో ఇద్దామనే ప్రపోజల్ పెట్టేవారు. లేదంటే జీవన సాఫల్య పురస్కారం వంటి వాటికి గద్దర్ పేరును జత చేసేవారు. ఒకవేళ మొండిగా 'మేం గద్దర్ పేరుతోనే సినిమా అవార్డులు ఇవ్వాలనుకుంటున్నాం. తీసుకుంటే తీసుకోండి లేకపోతే లేదు' అంటే మాత్రం ఈ అవార్డుల ప్రదానం తూతూ మంత్రంగా జరిగే వ్యవహారమే అవుతుంది.

ఇక తెలంగాణ ప్రభుత్వం 30కి పైగా కార్పొరేషన్స్‌కు ఛైర్మన్లను నియమించింది. కానీ ఎఫ్.డి.సి.కి మాత్రం ఎవరినీ కేటాయించలేదు. ఒక వ్యక్తి పేరును ప్రతిపాదించగా, ఆయన తనకు ఆసక్తి లేదని వేరేది ఎంచుకుని వెళ్లిపోయారని తెలుస్తోంది.

**– అరుణ,** సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు




వెల : ₹.90/-



వెల : ₹.390/-




వెల : ₹.220/-




వెల : ₹.360/-




వెల : ₹.200/-



వెల : ₹.360/-




వెల : ₹.300/-




వెల : ₹.200/-




వెల : ₹.90/-




వెల : ₹.100/-




వెల : ₹.250/-




వెల : ₹.799/-



వెల :₹.495/-



వెల : ₹.549/-



వెల : ₹.399/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ – 2, దూరవాణి : 8333812687

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 40

# DSC
DHRUV SCHOOL OF CIVILS

# DHRUV SCHOOL OF CIVIL SERVICES STUDIES

A unit of Dhruv Foundation for Education & Research
Affiliated to Central Sanskrit University, New Delhi

## B A (Hons.) (Civil Services Studies)

**Contains 5 Core Subjects: 1. SANSKRIT 2. HISTORY 3. POLITY 4. ECONOMICS 5. GEOGRAPHY**

- 4 Years BA (Hons.) Program
- Extensive Mock Interviews
- Regular Test Series
- Detailed Coverage of CSAT
- 100% Smart Class Rooms
- Elaborative Doubt Clearance
- Library with 10,000+ Books
- Student Centric Pedagogy
- 3000+ hours of Teaching
- Daily Current Affairs
- Fee Waiver and Scholarship
- One-on-One Mentorship
- Earning while Learning
- Focus on Ethics & Values
- Covers Syllabus of UPSC Exam (Prelims, Mains & Interview)
- 600+ hours of Essay Writing Program & Personalised Feedback
- Practice of Previous Years' Questions & Trends Analysis

"Spoorthy" Chatra Shakti Bhawan, Street No. 9
Lane No.1, Tarnaka, Secunderabad - 500 017

9100009767 www.dearedu.org